


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 213 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 9 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 213 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM WED 9 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## సింగపూర్‌లో అగ్నిప్రమాదం...
## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడికి గాయాలు



- స్కూలులో జరిగిన అగ్ని ప్రమాదంలో చిక్కుకున్న పవన్ చిన్న కుమారుడు మార్క్ శంకర్
- ప్రమాదంలో బాబు చేతులు, కాళ్లకు గాయాలు
- ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లడంతో ఆసుపత్రికి తరలించి చికిత్స
- ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో పవన్
- ఈ పర్యటన ముగిసిన తర్వాతే సింగపూర్‌కు జనసేనాని

పెన్ పవర్ డెస్క్:సింగపూర్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ చిక్కుకున్నాడు. పాఠశాలలో జరిగిన ఈ ప్రమాదంలో బాబు చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లడంతో స్కూల్ సిబ్బంది మార్క్ శంకర్‌ను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం తెలిసిన వెంటనే పవన్‌ను సింగపూర్ వెళ్లాలని పార్టీ నేతలు సూచించారు. అయితే, అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో ఉన్న ఆయన.. కురిడి గ్రామానికి వస్తానని మాటిచ్చానని, అక్కడి గిరిజనులను కలిసి

వివరాలు 2లో..



వాట్ హేపెండ్...

# రత్నాజీ జరా... దేకో...



పెన్ పవర్ EXCLUSIVE ప్రత్యేకం

## స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో జిల్లా అధికారికి నెం-1 బినామి..!

## వసూల్ రాజాలు ఏపిసోడ్ -2

**పేరుకు ప్రైవేటు ఉద్యోగం రోజుకు ఐదు వందల రూపాయల మాత్రమే... అప్పుడు మీరైతే కనీసం 20 సంవత్సరాలనుంచి ఈ ఉద్యోగం చేస్తున్నాట్టాయితే మీరు ఏంత ఆస్తి కూడా బెట్టగలరు... మహా అయితే ఒ ఐదు లేదా పదిలక్షల లేక ఓ ఇల్లు కొంటారా...? అన్నది క్వశ్చన్ మార్కే... పోనీ టూ వీలర్ కొంటారా... ఓకే ... డామిట్ ఇక్కడ ఈ ప్రైవేట్ ఉద్యోగి ఏకంగా ఓ క్రేటా కారు కొని అందులో ఓ వేయ్యిరూపాయల పెట్రోల్ పోసుకుని పాపం రోజుకు ఐదు వందల రూపాయల ప్రైవేటు ఉద్యోగం కోసం వెళ్తున్నాడంటే మీకేమనిపిస్తుంది....**

**బ్యూరో రిపోర్ట్ పెన్‌పవర్, ఉమ్మడి పశ్చిమ గోదావరిజిల్లా ఏప్రిల్ 08:**

ఇంకెందుకు ఆలస్యం ఏపిసోడ్-2లోకి వెళ్ళిపోదాం..పదండి

ఇక అసలు విషయానికి వస్తే ముందు మనము చర్చించుకోవలసిన వ్యక్తులలో మొదటి వ్యక్తి రంప రత్నాజీ సుమారు వయస్సు 40 సంవత్సరాలు అసలు మనవాడి సొంత ఊరు కామవరపుకోట రత్నాజీ జంగారెడ్డిగూడెం సబ్ రిజిష్టర్ ఆఫీసులో ఒక ప్రవేట్ వ్యక్తిగా జయినింగ్ అయినప్పటికి సుమారు 20 సంవత్సరములు మనవాడు యీ ఇరవై సంవత్సరమలలో ఎదుగుదల రత్నాజీ స్థాయి ఎంత పెరిగిందంటే..? గవర్నమెంటు అధికారిని నినే (సబ్ రిజిష్టర్) అనే స్థాయికి ఎదిగాడు. మన రత్నాజీ రిజిస్ట్రేషన్ శాఖలో ఒక జిల్లా అధికారికి భినామిగా వున్నాడండోయ్...

వివరాలు 2లో..

" ఆష్టపదుల్లో మొదటి వ్యక్తి నెం-1 రత్నాజీ...
పేరుకు ప్రైవేటు ఉద్యోగి.. యవ్వరం అబ్బో చాలా ఏక్కువే..?
సబ్ రిజిస్ట్రార్‌ను తనదన్నే రీతిలో రోజుకు 500 జీతం కోసం
క్రేటా కారులో వస్తారు... పాపం అంత పేదవాడు మన రత్నాజీ..
ఏంత పేదవాడు అంతే మరో రెండు నెలల్లో రిటైర్డ్ అయ్యే
ఈ శాఖలోనే జిల్లా స్ధాయి అధికారికి బినామిగా ఉండి
సుమారు ఏడు కోట్లు ఆస్తులు..? సంపాధించినంత పేదవాడు.
పాపం అయినా 500 రూపాయల జీతం కోసం రోజు
క్రేటా కారులో వచ్చి కూలి పని చేసుకుంటారు, మన రత్నాజీ.

## దేవుడు ఏదో కారణం వల్లే నన్ను ఇంకా బతికించాడు



- తమవారిని లక్ష్యంగా చేసుకున్న వారికి తగిన బుద్ధి చెప్పే రోజు వస్తుందని హెచ్చరిక
- మహమ్మద్ యూనస్‌కు ప్రజలంటే ప్రేమ లేదని విమర్శ
- అధిక వడ్డీకి రుణాలిచ్చి విలాసవంతమైన జీవితాన్ని గడిపి వచ్చారని విమర్శ

వివరాలు 2లో..

### ప్రపంచానికి మరో మహమ్మారి ముప్పు పొంచి ఉంది...
## అది ఎప్పుడైనా రావొచ్చు

- ఆ మహమ్మారి ఎప్పుడనేది కచ్చితంగా చెప్పలేమన్న టెడ్రోస్
- కరోనా సృష్టించిన విలయం అందరం చూశామని వెల్లడి
- పరిస్థితులు పూర్తిగా చక్కబడే వరకు మరో మహమ్మారి ఎదురు చూడదని వ్యాఖ్య

వివరాలు 2లో..



## స్వాతంత్ర్య సమరంలో పాలుపంచుకోని వాళ్లు ఇప్పుడు పటేల్ వారసులమని చెప్పుకుంటున్నారు

- జాతీయ నాయకులపై బీజేపీ, ఆరెస్సెస్ కుట్రలు పన్నుతున్నాయని ఆరోపణ
- ఆరెస్సెస్ సిద్ధాంతాలు పటేల్ భావజాలానికి వ్యతిరేకమన్న ఖర్గే
- దేశంలో ప్రాథమిక సమస్యల నుంచి దృష్టిని మరల్చుతున్నారని ఆరోపణ



పెన్ పవర్ డెస్క్:స్వాతంత్ర్య సమరంలో ఏమాత్రం పాలుపంచుకోని వారు ఇప్పుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ వారసులమని చెప్పుకుంటున్నారని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. దేశం కోసం పోరాడిన జాతీయ నాయకులపై బీజేపీ, ఆరెస్సెస్ కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు.

వివరాలు 2లో..

## మంత్రి పదవిపై సోము వీర్రాజు ఏమన్నారంటే...!

- మంత్రి కావాలని అనుకుంటే 2014లోనే అయ్యేవాడినన్న వీర్రాజు
- కూటమిలో బీజేపీ చేరడం వెనుక రాజకీయ వ్యూహం ఉందని వెల్లడి
- తమిళనాడులో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా



పెన్ పవర్ డెస్క్:ఏపీ బీజేపీ మాజీ చీఫ్ సోము వీర్రాజు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన సంగతి తెలిసిందే. ఇటీవలే ఆయన ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేశారు. ఎమ్మెల్సీ అయిన తర్వాత వీర్రాజు తొలిసారి రాజమండ్రికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు బీజేపీ శ్రేణుల నుంచి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి పదవి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు మంత్రి కావాలనే కోరిక లేదని... మంత్రి కావాలని అనుకుంటే 2014లోనే అయ్యేవాడినని చెప్పారు. ఎంతో నిబద్ధతతో బీజేపీ కోసం పనిచేశానని తెలిపారు.

వివరాలు 2లో..

### పవన్ కాన్వాయ్ వల్ల జేఈఈ విద్యార్థులకు
## పరీక్ష ఆలస్యమైందనడం అవాస్తవం

- మొన్న విశాఖలో జేఈఈ పరీక్ష
- పరీక్ష కేంద్రానికి ఆలస్యంగా చేరుకున్న కొందరు విద్యార్థులు
- పవన్ కాన్వాయ్ కారణంగానే ఆలస్యమైందంటూ ఆరోపణలు
- విచారణకు ఆదేశించిన పవన్ కల్యాణ్
- ప్రెస్ మీట్ పెట్టి వివరణ ఇచ్చిన విశాఖ సీపీ

పెన్ పవర్ డెస్క్:విశాఖలో మొన్న నిర్వహించిన జేఈఈ ఈ పరీక్షకు పలువురు విద్యార్థులు ఆలస్యం కావడం, అందుకు పవన్ కల్యాణ్ కాన్వాయ్ కారణం అంటూ దుమారం రేగడం తెలిసిందే. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అల్లూరి జిల్లాలో పర్యటనకు వచ్చారని,

వివరాలు 2లో..



## అమరావతిలో చంద్రబాబు ఇంటి నిర్మాణానికి నేడు శంకుస్థాపన

- బుధవారం ఉదయం సీఎం కుటుంబసభ్యుల భూమి పూజ
- వెలగపూడి సచివాలయం వెనక ఈ9 రహదారి పక్కనే ఇంటి నిర్మాణం
- చంద్రబాబు ఇంటి నిర్మాణంతో అమరావతికి ఒక భరోసా

ఏపీ రాజధాని అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంతిల్లు నిర్మించుకోనున్నారు. (ఏప్రిల్ 9) శంకుస్థాపన జరగనుంది. రాజధాని ప్రాంతంలో సీఎం చంద్రబాబు నివాసం ఏర్పాటు చేసుకోవడం పట్ల ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. వెలగపూడి సచివాలయం వెనుక, ఈ9 రహదారి పక్కన కొంత భూమిని కొనుగోలు చేసిన చంద్రబాబు, బుధవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి గృహ

వివరాలు 2లో..



## ఏపీలో ఈ నెల 15 నుంచి వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన కార్యక్రమం



- ఇంటింటికీ మన మిత్ర
- వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన కార్యక్రమం
- ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించనున్న సచివాలయ సిబ్బంది
- పర్యవేక్షణ బాధ్యతలు జిల్లా కలెక్టర్లకు అప్పగింత

పెన్ పవర్ డెస్క్:ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ చొరవతో రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ విధానం అందుబాటులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ విధానాన్ని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం సంకల్పించింది. ఈ నెల 15 నుంచి వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు అవగాహన కలిగించే కార్యక్రమం చేపట్టనున్నారు. గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి... వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ఎలా పొందాలనే విషయమై ప్రజలకు వివరించనున్నారు. వారు ప్రజల మొబైల్ ఫోన్‌లో 955230009 నెంబరును 'మన మిత్ర' పేరిట సేవ్ చేయనున్నారు. 'మన మిత్ర' కార్యక్రమాన్ని పర్యవేక్షించే బాధ్యతను ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు

వివరాలు 2లో..

## పవన్ కల్యాణ్ కు ఫోన్ చేసి ధైర్యం చెప్పిన ప్రధాని మోదీ

- సింగపూర్ లో అగ్నిప్రమాదంలో గాయపడ్డ పవన్ కుమారుడు
- చిన్నారి ఆరోగ్య పరిస్థితి గురించి పవన్ కు ఫోన్ చేసి తెలుసుకున్న ప్రధాని
- సింగపూర్ లో ఎలాంటి సహాయం కావాలన్నా తాను సిద్ధంగా ఉన్నానని హామీ

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# బెదిరిస్తే.. బెదురుతామా ఏందీ..?

### ట్రంప్ హెచ్చరికలపై ఘాటుగా స్పందించిన చైనా..!

బీచైనా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై అదనంగా 50శాతం సుంకాలు విధిస్తామన్న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులపై చైనా ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ హక్కులు, ప్రయోజనాలను కాపాడుకునేందుకు ప్రతిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. చైనాపై ప్రతీకార సుంకాలు విధించడం ఏకపక్షమని, రెచ్చగొట్టే చర్యలని ఆ దేశ వాణిజ్య మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రతీకార సుంకాలపై తాము సైతం ప్రతీకారంగా సుంకాలను విధించామని.. భవిష్యత్‌లో మరిన్ని సుంకాలు విధిస్తామని స్పష్టం చేసింది. సార్వభౌమత్వం, భద్రత, అభివృద్ధి ప్రయోజనాలను కాపాడుకునేందుకు చైనా ఈ చర్యలు తీసుకుందని తెలిపింది. సాధారణ అంతర్జాతీయ వాణిజ్య క్రమాన్ని కొనసాగించేందుకు ఉద్దేశించిన పూర్తిగా చట్టబద్ధమైన చర్య అని.. చైనాపై సుంకాలు పెంచుతామని అమెరికా బెదిరించడం తప్పు అని పేర్కొంది. ఇది మరోసారి అమెరికా బ్లాక్ మెయిలింగ్ వైఖరిని బహిర్గతం చేసిందని.. దీన్నీ చైనా ఎప్పటికీ అంగీకరించబోదని స్పష్టం చేశారు. యూఎస్ అదే మార్గంలో వెళ్తే.. చైనా చివరి వరకు పోరాడుతుందని చెప్పింది.

**ఇంతకీ ట్రంప్ ఏమన్నారంటే..?**

డొనాల్డ్ ట్రంప్ సోమవారం చేసిన వ్యాఖ్యలపై చైనా మంత్రిత్వశాఖ ఈ వ్యాఖ్యలు చేసింది. ట్రంప్ చైనాపై అదనంగా సుంకాలు విధించనున్నట్లు ప్రకటించారు. అమెరికా ప్రకటించిన ప్రతీకార సుంకాలపై చైనా 34శాతం సుంకాలను ప్రకటించింది. అయితే, దీనిపై ట్రంప్ సోమవారం ఘాటుగా స్పందించారు. ఏప్రిల్ 8 నాటికి చైనా ప్రకటించిన సుంకాలను వెనక్కి తీసుకోవాలని హుకూం జారీ చేశారు. లేకపోతే 50శాతం సుంకాలు విధిస్తామని హెచ్చరించారు. కొత్త సుంకాలు 9వ తేదీ నుంచి అమలులోకి వస్తాయని ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా స్పష్టం చేశారు. దాంతో పాటు చైనాతో జరుపనున్న అన్ని చర్చలు సైతం రద్దవుతాయని స్పష్టం చేశారు. వాస్తవానికి, ఈ నెల 2న భారత్‌పై 26శాతం ప్రతీకార సుంకాలను విధిస్తున్నట్టు ట్రంప్ ప్రకటించారు. వియత్నాంపై 46శాతం, చైనాపై 34శాతం, తైవాన్‌పై 32శాతం, దక్షిణ కొరియాపై 25శాతం, జపాన్‌పై 24శాతం, యూరోపియన్ యూనియన్‌పై 20శాతం సుంకాలు విధిస్తున్నట్లు తెలిపారు. ఆయా దేశాలపై అమెరికాపై ఎక్కువ సుంకాలు విధిస్తున్నాయని.. అందుకే ఆయా దేశాలపై ప్రతీకార సుంకాలు విధించనున్నట్లు ప్రకటించారు. దాంతో భారత్ సహా అనేక దేశాల్లో ద్రవ్యోల్బణం, మాంద్యం భయాలు పెరిగాయి. ట్రంప్ సుంకాలను సద్వినియోగం చేసుకుంటూ.. రాబోయే కాలంలో ప్రపంచ మార్కెట్‌కు ప్రత్యామ్నాయ చాంపియన్‌గా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ రక్షకుడిగా నిలవాలని చైనా ఆలోచిస్తున్నది. ప్రపంచ దేశాల శ్రేయస్సు తనపైనే ఆధారపడి ఉందనే సందేశాన్ని పంపాలనుకుంటున్నది. అమెరికాతో పోలిస్తే చైనా సైతం స్థిరమైన ఆర్థిక భాగస్వామిగా ప్రపంచ దేశాలకు చూపించాలనుకుంటున్నది. ఈ క్రమంలో ట్రంప్ సుంకాల విషయంలో యూఎస్‌తో చైనా ఢీ అంటే ఢీ అంటున్నది. అమెరికా బెదిరింపులకు తాము భయపడమని.. ఈ తరహా, ఒత్తిడి, బెదిరంపులు మంచిది కాదని స్పష్టం చేసింది. ఈ మేరకు అమెరికాలోని చైనా రాయబార కార్యాలయం ప్రతినిధి లియు పెంగ్యు మీడియా ట్రంప్ దెడ్‌లపై ప్రశ్నించింది. దీనికి పెంగ్యు స్పందిస్తూ.. ట్రంప్ టారిఫ్ ఒత్తిడి, బెదిరింపులకు లొంగబోమని.. చైనా మెరుగైన సంబంధాలు కొనసాగించాలంటే ఒత్తిడి, బెదిరింపులకు సరికావన్నారు. చైనా తన చట్టబద్ధమైన హక్కులతో పాటు ప్రయోజనాలను కాపాడుకుంటుందన్నారు.

# వాట్ హేపెండ్... రత్నాజీ జరా... దేకో..

- మొదటి పేజి తరువాయి

మరి మన రత్నాజీ చేతిలో జిల్లా అధికారి వున్నడంటే ఎవరైన మన వాడి మాటా వినవలసిందే కధా.. వినాలి. అంటే మన రత్నాజీ పై అధికారులకు చెయ్యి ఏ విధంగా తడపాలో ఆవిధంగా తడపటంలో మన వాడు సిద్ధహస్తుడు అని బయట కక్షిదారులు, డాక్యుమెంట్ రైటర్స్ కూడా అంతగా పొగుడుతారు..? మన రత్నజీ స్థాయి ఏమిటి అనేది ఒకసారి ఆత్మ పరిశీలన ఆ శాఖ ప్రభుత్వ అధికారులు చేసుకోవలసిన అవసరం ఉంది. అంతే కాదండోయ్ మన వాడు ఆఫీసులోనే వుండి ఎటువంటి దస్తావేజునూ రిజిస్ట్రేషన్ చేయాలో..? ఎంత సొమ్ములు తీసుకొవాలో..? మనవాడి కనుసన్నల్లోనే కధ మొత్తం నడుస్తుంది. మన జిల్లా రిజిష్టర్లు వాడే కారులో మన రత్నజీ సారు క్రిటా కారు వేసుకొన్ని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకి వస్తారు. సబ్ రిజిస్ట్రార్ కూడా అలాంటి కారు వేసుకుని రారేమో..! అలాంటి కారు మన రత్నజీ సారు వేసుకొని వస్తారు. మన రంప రత్నజీ సారు మిగిలిన వారికి జంగారెడ్డి గూడెం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసును కొన్ని శాఖలుగా విభజించి మిగతా ఆరుగురికి పదవులు ఇచ్చారు. వీరు చెప్పినట్లు మిగిలిన వారు నడుచుకోవాలి. ఇది గవర్నమెంటు వారి సబ్ రిజిష్టర్ ఆఫీసా లేదా ఒక ప్రవేట్ వ్యక్తి ఆఫీసా అని రిజిస్ట్రేషన్ కు వచ్చిన కక్షిదారులు ఒకే తీరున మాట్లాడుకొవడం ఇప్పుడు చర్చనీయంగా మారింది. ఒక ప్రవేట్ వ్యక్తి అయిన రత్నాజీ, గవర్నమెంటు అధికారిగా ఆఫీసును రూల్ చేస్తుంటే నిజమైన ప్రభుత్వ అధికారి అయిన సబ్ రిజిష్టరు ఏమి చేస్తున్నారో ఆయన ఆలోచనకే వదిలేద్దాం...సబ్ రిజిస్ట్రార్ విషయం ఇంకోక ఏపిసోడ్ లో చర్చింకుకుందా..! రత్నాజీ జిల్లా స్థాయి అధికారికి బినామి కావడంతో రత్నాజీ, సబ్ రిజిస్ట్రార్ సారునీ పట్టించుకొవడం లేదా..? అంటే రత్నాజీ నే అక్కడ కింగ్ మేకర్ అంటున్నారు... లేఖర్లు తోటి ప్రైవేట్ ఉద్యోగులు... ఈ విషయం ప్రస్తుతానికి జిల్లా అధికారులకే వదిలేద్దాం.

ఇన్వేస్టిగేషన్ గోయింగ్ ఆన్ ప్రోపర్టీస్ ఆఫ్ బినామి నౌ ... రత్నాజీ సారు వారు చేసిన పనులు గురించి మరికొన్ని వచ్చే ఎపిసోడ్ -3లో పెన్ పవర్ పాఠకులకు వివరంగా అందిస్తున్నాం.

**ఏపిసోడ్ -3లో**

**మన రత్నాజీ కి అష్టపదులలో రెండవ వారైన గుడెల్లి రమేష్ బాబు, సొంత ఊరు దేవులపల్లి, వీరికి రత్నాజీ సారు యిచ్చినది ఫైనాన్స్ శాఖ, మనలో మూడోవ వారు కోలా అశోక్ సొంత ఊరు మక్కినవారిగూడెం, రత్నాజీ వారికి యిచ్చినది ఐటి శాఖ, నాలుగు వాడు గాడి శివ, సొంత ఊరు భీమవరం, వీరికి శాఖ రికార్డు రూమ్, ప్రభుత్వ ఉద్యోగి అయిన మన సబ్ రిజిష్టర్‌కి పర్సనల్ పిఏ... 2వ వారి వద్ద నుండి వారి ఆస్తులు గురించి వారి శాఖలు గురించి ఎపిసోడ్-3 నుంచి పూర్తి వివరాలు...**

# దేవుడు ఏదో కారణం వల్లే నన్ను ఇంకా బతికించాడు

**పెన్ పవర్ డెస్క్:**దేవుడు తనను ఏదో ఒక కారణం చేత ఇంకా బతికించాడని, త్వరలోనే బంగ్లాదేశ్‌కు తిరిగి వస్తానని ఆ దేశ మాజీ ప్రధాన మంత్రి షేక్ హసీనా అన్నారు. ఆమె సోషల్ మీడియా వేదికగా అవామీ లీగ్ పార్టీ కార్యకర్తలతో మాట్లాడారు. ఈ సందర్భంగా అవామీ లీగ్ సభ్యులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకున్నవారికి తగిన బుద్ధి చెప్పే రోజు వస్తుందని ఆమె హెచ్చరించారు. తప్పకుండా న్యాయం జరుగుతుందన్న విశ్వాసంతో ఉండాలని అన్నారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్‌పై ఆమె తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆయనకు ప్రజలంటే ఏమాత్రం ప్రేమ లేదని అన్నారు. అధిక వడ్డీకి రుణాలు ఇచ్చి ఆయన విదేశాల్లో విలాసవంతమైన జీవితాన్ని గడిపారని ఆరోపించారు. ఆ సమయంలో ఆయన తీరును అర్థం చేసుకోలేకపోయామని తెలిపారు. అతడికి బంగ్లాదేశ్ ఎంతో చేసిందని అన్నారు. యూనస్ వల్ల దేశానికి, ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని విమర్శించారు.

ఆయన సారథ్యంలో బంగ్లాదేశ్ ఉగ్రవాద దేశంగా మారిందని విమర్శించారు. ప్రస్తుతం దేశంలో ఎన్నో అత్యాచారాలు, హత్యలు, దొంగతనాలు జరుగుతున్నాయని అన్నారు. మీడియాకు చెందిన వ్యక్తులను కూడా లక్ష్యంగా చేసుకుంటారనే భయంతో ఈ నేరాలు బయటకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి, బంగ్లాదేశ్ తొలి అధ్యక్షుడు సహా తన కుటుంబం మొత్తం హత్యలకు గురైందని ఆమె ఆక్రోశించారు. నా ద్వారా బంగ్లా ప్రజలకు మంచి చేయాలని ఆ భగవంతుడు కోరుకున్నాడేమోనని, అందుకే తనను రక్షిస్తున్నాడని అన్నారు.

### ప్రపంచానికి మరో మహమ్మారి ముప్పు పొంచి ఉంది...

# అది ఎప్పుడైనా రావొచ్చు

**పెన్ పవర్ డెస్క్:**ప్రపంచానికి మరో మహమ్మారి ముప్పు పొంచి ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనోమ్ హెచ్చరించారు. మరో మహమ్మారి అనివార్యమని ఆయన స్పష్టం చేశారు. అయితే అది ఎప్పుడనేది కచ్చితంగా చెప్పలేమని తెలిపారు. డబ్ల్యూహెచ్ఓ పాండెమిక్ అగ్రిమెంట్‌పై జెనీవాలో నిర్వహించిన 13వ పునఃప్రారంభ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కరోనా వల్ల ప్రపంచం ఎదుర్కొన్న పర్యవసనాలను గుర్తు చేశారు. పరిస్థితులు పూర్తిగా చక్కబడే వరకు మరో మహమ్మారి ఆగదని, అది ఎప్పుడైనా సంభవించవచ్చని హెచ్చరించారు.

అందుకు ఇరవై ఏళ్లు పట్టవచ్చు లేదా రేపే సంభవించవచ్చని వ్యాఖ్యానించారు. ప్రతి ఒక్కరూ మరో మహమ్మారికి సిద్ధంగా ఉండాలని సూచించారు. కరోనా సృష్టించిన విలయాన్ని మనమందరం చూశామని, ఈ మహమ్మారి కారణంగా అధికారికంగా 70 లక్షల మంది చనిపోయారని చెప్పినప్పటికీ, ఆ సంఖ్య 2 కోట్లు దాటి ఉంటుందని అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 10 ట్రిలియన్ డాలర్ల కంటే ఎక్కువ ఆర్థిక నష్టాన్ని చవిచూసిందని ఆయన పేర్కొన్నారు.

# అమరావతిలో చంద్రబాబు ఇంటి నిర్మాణానికి నేడు శంకుస్థాపన

- మొదటి పేజి తరువాయి

నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. 2014లో రాజధానిగా అమరావతిని ప్రకటించిన తర్వాత, చంద్రబాబు నాయుడు పాలనను ఇక్కడి నుంచే కొనసాగించారు. అయితే, రాజధాని నిర్మాణంపైనే దృష్టి సారించిన ఆయన సొంతిల్లు నిర్మాణం గురించి పెద్దగా పట్టించుకోలేదు. 2024లో మళ్లీ అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, అమరావతిని దేశంలోనే అగ్రగామి రాజధానిగా తీర్చిదిద్దేందుకు కృతనిశ్చయంతో ఉన్నారు. ఈ క్రమంలోనే నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించి, నిర్మాణాలను వేగవంతం చేశారు. ఇప్పుడు సొంతిల్లు నిర్మాణం చేపట్టడం ద్వారా ప్రజలకు భరోసా కల్పించనున్నారు. చంద్రబాబు సొంతిల్లు కట్టుకుంటుండటంతో రాజధాని రైతుల్లోనూ నమ్మకం పెరిగింది. రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులు గత ప్రభుత్వ హయాంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు చంద్రబాబు స్వయంగా ఇల్లు నిర్మించుకుంటుండడంతో తమకు మంచి రోజులు వస్తాయని ఆశిస్తున్నారు.

రాజధాని ఎంపిక నుంచి ఇప్పటివరకు జరిగిన ప్రతి కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యానికి చంద్రబాబు ప్రాధాన్యతనిచ్చారు. అమరావతిపై కుట్రలు జరిగినప్పుడు రాజధాని రైతులకు అండగా నిలిచారు. ఇప్పుడు ఆయన స్వయంగా ఇల్లు నిర్మించడంతో రాజధాని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర నిధులు, ప్రముఖ సంస్థల ఏర్పాటు, వేగంగా జరుగుతున్న నిర్మాణ పనులతో అమరావతి ప్రాంతంలో సానుకూల వాతావరణం నెలకొంది. చంద్రబాబు నివాస పనులతో అమరావతికి కొత్త శోభ వస్తుందని ప్రజలు భావిస్తున్నారు.

# పవన్ కాన్వాయ్ వల్ల జేఈఈ విద్యార్థులకు పరీక్ష ఆలస్యమైందనడం అవాస్తవం

- మొదటి పేజి తరువాయి

ఆయన కాన్వాయ్ కారణంగానే విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోలేకపోయారంటూ విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, తన కాన్వాయ్ కారణంగా పెందుర్తిలో విద్యార్థులు జేఈఈ పరీక్షకు హాజరు కాలేకపోయారనే వార్తలపై విచారణ జరపాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. కాన్వాయ్ కోసం ఎంతసేపు ట్రాఫిక్‌ను నిలిపారు, పరీక్ష కేంద్రం వద్దకు విద్యార్థులు వెళ్లే సమయంలో ఆ మార్గంలో ట్రాఫిక్ పరిస్థితి ఏమిటి, సర్వీసు రోడ్లలో ట్రాఫిక్‌ను నియంత్రించారా వంటి అంశాలపై నివేదిక ఇవ్వాలని ఆయన విశాఖ పోలీసులను కోరారు. ఈ నేపథ్యంలోనే విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చి ఈ ప్రకటన చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కాన్వాయ్ కారణంగా జేఈఈ (మెయిన్) పరీక్షకు హాజరు కాలేకపోయినట్లు పెందుర్తికి చెందిన కొందరు విద్యార్థులు చేసిన ఆరోపణలను సీపీ ఖండించారు. విద్యార్థుల ఆరోపణల్లో ఎటువంటి నిజం లేదని స్పష్టం చేశారు.

"డిప్యూటీ సీఎం పర్యటన సందర్భంగా మేము ఎటువంటి ట్రాఫిక్ ఆంక్షలు విధించలేదు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవి," అని అన్నారు. విద్యార్థులే ఆలస్యంగా వచ్చారని, ఆపై పోలీసులపై నిందలు వేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించామని, ఆలస్యంగా వచ్చిన విద్యార్థుల సెల్‌ఫోన్‌లను కూడా ట్రాక్ చేశామని సీపీ తెలిపారు. "పోలీసుల వల్ల విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది జరగలేదు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి చేరుకున్న తర్వాతే డిప్యూటీ సీఎం కాన్వాయ్ అక్కడి నుంచి వెళ్లింది" అని శంఖబ్రత బాగ్చి స్పష్టం చేశారు.

## సింగపూర్‌లో అగ్నిప్రమాదం... డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడికి గాయాలు

- మొదటి పేజి తరువాయి

ఆ తర్వాతే సింగపూర్ వెళ్తానని పవన్ కల్యాణ్ బదులిచ్చారు. ఇవాళ ప్రారంభించాల్సిన కార్యక్రమాలకు ఏర్పాట్లు చేసినందున వాటిని పూర్తిచేసి వెళ్తానన్నారు. ఈ పర్యటన ముగిసిన తర్వాత జనసేనాని సింగపూర్ వెళ్లనున్నారు.

# ఏపీలో ఈ నెల 15 నుంచి వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన కార్యక్రమం

- మొదటి పేజి తరువాయి

అప్పగించింది. ప్రతి ఒక్కరూ వాట్సాప్ గవర్నెన్స్ ను ఉపయోగించుకునేలా చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం.

ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వం 250కి పైగా సేవలు అందిస్తోంది. జూన్ నాటికి వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 500 రకాల సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఆ తర్వాత ఆ సేవలను 1000కి పెంచాలన్నది ప్రభుత్వ లక్ష్యం.

## స్వాతంత్ర్య సమరంలో పాలుపంచుకోని వాళ్లు ఇప్పుడు పటేల్ వారసులమని చెప్పుకుంటున్నారు

- మొదటి పేజి తరువాయి

ఆరెస్సెస్ సిద్ధాంతాలు పటేల్ భావజాలానికి వ్యతిరేకమని వ్యాఖ్యానించారు. దేశంలో మతపరమైన విభజనలకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. భారత్‌లోని ప్రాథమిక సమస్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చుతున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ 140 ఏళ్లుగా దేశం కోసమే పని చేస్తోందని, అలాంటి పార్టీకి దేశంలో వ్యతిరేక పరిస్థితులను సృష్టిస్తున్నారని ఆరోపించారు. స్వతంత్ర దేశం కోసం ఏమీ చేయని వారు ఇప్పుడు తమ పార్టీని అంతం చేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పటేల్, నెహ్రూ కలిసి దేశం కోసం పనిచేశారని ఖర్గే అన్నారు. వారి మధ్య మంచి సంబంధాలు ఉండేవని, నెహ్రూ అన్ని విషయాలపైనా పటేల్ సలహాలు తీసుకునేవారని అన్నారు. సలహాల కోసం స్వయంగా నెహ్రూనే పటేల్ ఇంటికి వెళ్లేవారని, పటేల్ సౌలభ్యం కోసం సీడబ్ల్యూసీ సమావేశాలు ఆయన ఇంట్లోనే నిర్వహించేవారని తెలిపారు. అలాంటి గొప్ప నాయకులపై బీజేపీ, ఆరెస్సెస్ దుష్ప్రచారం చేస్తున్నాయని ఖర్గే మండిపడ్డారు.

# మంత్రి పదవిపై సోము వీర్రాజు ఏమన్నారంటే...!

- మొదటి పేజి తరువాయి

ఈ జీవితానికి ఇది చాలని అన్నారు.

దేశంలో దమ్మున్న మగాడు ప్రధాని మోదీ అని సోము వీర్రాజు కితాబునిచ్చారు. ఏపీలో కూటమిలో బీజేపీ కలవడం వెనుక రాజకీయ వ్యూహం ఉందని చెప్పారు. త్వరలో జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఆక్వా రైతుల సమస్యలను తీర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

మరోవైపు, సోము వీర్రాజు రాజమండ్రి రాక సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. రాజమండ్రిలోని కోటిపల్లి బస్టాండ్ నుంచి స్టేడియం రోడ్డు, బైపాస్ రోడ్డు, జైలు రోడ్డు మీదుగా మంజీరా హోటల్ వరకు ర్యాలీ నిర్వహించారు. వీర్రాజుకు గజమాలలు వేశారు. బాణసంచా, తీన్మార్ డ్యాన్సులతో సందడి చేశారు. ర్యాలీలో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర తదితర నేతలు పాల్గొన్నారు. అనంతరం అభినందన సభ జరిగింది. ఈ సభలో రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

# పవన్ కల్యాణ్ కు ఫోన్ చేసి ధైర్యం చెప్పిన ప్రధాని మోదీ

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ అగ్నిప్రమాదంలో గాయపడ్డ సంగతి తెలిసిందే. సింగపూర్ లో మార్క్ శంకర్ చదువుతున్న స్కూల్లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మార్క్ శంకర్ కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి.

మార్క్ శంకర్ గాయపడ్డ విషయం తెలుసుకున్న ప్రధాని మోదీ... పవన్ కల్యాణ్ కు ఫోన్ చేశారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం ఎలా జరిగిందనే విషయం తెలుసుకుని... చిన్నారి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ధైర్యంగా ఉండాలని పవన్ కు చెప్పారు. సింగపూర్ లో ఎలాంటి సహాయం కావాలన్నా తాను సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు.

# ఎండ తీవ్రత ఉపశమనం కి పుచ్చకాయల పంపిణీ

**విశాఖ పెన్ పవర్ ఏప్రిల్ 8:** ఈరోజు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం విశాఖ స్పాట్ వాల్యూయేషన్ సెంటర్లో పుచ్చకాయ ముక్కలను వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి శ్రీ ఎన్ ప్రేమ్ కుమార్ విశాఖ జిల్లా ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు శ్రీ అవునాపు అరుణ్ కుమార్, విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి %వీచీఎ% విశ్వనాథం, విశాఖనగర అధ్యక్షులు శ్రీ సుదర్శన పట్నాయక్ , విశాఖ నగర ఉపాధ్యక్షులు శ్రీ సత్యనారాయణ రెడ్డి , నగర ప్రధాన కార్యదర్శి దొరబాబు సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు



పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# ప్రతి వసతి గృహంలో సీసీ కెమెరాలు ఉండాలి




- షీ కంప్లైంట్ బాక్సులను నిర్వహించాలి
- విద్యార్థుల బాగోగుల బాధ్యత హెచ్.డబ్ల్యు.ఓలదే
- నాణ్యమైన పౌష్టికాహారం, విద్యాప్రమాణాలు అందించాలిలి
- అనీమియా సమస్యలు ఉత్పన్నం కారాదు
- హెచ్.డబ్ల్యు.ఓలను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, ఏప్రిల్ 8 :** జిల్లాలోని ప్రతి వసతి గృహంలో నెల రోజుల్లోగా సీసీ కెమెరాలను ఏర్పాటుచేయాలని, తద్వారా విద్యార్థుల నడవడికలను గమనించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ వసతి గృహ సంక్షేమాధికారులను ఆదేశించారు. వసతి గృహంలో చదివే విద్యార్థులకు క్రమశిక్షణ ముఖ్యమని, ఆ దిశగా విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, విద్యాబుద్ధులు నేర్పాలని కలెక్టర్ వివరించారు. సీసీ కెమెరాల్లో రికార్డు అయిన పుటేజీలను ప్రతి నెలా బ్యాకప్ చేయాలని, సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు. వసతి గృహంలో చేరిన నాటి నుంచి విద్యాభ్యాసం ముగిసి బయటకు వెళ్లే వరకు విద్యార్థుల బాగోగులను చూడాల్సిన బాధ్యత సంబంధిత హెచ్ డబ్ల్యు.ఓలదేనని కలెక్టర్ తేల్చిచెప్పారు. ఇతర జిల్లాలతో పోలిస్తే ఇక్కడి విద్యార్థులు ఆరోగ్యపరంగా బాగా ఉన్నప్పటికీ, గతేడాది వివిధ కారణాలతో విద్యార్థుల మరణాలు సంభవించాయన్నారు. అటువంటివి ఇకనుంచి పునరావృతం కారాదని, విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేలా ప్రత్యేక శ్రద్దను కనబరచాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే విద్యార్థులు బయటకు వెళ్లకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అయినప్పటికీ ఏదైనా ప్రమాదం జరిగితే హెచ్.డబ్ల్యు.ఓలే పూర్తి బాధ్యత వహించాలని కలెక్టర్ తెలిపారు.

ఎస్సీ,ఎస్టీ, బీసీ మరియు ఇతర సంక్షేమ జిల్లా అధికారులు, వసతి గృహాల సంక్షేమాధికారులు,

ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశావహ జిల్లాగా పార్వతీపురం ఎంపిక కాబడిందని, కావున ఇక్కడ వసతి గృహాల్లో చదివే విద్యార్థుల ఆరోగ్య ప్రమాణాలు మరింత మెరుగ్గా ఉండాలని సూచించారు. కుటుంబం లోని పిల్లల మాదిరిగా వసతి గృహ విద్యార్థులను ఆదరించాలని హితవు పలికారు. వసతి గృహాల్లో విద్యార్థులు చేరిన నాటి నుంచి ఆ విద్యార్థికి ప్రతి నెలా వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య వివరాలను నమోదుచేస్తూ రికార్డును నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు పరీక్షలు జరిపే వైద్యులు, సిబ్బందితో తత్సంబంధాలు కలిగి ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులకు చిన్న పాటి జ్వరం వచ్చినా నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే వైద్యుని సంప్రదించి, సరైన వైద్య సదుపాయాన్ని అందించాలని సూచించారు. ముఖ్యంగా బాలికల పట్ల మరింత ప్రత్యేక శ్రద్ధను కనబరచాలని, ప్రతి నెలా వారికి అనీమియా పరీక్షలు నిర్వహించి 11 శాతం కంటే అధికంగా హిమోగ్లోబిన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి బాలికకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పట్ల అవగాహన కల్పించి, అటువంటివి జరగకుండా చూడాలని చెప్పారు. ప్రతి బాలికల వసతి గృహంలో షీ కంప్లైంట్ బాక్సులను నిర్వహించాలని, ఉపాధ్యాయులు అసభ్యంగా ప్రవర్తించినట్లు పిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. విద్యార్థులు బాగా చదువుకునేందుకు ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించాలని, ఇందుకు వసతి గృహ గదులను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. తరగతి, వసతి గృహ గదుల్లో ఫ్యాన్లు, లైట్లు, కుర్చీలు, టేబుళ్లు వంటి మౌలికవసతులు కచ్చితంగా ఉండాలని అన్నారు. హాస్టళ్ల గదుల కిటికీలకు దోమతెరలను ఏర్పాటుచేయాలని అన్నారు. ఏ ఒక్క విద్యార్థి నేలపై నిద్రించరాదని, అందరికీ పరుపులు, మంచాలు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి ఇతర సదుపాయాలను కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. విద్య కొరకు వచ్చే విద్యార్థులకు నాణ్యమైన విద్యను పౌష్టికాహారాన్ని అందించాలని, పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. వసతి గృహాల్లో అందుబాటులో ఉండే స్థలాన్ని అనుసరించి న్యూట్రీ గార్డెన్లను పెంచాలని తెలిపారు. క్రిమి కీటకాలు, విష సర్పాలు వంటివి రాకుండా వసతి గృహాల్లో జంగిల్ క్లియరెన్స్ చేయాలని, ప్రహరీగోడలు నిర్మించుకోవాలని, ప్రహరీగోడలు లేనిచోట బయో పెన్సింగులనైనా ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. అవకాశాన్ని బట్టి సోలార్ పవర్ ప్లాంటులను ఏర్పాటు చేసుకోవచ్చునని కలెక్టర్ చెప్పారు.

10వ తరగతి ఉత్తీర్ణతలో ప్రతి ఏడాది జిల్లా ప్రథమ స్థానంలో నిలుస్తుందని, అదేవిధంగా ఈ ఏడాది కూడా ప్రథమ స్థానంలో నిలవాలని, అందుకు తగిన విధంగా ఇప్పటినుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఇకపై వసతి గృహాలను ఆకస్మిక తనిఖీలు చేస్తారని, ఆ తనిఖీలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవలసిన బాధ్యత హెచ్.డబ్ల్యు.ఓలదేనని కలెక్టర్ వివరించారు. 10వ తరగతి విద్య ముగిసిన తదుపరి ఎటువంటి డ్రాప్ అవుట్స్ లేకుండా తదుపరి తరగతుల్లో విద్యార్థులు చేరేలా వారికి, తల్లితండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. వార్డెన్లు మనసు పెడితే వసతి గృహాలు అందంగా, మంచిగా రూపుదిద్దుకుంటుందని, ఆ దిశగా సంక్షేమాధికారులు చొరవ చూపాలని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి ఎండి.గయాజుద్దీన్, దివ్యాంగుల సంక్షేమ శాఖాధికారి కె. కవిత, గిరిజన సంక్షేమ శాఖాధికారి ఆర్.కృష్ణవేణి, ఉమ్మడి జిల్లాల ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు, బీసీ సంక్షేమ శాఖాధికారి ఇ.అప్పన్న, సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయ అధికారి ఆర్.తేజేశ్వరరావు, ఎస్సీ,ఎస్టీ, బీసీ మరియు ఇతర సంక్షేమ వసతి గృహాల సంక్షేమాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ పేషేంట్ కోరికను నేరవేరుస్తున్న పాత్రికేయులు

## పేషేంట్ ను పరామర్శించేందుకు శ్రీకాకుళం వెళ్తున్న రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఏప్రిల్ 08 :** రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనితను దగ్గర నుండి చూడాలనే కోరికను ఓ క్యాన్సర్ పేషేంట్ కోరారు. క్యాన్సర్ తో బాధపడుతున్న ఆ పేషేంట్ కోరికను పాత్రికేయులు నెరవేర్చబో తున్నారు. గతంలో విశాఖ నగరంలో పనిచేసి, ప్రస్తుతం ఏ బి పి దేశం ఛానల్ శ్రీకాకుళం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గా పని చేస్తున్న ఆనంద్ సతీమణి లతశ్రీ క్యాన్సర్ తో బాధపడుతున్నారు. ఎనిమి దేళ్లుగా క్యాన్సర్ తో పోరాడుతున్న ఆమె పరి స్థితి ప్రస్తుతం కాస్తా విషమంగా ఉందని వైద్యు లు చెప్పారు. ఆమె ఇటీవల తరచూ టీవీల్లో రాష్ట్ర హెూం మంత్రి అనితను చూశారు. అసెంబ్లీ సమావేశాల్లోనూ, పలు సభలు సమావేశాల్లో మంత్రి మాట్లాడిన తీరు ఆమెను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ నేపథ్యంలో హెూమ్ మంత్రి అనితను దగ్గర నుండి చూడాలనే కోరికను ఆమె భర్త ఆనంద్ కు ఆమె తెలియజేశారు. ఆనంద్ తన భార్య హెూమ్ మంత్రిని చూడాలని కోరికను తన పూర్వ మిత్రుడు వి-డిజిటల్ న్యూస్ బ్యూరో చీఫ్ ఎమ్మెస్సార్ ప్రసాద్ కి తెలిపాడు.. తనకు హెూమ్ మంత్రితో మాట్లాడే పరిచయం ఉన్న మరింత సాయం కోరుతూ ఎమ్మెస్సార్ ప్రసాద్ తో మాట్లాడి తన భార్య పరిస్థితి వివరించారు. అయితే ఈ విషయం హెూమ్ మంత్రి పిఆర్ఓ బంగారు చిట్టి కి ఎమ్మె స్సార్ ప్రసాద్ తెలుపగా హెూమ్ మంత్రి అసెంబ్లీ సమావేశంలో ఉన్నారని తెలిపారు. కానీ లతశ్రీ ఆరోగ్యం బాగోలేని కారణంగా ఎమ్మెస్సార్ ప్రసాద్ ఆనంద్ సతీమణి ఆరోగ్య సమస్య, ఆమె కోరికను ఆంధ్ర ప్రదేశ్ సెక్రటేరియట్ లో కార్యక్రమాలను కవర్ చేసే టీవీ9 ఛానల్ అసో సియేట్ ఎడిటర్ ఈశ్వర్ కి తెలియజేయ్య డంతో పాటు, ఏబీఎన్ విశాఖ రీజనల్ కోఆర్డి నేటర్ ఎరుక నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. వారి సమిష్టి కృషి ఫలితంగా కోరిక నెరవేరబో తుంది. ఎమ్మెస్సార్ ప్రసాద్, ఈశ్వర్, ఎరుకు నాయుడు తరచూ అదేపనిగా ఈ విషయాన్ని హెూం మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో హెూం మంత్రి అనిత మార్చి 31 న శ్రీకాకుళం జిల్లాకు వెళ్లేందుకు తేదీ ఖరారు చేసుకున్నారు. అయితే అదే రోజు మంత్రి లోకేష్ అనకాపల్లి జిల్లా పర్య టనకు రావడం తో అప్పుడు ఆమెను హెూమ్ మంత్రి వీడియో కాల్ ద్వారా పరామర్శించా రు. అయితే ఆనంద్ భార్య లతశ్రీ హెూమ్ మంత్రి అనిత ను ఎలాగైనా చూడాలని మరలా కోరా దంతో ఆనంద్ మరలా టీవీ9 అసోసియేట్ ఎడిటర్ ఈశ్వర్ సాయంతో విజయవాడ లో హెూమ్ మంత్రిని కలిసి విషయాన్నీ తెలియజేసి న నేపథ్యంలో ఇచ్చిన మాటకు కట్టుబడి హెూమ్ మంత్రి అనిత ఈ నెల 9 బుధవారం నాడు శ్రీకాకుళం వెళు తున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత కార్యాలయం నుండి శ్రీకాకుళం జిల్లా యంత్రాంగానికి సమాచారం అందజేశారు. బుధవారం శ్రీకాకుళం టౌన్ లోని శివాలయం వీధిలో గల రామాంజనేయ ఎంక్లేవ్ కు వస్తున్నట్లు మంత్రి కార్యాలయం నుండి సమాచారం వచ్చింది. రామాంజనేయ ఎంక్లేవ్ లో ఆనంద్ కుటుంబంతో నివసిస్తున్నా రు. సీనియర్ జర్నలిస్టు ఆనంద్ సతీమణి లతశ్రీ కోరికను రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత నెరవేరుస్తున్నారు. ఈ విషయాన్ని ఆనం ద్ తన సతీమణికి చెప్పడంతో ఆమె ఆనందాని కి అవధులు లేకుండా పోయాయి. తన సతీమ ణి లతశ్రీ కోరికను నెరవేర్చేందుకు రాష్ట్ర హెూం మంత్రి అనిత స్వయంగా తన ఇంటికి రావడం తాను చేసుకున్న అదృష్టమన్నారు. తన భార్య సమస్య ను కోరికను హెూమ్ మంత్రి దృష్టి కి తీసుకెళ్లేందుకు కృషి చేసిన సీనియర్ పాత్రికే యులు ఎంఎస్ఆర్ ప్రసాద్, టీవీ9ఈశ్వర్, ఎబిఎన్ ఎరుకు నాయుడు, బంగారు చిట్టి కి ఆనంద్ కృతజ్ఞతలు తెలిపారు.

# కురిడీలో డిప్యూటీ సీఎం రచ్చబండ.






**గ్రామస్తులతో ముఖాముఖి**

**సమస్యలు అడిగి తెలుసుకున్న పవన్ కళ్యాణ్.**

**ఉపాధి కల్పనకు ఆలోచిస్తున్నాం.**

**పంచాయతీకి ఐదు లక్షలు మంజూరు చేసిన డిప్యూటీ సీఎం**

**డుంబ్రిగుడ,పెన్ పవర్,ఏప్రిల్ 8:-** రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ మండలంలో రెండవ రోజు మంగళవారం కురిడి గ్రామంలో పర్యటించారు. ముందుగా ఆ గ్రామంలోని శ్రీ శ్రీ భ్రమరాంబ శివాలయంలో దర్శించి పూజలు నిర్వహించారు. ఆయనకు పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆ గ్రామంలోని రచ్చబండ వేదిక వద్ద రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఆ గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో వీధి కాలువలు, తాగునీరు కల్పించాలని వయోవృద్ధులకు వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయాలని ఆ గ్రామస్తులు విన్నవించారు. గ్రామ వాలంటీర్లకు గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుపరిచి కొనసాగించి ఉపాధి కల్పించాలని, డిగ్రీలు పీజీలు బీఈడీలు చేసిన వారు గ్రామ వాలంటీర్లుగా గ్రామంలో ఎన్నో సేవలు అందించామని, ఏజెన్సీలో ఎటువంటి పనులు చేసుకోవడానికి అవకాశాలు లేవని వాలంటరీ వ్యవస్థను కొనసాగించి ఉపాధి కల్పించాలని ఏపీ గ్రామ వాలంటీర్ సిఐటియు అనుబంధ సంఘం ఆధ్వర్యంలో ఆ గ్రామంలోని గ్రామ వాలంటీర్ ర్ ఆర్ దివ్యభారతి, సంఘం అధ్యక్షుడు ఆనంద్ అడిగారు. దీంతో స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రభుత్వం గ్రామ వాలంటీర్లను గవర్నమెంట్ సంబంధం లేకుండా చేశారు. దానికి సంబంధించి ఏ విధమైన జీవోలు కూడా లేవని, దీనిపై రెండు మూడు సార్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో ప్రస్తావించడం కూడా జరిగిందన్నారు. వాలంటీర్లకు ఉపాధి కల్పించడానికి ఆలోచిస్తున్నామని చెప్పారు. టూరిజం పరంగా ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందాలి. యువత హెూటల్స్, టెంట్ హౌస్ లంచవి ఏర్పాటు చేసుకుని ఉపాధి పొందాలని. ఐటిడిఏ,ప్రభుత్వం ద్వారా అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనలు తయారు చేస్తామన్నారు. కురిడి గ్రామ ఇంటి చుట్టూ స్థలాలు ఉన్న వారు కిచెన్ గార్డెన్లో ఏర్పాటు చేసుకోవాలని, దీనివల్ల ఆర్థికంగా, ఆరోగ్యపరంగా లబ్ది చెక్కుడుతుందన్నారు. వీటికి సంబంధించి ఉపాధి హామీ పథకం, హార్టికల్చర్ ద్వారా ప్రతిపాదనలు తయారుచేసి ప్రత్యేక నిధులు కేటాయించడానికి కృషి చేస్తామన్నారు. అరకు పర్యాటక ప్రాంతంలో చిన్నచిన్న సినీ అవుట్ డోర్ షూటింగ్ లు వంటివి ఏర్పాటు చేసుకుంటే ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. సికిల్ సెల్ ఎనీ మియా వ్యాధి నివారణకు ఆరోగ్య సిబ్బందితో గ్రామాల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ,ససిబూసాన్, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం రీజనల్ జోనల్ చైర్మన్ ఎస్ దొన్నో దొర, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామస్తులు, పాల్గొన్నారు.





# ఆపదలో అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుంది..

**ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి**

**కురుపాం, పెన్ పవర్, ఏప్రిల్ -8,** ఆపదలో అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరీ అన్నారు .కురుపాం మండలం పూతికవలస గ్రామానికి చెందిన మంగ వెంకటరాజు అనారోగ్యానికి గురైన విషయం ఎమ్మెల్యే గారి దృష్టికి రావడంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ 1,20,483 /- ల ఆర్థిక సహాయం అందేలా కృషిచేసి మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆ చెక్కును ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అందజేశారు.
కార్యక్రమంలో కురుపాం మండల పార్టీ అధ్యక్షులు కలిశెట్టి కొండయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, మాజీ ఎంపీపీ రమణమూర్తి, రమేష్, యువరాజ్, అనంత్, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## గ్రామస్థాయి కమిటీల ద్వారా జీడి పిక్కలు కొనుగోలు

- ఐటీడిఏ పీఓ అశుతోష్ శ్రీవాస్తవ



**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, ఏప్రిల్ 8 :** గ్రామస్థాయి కమిటీల ద్వారా జీడి పిక్కలను కొనుగోలు చేయాలని పార్వతీపురం ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ ఆదేశించారు. మంగళవారం తన కార్యాలయంలో జీడి పిక్కలు కొనుగోళ్లపై సమీక్షా సమావేశాన్ని పీఓ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
జీడి పిక్కలను కొనుగోళ్లకు సంబంధించి ఎనిమిది మండలాల్లో 20 గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటుచేసి, వాటి ద్వారా కొనుగోళ్లను చేపట్టాలని తెలిపారు. ఇందుకు సంబంధించి ఈ నెల 9వ తేదీన సిబ్బందికి జీడి కొనుగోళ్ల యాప్ గురించి శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. అలాగే ఈ నెల 10, 11వ తేదీల్లో రస్తాకుంటుబాయిలో 8 మండలాల విలేజ్ లెవెల్ కమిటీ సభ్యులకు కృషి విజ్ఞాన కేంద్రం శిక్షణ ఇస్తారని అన్నారు. జీడి పిక్కలను కొనుగోలు చేసే సమయంలో నాణ్యమైన జీడిని మాత్రమే కొనుగోలు చేయాలని పిఓ ఆదేశించారు. ఈ
సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ సుధారాణి, వెలుగు ఏపీడి వై. సత్యం నాయుడు,ఐటీడిఏ ఏపీఓ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

## హుకుంపేటలో ప్రారంభం అయిన.మెగా క్రికెట్ పోటీలు..

- క్రికెట్ పోటీలను ప్రారంభించిన వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షు బత్తిరి రవి ప్రసాద్





**హుకుంపేట పెన్ పవర్ ఏప్రిల్ 8.** హుకుంపేటలో వెలసిన శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవం. నేపథ్యంలో మెగా క్రికెట్ పోటీలను. ఉత్సవ కమిటీనిర్వహణ. ఏర్పాటు చేసింది. ఈ క్రికెట్ పోటీలను మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా ఉపాధ్యక్షులు.బత్తిరి రవిప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారని.అమ్మవారి సేవలో పాల్గొనే భాగ్యాన్ని ప్రజలు తనకిచ్చినంతగాను అటు అమ్మవారికి ఇటు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఆ అమ్మవారి చల్లని దీవెనలు ఆదివాసి ప్రజలు అందరి పైన ఉండాలని ఈ సందర్భంగా రవి ప్రసాద్ ఆకాంక్షించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని ఆయన అన్నారు. ఈ క్రీడా పోటీల్లో విజయం సాధించిన వారికి మంచి. బహుమతులు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హుకుంపేట మండల అధ్యక్షులు పాంగి బొంజు బాబు (అనిల్ కుమార్) అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో.సర్పంచ్. సమిడి వెంకట పూర్ణిమ.హుకుంపేట ఎంపీటీసీ. కొమ్మ రమా కుమారి.మాజీ జెడ్పిటిసి.కొర్ర కాసులమ్మ.ఉప సర్పంచ్.కోడి దాసు గోవింద్.పిసా ఉపాధ్యక్షులు.మజ్జి రామకృష్ణ .రిటైర్డ్ టీచర్.పాంగి గణేష్.క్రికెట్ టోర్నీ అధ్యక్షులు.శోభ సాయి. లక్ష్మణ్. పలు క్రికెట్ టీములు. తదితర. సభ్యులు పాల్గొన్నారు.

## మండుతున్న ఎండలు ప్రజలు తగుజాగ్రత్తలు తీసుకోవాలి.

డాక్టర్ జ్యోతి.




**వంగర పెన్ పవర్ఏప్రియల్ 8:** ఎండలు వల్ల ప్రజలు వడదెబ్బకు గుర య్యే ప్రమాదము ఉందనివంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రండాక్టర్ సిరికి జ్యోతి వెల్లడించారు..సూర్యుడు తన విశ్వరూపం చూపిస్తున్నాడని మధ్యాహ్నం వేళల్లో బయటకు వెళ్తే నిప్పుతో చేలగాటం ఆడినట్లేనని ఆమె వివరించారు.
వేడి వాతావరణంలో వడదెబ్బకు దొరక్కుండా ఉండడానికి, తగినంత నీరు త్రాగాలి, అన్నారు మధ్యాహ్న వేళలో బయటకు వెళ్లడం నివారించాలనికోరారు. అతిగా వేడి వల్ల వడ దెబ్బకు గురయ్యే ప్రమాదముందని,వడ దెబ్బకు గురికాకుండా
ఉండేలా జాగ్రత్తలను తీసుకోవాలనిఆమె వివరిం చారు.ద్రవ పదార్థాలు ద్రవాలు ఎక్కువగా తీసుకోవాలనిడాక్టర్ జ్యోతి పేర్కొన్నారు. వేడి వాతావరణంలో, శరీరానికి తగినంత నీరు అందడం చాలాముఖ్యం అందువల్ల అతిగా నీటిని తాగడం చాలా మంచిదని అమేన్నారు నీరు, పండ్ల రసాలు, కొబ్బరి నీరు, మజ్జిగ వంటి ద్రవాలను ఎక్కువగా త్రాగాలనీ ప్రజలనుకోరారు. మధ్యాహ్న వేళలో బయటకు వెళ్లడంనివారించాలని మధ్యాహ్న వేళలో ఎండ చాలా ఎక్కువగా ఉంటుంది, కాబట్టి ఆ సమయంలో బయటకు వెళ్లడం నివారించకపోతే వడ దెబ్బకు గురికావలసి
వస్తుందన్నారువడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవలనికోరారు. వడదెబ్బ లక్షణాలు (తలనొప్పి, మైకము, తల తిరగడం, వికారం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది) కనిపిస్తే వెంటనే వైద్య సహాయం
తీసుకోకపోతేఇబ్బందులు తప్పవన్నారు. ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉండడం వల్ల మండే ఎండల నుండి జాగ్రత్తగా
ఉండా లన్నారు.బయటికి వెళ్లేటప్పుడు తలకి టోపీ లేదా ఇతర రక్షణలు ధరించంచాలని ఎండలో ఎక్కువసేపు ఉండ వద్దన్నారు.

## తప్పులు సవరించు ప్రభుత్వం తప్ప, తప్పులు చేసే ప్రభుత్వం కాదు చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు.



**చోడవరం పెన్ పవర్ న్యూస్ ఏప్రిల్ 8:**
కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అభివృద్ధి, సమతుల్యత పాటిస్తూ పెద్దలు సీఎం చంద్రబాబు గారు, లోకేష్ గారు,బీజేపీ పురందేశ్వరి గారు, జనసేన పవన్ కళ్యాణ్ గారు, గడిచిన ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా వారు తప్పులను మా బుజాల పైన వేసుకొని రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారు అన్నారు.
గత ప్రభుత్వం లో చేయని పనులు మేము చేస్తున్నాం అని, బిమునిపట్నం నుంచి నర్సీపట్నం బి ఎన్ రోడ్ కు 78 కోట్లతో పనులు ప్రారంభించం అని మేడవాడ దగ్గర శంకుస్థాపన చేసి, రోలుగుంట మండలం నిండుగుండ దగ్గర నుంచి వడ్డది వరకు రోడ్ పూర్తి చేసాం అన్నారు.రోలుగుంట కేజిబివీకి 1 కోటి 64 లక్షల 6 వేల రూపాయలు మంజూరు చేసాం అన్నారు.రావికమతం కేజీబీవికి 1 కోటి 64 లక్షల 5 వేల రూపాయలు, బుచ్చియ్య పేట కెజిబివికి 1 కోటి 64 లక్షల 13 వేల రూపాయలు ఇచ్చాం అని మొత్తమ్ మీద 4 కోట్ల 90 లక్షల అందిచం అన్నారు.గతం లో ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు తహసీల్దార్ కార్యాలయం కట్టాం అని వాటిని పట్టించుకుని నాధుడు లేకపోయారు అని వాటికీ 1 కోటి 64 లక్షల రూపాయలు శంకషన్ చేసాం అని తొరలో తహసీల్దార్ కార్యాలయం ఒక ఫ్లోర్ లో రిజిస్టర్ ఆఫీస్ ఒక ఫ్లోర్ లో ఓపెన్ చేస్తాము అన్నారు. పంచాయితీ ప్రెసిడెంట్ నుంచి మూడు సార్లు ఎమ్మెల్యే గా ప్రజల ద్వారా గెలిచాం తప్ప అడ్డదారిలో నామినేటెడ్ పోస్టులు వేసుకోలేదు అని అంత అవసరం లేదు అన్నారు
అలాగే వడ్డాది, నాయుడు పాలెం లో కెజిబివిలకు శంకుస్థాపన చేసాము అని, కార్పొరేషన్ లోన్స్ బీసీ, ఒసి, ఎస్సి లోన్స్ ఇంటర్వ్యూ లో నిర్వహించం అని. గత ప్రభుత్వం ల పెలష్ లు కట్టటం లేదు అని ప్రజలకు పనికొచ్చివే చేస్తున్నాం అని వడ్డాది, చోడవరం రోడ్ తోరలో ఎంపీ గారి చొరవ తో పూర్తి చేస్తాం, సీఎం గారు ఎర్పాటు చేసిన అసైన్ మెంట్ కమిటీ ద్వారా ఇల్లు స్థలాలు లేని వారికీ ఇల్లు జగవా ఇవ్వటానికి , సొంత భూమి లో ఉండి పెట్టా లేని వారికీ పట్టాలు రి సర్వే ద్వారా సవరణ ద్వారా ఎవరి భూమి వారికీ ఇప్పించటానికి సన్నద్ధం గా ఉన్నాం అన్నారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర రైతుఉపాధ్యక్షులు మల్లునాయుడు గారి తదితరులు పాల్గున్నారు.

## మండలాల ప్రత్యేక అధికారులు వీరే



**కురుపాం /పార్వతీపురం,పెన్ పవర్, ఏప్రిల్ 8 :** నియోజక వర్గాలకు, మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మండల ప్రత్యేక అధికారులు ప్రతి శుక్రవారం మండలాల్లో పర్యటిస్తారని ఆయన చెప్పారు. మండలం అభివృద్ధి పర్యవేక్షణ చేస్తారని ఆయన అన్నారు. అన్ని శాఖల ఆధ్వర్యంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను తనిఖీ చేయాలని ఆయన ఆదేశించారు.
నియోజక వర్గాల ప్రత్యేక అధికారులు
పార్వతీపురం నియోజక వర్గానికి పార్వతీపురం సబ్ కలెక్టర్ అశు తోష్ శ్రీవాస్తవ,
పాలకొండకు పాలకొండ సబ్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి,
కురుపాంకు కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ డా. పి ధర్మచంద్రా రెడ్డి,
సాలూరు కు జిల్లా నీటి యాజమాన్య సంస్థ కె రామచంద్ర రావు ,
మండలాల వారీగా ప్రత్యేక అధికారులు
పాచిపెంట మండలానికి జిల్లా సూక్ష్మ సాగునీటి అధికారి వి రాధాకృష్ణ, బలిజిపేట కు జిల్లా వ్యవసాయ అధికారి కె రాబర్ట్ పాల్, గరుగుబిల్లికి జిల్లా గ్రామీణ నీటి సరఫరా అధికారి ఓ ప్రభాకర రావు, మక్కువ కు జిల్లా ఉద్యాన శాఖ అధికారి బి శ్యామల, పార్వతీపురం కు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరక్టర్ ఎం సుధారాణి, కొమరాడ కు జిల్లా భూగర్భ జలాల అధికారి ఏ రాజశేఖర రెడ్డి, సీతానగరం కు పౌర సరఫరా సంస్థ జిల్లా మేనేజర్ ఐ రాజేశ్వరి, సాలూరు కు జిసిసి డివిజనల్ మేనేజర్ వి మహేంద్ర కుమార్, పాలకొండ కు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.ఎస్ మన్మథరావు, వీరఘట్టం కు జిల్లా ప్రణాళిక అధికారి పి వీర రాజు, గుమ్మలక్ష్మీపురం కు జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి డా.టి కనకదుర్గ, కురుపాం కు సమగ్ర శిక్ష ఏపిసి ఆర్ తేజేశ్వర రావు, సీతంపేట కు పాలకొండ డివిజనల్ అభివృద్ధి అధికారి వి వి గోపాల కృష్ణ, భామిని కు డిఆర్ డి ఎ ఏపిడి వై సత్యం నాయుడు, జియ్యమ్మవలస కు జిల్లా పంచాయతీ అధికారి టి కొండల రావు, మున్సిపాలిటీ లకు సాలూరు మున్సిపాలిటీ కి జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డి మంజుల వీణ, పార్వతీపురం మున్సిపాలిటీ కి ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఏ మురళీధర్, పాలకొండ మున్సిపాలిటీ కి సీతంపేట ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జి చినబాబు.

## చెలవేంద్రం ద్వారా మజ్జిగ మంచినేరు పంపిణి.

**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 8:** రాయపురాజు పేట సర్పెంచ్ బొడ్డేడా రాముదాయుడు కుమారుడు బొడ్డెడ వెంకట సాయి గణేష్ శశిధర్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ ఉపాధి హామీ పథకం చెరువు పని చేస్తున్న కూలీలకు మజ్జిగ, బిస్కెట్స్,కేకు,స్వీట్ వారు పని చేస్తున్న స్థలం దగ్గరకు వేళ్ళు వాళ్లకు అందించి వాళ్ల సమక్షంలో బర్త్ డే కేకు కటింగ్ చేయడం జరిగింది చేసి వారికి పంపిణీ చేయడం జరిగింది వారు ఎంతో కష్టపడి పనిచేస్తున్న వారికి చల్లని మజ్జిగ ఇవ్వడం అనేది చాలా సంతోషంగా అనిపించిందిఅని అలాగే గ్రామ పంచాయతీ నుంచి శ్రీ భూలోకమత గుడి దగ్గర చలివేంద్రం ఏర్పాటు చేసారు ఫస్ట్ రోజు మజ్జిగ మరియు వాటర్ అందుబాటులో ఉంచి ఈ వేసవి కాలం అన్ని రోజులు చల్లని నీళ్ల మంచినీరు సప్లై చేయబడుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు, టీడీపీ



మండల పార్టీ ప్రెసిడెంట్ రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడా. నాగ గంగాధర్,ఎక్స్ జడ్పిటిసి కనిశెట్టిమచ్చ రాజు, ఉపసర్పంచ్ రామ్మూర్తి పాల్గొన్నారు

## దామనాపల్లిలో చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 8:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనాపల్లి పంచాయతీ కేంద్రంలో స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వడదెబ్బ తగలకుండా ఎప్పటికప్పుడు అధికంగా నీరు, కొబ్బరి నీళ్లు వంటివి తాగాలని సూచించారు. ఎండలో నడిచేటప్పుడు గొడుగులను వాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శివ నాగలక్ష్మి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ యుగంధర్, మహిళా పోలీసు భారతి తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడ పై అవగాహన ర్యాలీ..






**కురుపాం, పెన్ పవర్, ఏప్రిల్-8,** కురుపాం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి కె. విజయ గౌరీ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కారక్రమాలను తేదీ ఏప్రిల్ 8వ నుంచి 22 వరకు ప్రతీ అంగన్వాడి కేంద్రాలలో అధికారులు సమన్వయం తో ప్రజల భాగస్వామ్యం తో నిర్వహించాలని మంగళవారం సూచించారు..
విద్య ఆరోగ్యం పౌష్టికాహరం యొక్క ప్రాధాన్యత పిల్లలు యొక్క గ్రోత్స్ 1000 రోజులు సంరక్షణ బిడ్డకు తల్లిపాలు ఆవశ్యకత వక్తిగత పరిశుభ్రత తదితర అంశాలు పైన కార్యకర్తలు వారి యొక్క అంగన్వాడి కేంద్రాల్లో పోషణ పక్వాడ కార్య క్రమాలు గురించి లబ్ధిదారులకు, ప్రజలకు అవగాహన చేసి అమలు చేసే విధంగా పిల్లలు యొక్క పోషణ మరియు సమగ్ర అభివృద్ధి కి కృషి చేయాలని సూచించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ భవాని,జానకి , గౌరి, శ్రావణి, విజయగౌరి, భాగ్యలక్ష్మి చక్రధర్ మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..

మినీ గోకుల ప్రారంభ కార్యక్రమంలో పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర..





**కురుపాం/పార్వతీపురం, పెన్ పవర్, ఏప్రిల్-8.** రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర అన్నారు. మంగళవారం సీతానగరం మండలం తామరఖండి గ్రామం లో పల్లె పండుగలో భాగంగా మినీ గోకులాన్ని ఎమ్మెల్యే విజయచంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ అభివృద్ధి చెందిన నాడే అసలైన అభివృద్ధి అని అందుకోసం ప్రభుత్వం గోకులాలు పేరుతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందిన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను రైతులు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఆశయం నెరవేర్చేందుకు కృషి చేయాలన్నారు. గత ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధికి మొండి చేయి చూపించిందిని ఎమ్మెల్యే ఆన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని వర్గాల వారి అభివృద్ధి కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రౌతు వేణుగోపాల్ నాయుడు, పెంట సత్యం, డోకల సీతమ్మ, డోకల తిరుపతిరావు, వెంకట్ నాయుడు , తెంటు వెంకటప్పల నాయుడు, గునుపూరు అన్నం నాయుడు ,గ్రామ పెద్దలు సోమిరెడ్డి రమేష్, హేమల శ్రీరాములు,కర్రి శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు

# 112 కేజీల గంజాయి పట్టుకున్న దువ్వాడ పోలీసులు

# ముగ్గురు అరెస్ట్ ,నిందితుల్లో మైనర్ బాలిక

**గాజువాక :పెన్ పవర్ ,ఏప్రిల్ 08:**

పారిశ్రామిక ప్రాంతం లో దువ్వాడ పోలీసులు, సిటీ టాస్క్ ఫోర్స్ సహాయంతో, 112 కేజీల గంజాయిని ఆటో-రిక్షా మరియు మోటారుసైకిల్ లో తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులతో పాటు ఒక మైనర్ బాలికను అరెస్ట్ చేశారు.

విలేకరుల సమావేశంలో పోలీస్ లు తెలిపిన వివరాలు ప్రకారం ఏప్రిల్ 07 , 2025, ఉదయం 9:30 గంటల సమయంలో, అగనంపుడి పాత టోల్ ప్లాజా వద్ద గంజాయి తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న తరువాత చేపట్టబడింది. పోలీస్ బృందం హైవే 16 పై వాహన తనిఖీ కోసం చెక్‌పాయింట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆటో-రిక్షా మరియు పుల్సర్ మోటారుసైకిల్ వస్తున్నప్పుడు, వాటి మీద ఉన్న వ్యక్తులు పోలీసులను చూసి వెనక్కి తిరగటానికి ప్రయత్నించారు. అయితే, దువ్వాడ పోలీసులు వెంటనే వాహనాలను నిలిపివేసి, ఆటోలో ఉన్న 4 పెద్ద గోని సంచులలో 50 పాకెట్ల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అలాగే, పుల్సర్ మోటారుసైకిల్ మరియు రెండు మొబైల్ ఫోన్లు కూడా పట్టుబడ్డాయని .

కిముడు హనుమాన్ ఏ హోల్మాన్, 19 ఏళ్ల, ఎస్ టి భగత వర్గం, మండీబ గ్రామం, జి . మాడుగుల మండలం, ఏ ఎస్ ఆర్ జిల్లా.

బుసరి పాల్ దినకర్, 23 ఏళ్ల, అదే ప్రాంతానికి చెందినవాడని

ఒక మైనర్ బాలిక, గుర్తింపు రక్షణ కోసం జ్యుడీషియల్ ప్రక్రియ ప్రకారం పేరు వెల్లడించబడలేదని తెలిపారు. నిందితులను అదుపు లోకి తీసుకున్నామని . విచారణ లో నిందితులు గంజాయిని గం. మాడుగులలోని అఖిల్ అనే వ్యక్తి వద్ద నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి, విశాఖపట్నంకు తరలించేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారని

దువ్వాడ పోలీసులు ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించామని ,మైనర్ బాలికను జువెనైల్ హోమ్ కు తరలించామని గంజాయి సరఫరా చేయడంపై మరిన్ని వివరాలు తెలుసుకునేందుకు పోలీసులు విచారణ కొనసాగిస్తున్నామని తెలిపారు.



## పవన్ సారు ఈ ప్రాంతాన్ని కుడా పట్టించుకోండి

● జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కారే శ్రీనివాస్



గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 8:అల్లూరి సీతారామరాజు జిల్లాలో చారిత్రక ప్రాధాన్యత కలిగివుండి ఒక దశాబ్దకాలం వరకు నియోజకవర్గ కేంద్రం గా ఉన్న చింతపల్లి ప్రాంతం ( చింతపల్లి, గూడెం కొత్తవీధి మరియు కొయ్యూరు మండలాలు ) జిల్లా అధికారులు,ఎన్నికైన ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధిలో వెనుకబడిపోతోందని అల్లూరి సీతారామరాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కారే శ్రీనువాసు ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో ఉన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని చింతపల్లి,గూడెం కొత్తవీధి, కొయ్యూరు,వై.రామవరం మండలాల అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. 1962లో చింతపల్లి నియోజకవర్గం ఏర్పడింది. ఇప్పుడు జిల్లా కేంద్రంగా ఉన్న పాడేరు, అరకు ప్రాంతాలు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న పాడేరు రెవిన్యూ డివిజన్, ఐటీడీఏ కేంద్రం తర్వాత అల్లూరి సీతా రామరాజు జిల్లా కేంద్రంగా, అరకు వ్యాలీ ప్రముఖ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్నాయి.ఇక చింతపల్లి ప్రాంతం ఉన్న అసెంబ్లీ నియోజకవర్గం డీలిమిటేషన్ లో 2009లో రద్దు అయి,అధికారులు, పాలకుల నిర్లక్ష్యం కారణంగా మౌలిక సదుపాయాలైన రోడ్లు, తాగునీరు,విద్య,వైద్య సౌకర్యాలు కొరవడి అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా తయారైంది. ఈ ప్రాంతంలో జల విద్యుత్ కేంద్రాలు అప్పర్ సీలేరు. లోయర్ సీలేరు. మోతుగూడెం వంటి విద్యుత్ కేంద్రాలు ఉన్నాయి.ఈ జల విద్యుత్తును మైదాన ప్రాంతాలకు తీసుకు వెళ్తున్నారు కానీ ఈ ప్రాంత అభివృద్ధి విషయంలో మాత్రం చొరవ చూపడం లేదని అన్నారు.దశాబ్ద కాలంగా అధికారులు నిర్లక్ష్యం కారణంగా పూర్తిగా పాడయిపోయిన గూడెం కొత్తవీధి మండలం ఆర్వీ నగర్ నుంచి -పాలగడ్డ వరకు. సీలేరు మీదుగా వెళ్ళే అంతర్ రాష్ట్ర రహదారి పరిశీలిస్తే ఈ ప్రాంత ప్రజల దుస్థితి మీకు అర్థం అవుతుందని అన్నారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ అంశాలన్నింటిని గమనించి ఈ ప్రాంతం అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయాలి. ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయినటువంటి ఐటీడీఏ ను చింతపల్లిలో ఏర్పాటు చెయ్యాలి. మహిళా డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, వ్యవసాయ విద్య కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల, హార్టికల్చర్ కళాశాల ఏర్పాటు చెయ్యాలి. ఈ ప్రాంతంలో మౌళిక సదుపాయాలు కల్పన కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలి. పర్యాటక ప్రదేశాలు ఈ ప్రాంతంలో ఎన్నో ఉన్నప్పటికీ అవి అభివృద్ధికి నోచుకోలేదు. పర్యాటకులు ఉండడానికి ఈ ప్రాంతంలో ప్రభుత్వ గెస్ట్ హౌస్ లే లేని పరిస్థితి ఉందని అన్నారు.

## గోదావరి డెల్టాకు నీటి విడుదల నిలిపివేత

సీలేరు చీఫ్ ఇంజనీరు వాసుదేవరావు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 8:** గోదావరి డెల్టా లోని రబీ పంటలకు సీలేరు నుంచి నీటి విడుదల నిలిపివేస్తున్నట్లు చీఫ్ ఇంజనీరు వాసుదేవరావు తెలిపారు. గత ఫిబ్రవరి 10 నుంచి గోదావరి డెల్టాకు డొంకరాయి జలాశయం నుంచి నేరుగా జనరేషన్ లేకుండా నీరు విడుదల చేశామని ఇందులో భాగంగా ఇరిగేషన్ అధికారుల సూచనల మేరకు మంగళవారం నుంచి నీటి విడుదల నిలిపివేశామని చీఫ్ ఇంజనీర్ తెలిపారు. ఇప్పటివరకు గోదావరి డెల్టాకు డొంకరాయి నుంచి 15 టిఎంసిల నీటిని విడుదల చేశామని తెలిపారు.ు

## ఎంవివి ఎండ్ ఎంకే పార్క్ పై చర్యలు తీసుకోండి

● వార్డ్ పర్యటనలో జోనల్ కమిషనర్ గారు తో రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్



**గాజువాక :పెన్ పవర్ ,ఏప్రిల్ 08**

పారిశ్రామిక ప్రాంతం గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో జోనల్ కామిషనర్ సింహాద్రి నాయుడు ,ఏ ఏం హెచ్ వో కిరణ్ కుమార్ తో రాష్ట్ర కార్యదర్శి 87వ వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం వార్డ్ పర్యటన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎంవివి అండ్ ఎంకె పార్క్ వారు నిర్మించిన సుమారు 2000 కుటుంబాలు వదిలే వ్యర్థలు నేరుగా ప్రధాన కాలువలో వదిలేయడం జోనల్ కామిషనర్ సింహాద్రి నాయుడు , దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని .దినివలన ప్రధాన కాలువ పరిసర రాలలో నివసిస్తున్నవారు దుర్వాసనతో చాలా ఇబంది పడుతున్నారు అన్నారు. తక్షణమేసంబంధిత ఎంవివి ఎండ్ ఎంకె పార్క్ వారిని జోనల్ కమిషనర్ హెచ్చరించడం జరిగింది. లేని పక్షాన ఔట్లెట్ ను ముసివేయడం జరుగుతుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, సీనియర్ నాయకులు దాలయ్య, పివియన్ మూర్తి, జాన్ రమేష్, కడుపుట్ల శ్రీను,రవి, రాము, శానిటరీ ఇన్స్పెక్టర్ అప్పారావు, సానిటరీ సచివాలయం సిబ్బంది నీలిమ, లలిత కుమారి, సంధ్య,భరతడు, రమణ మూర్తి, శ్రీను, సెంటర్ సిబ్బంది, వార్డ్ ప్రజలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సేవలో దూసుకుపోతున్న వైసిపి నేత అలమండ నారాయణరావు.








**పరవాడ(పెన్ పవర్) ఏప్రిల్ 8:** పిట్ట కొంచెం కూత గణం అనే సామెత అనకాపల్లి జిల్లా, పరవాడ మండలం, పెద ముషిడి వాడ పంచాయతీ పచ్చి గోరువానిపాలెం గ్రామానికి చెందిన అలమండ నారాయణ రావు విషయంలో అచ్చుగుద్దినట్టు సరిపోతుంది. వయసులో చిన్నవాడే అయినా ప్రజా సవలో మాత్రం పెద్ద మనసు చాటుకుంటున్నాడు. అందుకే ఆ గ్రామంలో చిన్న పిల్లలు నుండి వయసు మలిన వారు దాకా నారాయణరావును నరేష్ అనే ముద్దు పేరుతో పిలుచుకుంటారు.1500 జనాభా 650 ఓటర్లు ఉన్న గ్రామానికి ఏదో చేయాలని తపన, ఎంతో అభివృద్ధి చేయాలనే ఆశయమే నారాయణరావును భిన్నంగా నిలబెట్టింది. గ్రామ అభివృద్ధి కోసం రాజకీయాలకతీతంగా అందరి నాయకులతో కలివిడిగా ఉంటూ గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నాడు. గ్రామంలో ఏ చిన్న పండుగ జరిగినా గ్రామస్తులు అందరిని కలుపుకొని విజయవంతం చేయడం నారాయణ రావుకే చెల్లింది. నిరుపేదలకు, పేదలకు కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో తన సొంత నిధులు కేటాయించి తన వంతు సహాయ సహకారాలు అందించాడు. పేదలకు దుప్పట్లు, మహిళలకు చీరలు తన పుట్టినరోజు సందర్భంగా పంపిణీ చేయడం నారాయణరావు అలవాటుగా చేసుకున్నాడు. గ్రామంలో ప్రజలకు తమ్ముడు గా అన్నగా తలలో నాలికల ఉంటూ అందరివాడు అనిపించుకుంటున్నాడు.కనుకనే గతంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో తన మాతృమూర్తి అలమండ వెంకటలక్ష్మిని ఉప సర్పంచ్ గా గెలిపించుకుని శభాష్ అనిపించుకున్నాడు. అంతటితో ఆగకుండా గ్రామ అభివృద్ధి కోసం అప్పటి ఎమ్మెల్యే అదీప్ రాజు సంకల్ప యాత్రలో భాగంగా తాగునీటి బోరు వేయిస్తానని ఇచ్చిన మాటను అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ మాట నిలబెట్టుకునేలా ఒత్తిడి తీసుకువచ్చి తాగునీటి బోరు వేయించిన ఘనత నారాయణ రావుకే దక్కుతుంది. గ్రామంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తాను ఉన్నానంటూ భరోసా కల్పిస్తున్నాడు. చిన్న వయసులోనే అందరు మన్ననలు పొందుతున్న నారాయణరావు నేడు తన పుట్టినరోజు వేడుకలను గ్రామస్తుల సమక్షంలో జరుపుకుంటున్నారు. భవిష్యత్తులో మరింత పేరు తెచ్చుకొని తన గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజా సేవలో తరించాలని సగటు నారాయణరావు అభిమానులు నారాయణరావు పుట్టినరోజు సందర్భంగా కోరుకుంటున్నారు.

## సర్వసభ్య సమావేశంలో పలు అంశాలపై చర్చ.. జడ్పిటిసి






**సంతబొమ్మాలి, పెన్ పవర్, ఏప్రిల్ 8.**మంగళవారం శ్రీకాకుళంలో జరిగిన జెడ్పీ సర్వ సభ్య సమావేశంలో సంతబొమ్మాలి మండల జడ్పిటిసి పాల వసంత రెడ్డి పలు అంశాలను ప్రస్తావించారు.మూలపేట

పోర్టు నిర్మాణములో భాగంగా రెండు బ్రిడ్జిలు నిర్మాణం, మరియు తాత్కాలిక బ్రిడ్జి వలన వర్షాకాలంలో ఎగువ ప్రాంతం నుంచి వచ్చే వరద నీరు సక్రమంగా వెళ్లకపోవడంతో సుమారు పదివేల ఎకరాలకు ముంపు ప్రమాదం ఉందని, వాటిని సరిచేయాలని కోరారు. మండలంలో ఆక్వా రైతులకు అధికంగా కరెంట్ బిల్లులు వస్తున్నాయని, దీనివలన ఆక్వా రైతులపై బారం పడుతుందని,ఇప్పటికే ఆక్వా రైతులు నష్టాలు బాటలో ఉన్నారని, ఇప్పుడు యూనిట్ ధరతో సంబంధం లేకుండా వేల రూపాయలు అధిక విద్యుత్ బిల్లులతో మరింత నష్టపోయే ప్రమాదం ఉందని తక్షణమే రైతులను ఆదుకోవాలని కోరారు. అలానే నౌపడ ప్రాథమిక హాస్పిటల్లో రాత్రి వేళల్లో వైద్య సిబ్బంది లేకపోవడంతో అత్యవసర సమయంలో ప్రజలు వైద్యానికి ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలకు అందుబాటులో రాత్రి వేళల్లో వైద్య సిబ్బంది ఉంచాలని కోరారు. ఈ సమస్యలపై మంత్రి అచ్చేన్నాయుడు,జిల్లాపరిషత్ చైర్మన్ పిరియా విజయ తోపాటు అధికారులు సానుకూలంగా స్పందించారు.

ఆక్వా రైతులకు యూనిట్ కి రూ 1.50 పైసలు రాయితీ ఇవ్వనున్నట్లు దీనికి ఆక్వా రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మంత్రి సూచించారు.రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి మాత్రమే రాయితీలు వర్తిస్తాయని చెప్తు, మూలపేట పోర్ట్ వలన రైతులకు ఎటువంటి నష్టం జరగదు అని స్పష్టం చేశారు.

## ఉత్తమ సేవలకు గుర్తింపు




**వంగర పెన్ పవర్ఏప్రిల్ 8:**ప్రజలకు ఉత్తమ సేవలను అందిస్తున్న వారికి ఏప్పుడు గుర్తింపు ఉంటుందని వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్. సిహెచ్. జ్యోతి మరియు డాక్టర్. ఈశ్వరరావు అన్నారు. ఆశా డే సందర్భంగా మంగళవారంవంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ వర్కర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో విరు మాట్లాడుతూఇటీవల జిల్లా అందత్వ నివారణ సంస్థ విజయనగరం సౌజన్యంతో నిర్వహించిన నేత్ర శిబిరంలో అధికంగా కంటి ఆపరేషన్లు చేయించిన వి.వి.ఆర్. పేట ఆశా వర్కర్ ఆర్. సత్యవతినీ ప్రభావతి జాగృతి ట్రస్ట్ వ్యవస్థాపకుడు, సామాజిక కార్యకర్త రొటేరియన్ ఎస్. వసంతరావు ఆధ్వర్యంలో వైద్యాధికారులు దుస్సాలువా, మెడల్, సర్టిఫికెట్ తో,సన్మానించారు. డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి తమ లక్ష్యాలను సాధించి ఆరోగ్య కేంద్రంనకు మంచి పేరు తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరసాడ పీహెచ్సీ డాక్టర్ ఈశ్వరరావు, క్షేత్ర పర్యవేక్షకులు, ఆశా వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## రేగిడి పాఠశాలలో పరిణామాల పై సమగ్ర విచారణ జరపాలి..



**కురుపాం, పెన్ పవర్,ఏప్రిల్ -8,**గుమ్మ లక్ష్మి పురం మండలం, రేగిడి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో వైద్యం పేరిట పురుష ఉపాధ్యాయులుగిరిజన బాలికలను బయటకు, ప్రైవేట్ ఆసుపత్రి కీ,ఆర్ ఎం పి డాక్టర్స్ వద్దకు తీసుకుని వెళ్లారన్నా ఆరోపణల పై సమగ్ర విచారణ జరిపించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాడంగి సాయిబాబు, పాలక రంజిత్ కుమార్ లు డిమాండ్ చేసారు.

ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసారు.

బాలికల పాఠశాలల్లో పురుష ఉపాధ్యాయులను నియమించడమే అనేక సమస్యలకు కారణం అని వివరించారు.

రేగిడి బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో

మహిళా ఉపాధ్యాయులు, మహిళా డెప్యూటీ మెట్రీన్ ఉండగా పురుష ఉపాధ్యాయులు బాలికలను వైద్యం పేరిట బయటకు ఎందుకు తీసుకెళ్లారని వారు ప్రశ్నించారు.

అసలు ప్రైవేట్ ఆసుపత్రికి?ఆర్ ఎం పి డాక్టర్స్ వద్దకు ఎందుకు తీసుకెళ్లారు??

అనే కోణంలో విచారణ చేయాలని డిమాండ్ చేసారు.

మహిళా అధికారులు విచారణ చేయాలని డిమాండ్ చేసారు.

విచారణ సమయంలో పురుష ఉపాధ్యాయులు పాఠశాలలో లేకుండా విచారణ జరపాలని అప్పుడే పాఠశాలలో ఎం జరిగిందో వాస్తవాలు వెలుగు లోకి వస్తాయని అన్నారు.

గిరిజన బాలికల ను వైద్యం పేరిట బయటకు తీసుకెళ్లే టప్పుడు తల్లి, తండ్రులకు సమాచారం ఇచ్చారా లేదా? అనే కోణంలో కూడా విచారణ జరపాలని అన్నారు.

ఈ విషయం ఇప్పటికే కొంతమంది పాత్రికేయులు

గిరిజన సంక్షేమ డి డి దృష్టికి తీసుకుని వెళ్లారని మాకు తెలిసిందని వివరించారు.

# డి ఎల్ ఓ రాష్ట్ర, జిల్లా నూతన కమిటీ ఎన్నిక

- రాష్ట్ర కమిటీ కోఆర్డినేటర్ గా వనుగు శేషాద్రి, రాష్ట్రకార్యదర్శిగా సిరగం బాలకృష్ణ ఏకగ్రీవంగా నియామకం.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 08.** అల్లూరి జిల్లా, పాడేరు లో దండకారణ్య ఉద్యోగ సమితి రాష్ట్ర అధ్యక్షులు కోడా ఆనంద్ రావు అధ్యక్షతన ఈనెల 5వ తేదీన శ్రీ మోదకొండమ్మ అమ్మవారి కళ్యాణ మండపంలో డీ. ఎల్. ఓ రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో దండకారణ్య విమోచన సమితి రాష్ట్ర, జిల్లా నూతన బాడీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో రాష్ట్ర కో ఆర్డినేటర్ గా వనుగు శేషాద్రి, రాష్ట్ర కార్యదర్శి గా సిరగం బాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. దీనిలో భాగంగా మంగళవారం ముంచంగిపుట్టు మండల కేంద్రంలో విలేకరుల సమావేశాన్ని డిఎల్ ఓ నాయకులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దండకారణ్య సిద్ధాంతాలకు లోబడి, విధివిధానాలను, కర్తవ్యాలను ముందుకు కొనసాగిస్తామని తెలిపారు. స్వయం పాలనా రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాటం చేస్తామని, సంఘ నీయమ నిబందనలకు కట్టుబడి ఆశయం కోసం పని చేస్తామన్నారు. రాష్ట్ర కోఆర్డినేటర్ గా, కార్యదర్శిగా తమను ఎన్నుకున్నందుకు కేంద్ర కమిటీకి ధన్యవాదాలు తెలియజేశారు.

# పెంచిన గ్యాస్ ధరలు వెంటనే రద్దు చేయాలి

- కట్టెల పొయ్యిలో వంట చేస్తూ ఖాళీ గ్యాస్ బండతో సిపిఎం నిరసన..



**అరకులోయ పెన్ పవర్ 8:** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని సిపిఎం పార్టీ బొండం పంచాయతీ కొత్తవలస శాఖ ఆధ్వర్యంలో కట్టెల పొయ్యిలో వంట చేస్తూ ఖాళీ గ్యాస్ బండతో నిరసన. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గత్తుం బుజ్జి బాబు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజలపై బాదుడు కార్యక్రమం ప్రారంభించిందన్నారు. ఎప్పుడు లేని విధంగా ఒకేసారి రూ.50 గ్యాస్ ధర పెంచి ప్రజల నడ్డివిరిచిందన్నారు. పుండు మీద కారం చల్లిన చందంగా ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్స్ బిగించి ట్రూ అఫ్, సర్దుబాటు, చార్జీల పేరుతో ప్రజాలపై విధ్యుత్ భారలు పెంచి నడ్డి విరుస్తూంటే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచడం దుర్మార్గం. పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు లక్షల కోట్లు రూపాయలు మాఫీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉచిత గ్యాస్ పథకం పైన కూడా భారం పడుతుంది. కాబట్టి పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలి డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి. లేకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె. అప్పన్న టి జోషి మహిళా సంఘం నాయకులు జి శాంతి ప్రియ జి. నీలమ్మ టి సుందరమ్మ జి.పార్వతి జి. దేవి రేవతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పచ్చిమేశ్వరి అమ్మవారిని దర్శించిన అట్టాడ..



**సంత బొమ్మాళి, పెన్ పవర్, ఏప్రిల్ 8.** ఒరిస్సా రాష్ట్రం, గంజాం జిల్లా జయంతిపురం గ్రామంలో అతి పురాతన కాలం నాటి, 500 సంవత్సరాల చరిత్ర గల ఆనాటి రాజుల పరిపాలనలో వెలసి ఉన్న శ్రీ పచ్చిమేశ్వరి అమ్మవారిని మండల మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అట్టాడ రాంప్రసాద్ దర్శించుకున్నారు. ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు గత తొమ్మిది రోజులుగా, జయంతిపురం గ్రామంలో అంగరంగ వైభవంగా, హిందూ ఆచార సంప్రదాయాలు నడుమ అట్టహాసంగా నిర్వహించారు. ఈ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కమిటీ ఆహ్వానం మేరకు శ్రీ పచ్చిమేశ్వరి దేవాలయం ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసిన ఆట్టాడ రాంప్రసాద్ కు జయంతిపురం సర్పంచ్ మరియు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మందిరంలో మండపం వద్ద దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మర్రిపాడు గ్రామ పంచాయతీ యువకులు పాల్గొన్నారు.

# మేడురు గ్రామంలో ఇటుకల పండుగ

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 9 :-** అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజనులు ఉగాది దాటిన వెంటనే వచ్చే పండుగ ఇటుకుల పండుగ ఈ పండుగ అత్యంత వైభవంగా గిరిజనులు జరుపుకుంటారు గ్రామస్తులు పిలుపుమేరకు జనసేన నాయకులు బుజ్జి బాబు మేడూరు గ్రామం పర్యటించారు బుజ్జి బాబు మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి పంచాయతి రాజ్ శాఖ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ గారు గిరిజన ప్రాంత పల్లె ప్రగతి ప్రజలను అభివృద్ధి పదం వైపు నడిపించటానికి ఎన్నో విధాలుగా కృషి చేస్తున్నారని అన్నారు త్వరలో మీ గ్రామ సమస్యలని ప్రభుత్వ దృష్టికి పై అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యే విధంగా కృషీ చేస్తున్నాని అన్నారు ఎవరికీ ఏ సమస్య వచ్చిన మా దృష్టికి తీసుకురావాలని ఎప్పుడు మీకు అందుబాటు ఉంటామని అన్నారు ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ మండల కో ఆర్డినేటర్ వంతల రాజు బాబు, గూడెం మండల నాయకులు పాంగి చంటి బాబు, వంతల సందేశ్, పాంగి రామ్, వైస్ ప్రెసిడెంట్ సిందేరి మల్లేశ్వరరావు,శ్రీను,భీమన్న,మోహన్,ఆ గ్రామస్తులు వంతల సూరి బాబు, వైస్ ప్రెసిడెంట్ వంతల ప్రసాద్,రాజన్న,గ్రామస్తులు పాల్గొన్నారు







# ప్రభుత్వం పర్మినెంట్ పట్టా మంజూరు చేయాల ని డిమాండ్

**ఇళ్ళ పట్టాలు, పట్టా రిజిస్ట్రేషన్లు కై సి.పి ఎం ధర్నా**




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం ఏప్రిల్ 8 :** పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్ళకు పట్టాలు మం జూరుకై రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ 30 విడుదల చేసింది. ఈ జిఓ ప్రకారం రెవిన్యూ అధికారులు పట్టాలు మంజూరు చేయాలని, 2015, 2017 సంవత్సరంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 296, 388 జిఓల ప్రకారం పేదలకు ఇచ్చిన పట్టాలను రిజిస్ట్రేషన్ చేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, మాజీ కార్పొరేటర్ బొట్టా ఈశ్వరమ్మలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.మద్దిలపాలెం, కంచరపాలెం జోన్ కమిటీల సంయుక్త ఆధ్వ ర్యంలో మంగళవారం సీతమ్మధార తహశీల్ధార్ కార్యాలయం వద్ద కొత్త పట్టాలు, గతంలో ఇచ్చి న పట్టాలకు రిజిస్ట్రేషన్‌కోసం దర్నా చేపట్టింది. ఈ ధర్నాలో కుమార్, ఈశ్వరమ్మలు పాల్గొని మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ప్రభు త్వభూముల్లోనూ, పోరంబోకు స్థలాల్లోనూ, కొం డవాలు, మురికివాడల ప్రాంతాల్లోనూ, రైల్వే, పోర్టు వంటి ప్రభుత్వరంగ సంస్థల స్థలాల్లో పాకలు, రేకులు షెడ్ వేసుకొని జీవిస్తున్నావారికి ప్రభుత్వం పర్మినెంట్ పట్టా మంజూరు చేయాల ని డిమాండ్ చేసారు. వివాదస్పద స్థలాల్లో ఉన్న వారికి ప్రభుత్వమే పరిష్కారం చూపి వారికి పట్టాలు మంజూరు చేయాలన్నారు. ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబాలకు కనీస హక్కులైన తలదాచుకోవడానికి ఇళ్ళు, కట్టుకోడానికి బట్ట, తినడానికి తిండి, చేతినిండా పని, మంచినీళ్ళు, విద్యుత్, రోడ్లు వంటి కనీస సదుపాయాలు ప్రభుత్వమే కల్పించాలని అన్నారు. నేడు ప్రభు త్వం ఇళ్ళు, ఇళ్ళపట్టాలు ఇస్తున్నామని ఆర్భా టం, జివోలు తప్ప వాటిని పేదవాడికి అమలు చేయడంలేదని విమర్శించారు. ప్రభుత్వాలు మారిన ప్రతిసారి ఇంటికి పట్టాలు పెట్టుకోవాలని చెప్పడం సరైందికాదని ఇచ్చిన పట్టాకు రిజిస్ట్రేష న్ చేసినట్లైతే ఈ సమస్య ఉండదన్నారు. పేద ల ఓట్లు కోసం పాత ప్రభుత్వం ఇచ్చిన ఆపేయ డం, కొత్తగా వచ్చిన మా ప్రభుత్వం ఇస్తామని చెప్పే విధానం మానుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభు త్వం 2015 ఆగష్టు నెలలో జిఓ నెం 296 ప్రకా రం కొంతమంది పట్టాలు జారీచేసింది. తరువాత 2017 సెప్టెంబరులో 100 చ.గ.లు లోపు ఉన్న వారికి ఉచిత పట్టా, 100 చ.గ.దాటేవారికి మా ర్కెట్ వాల్యూ పట్టాలు మంజూరు చేస్తామని చెప్పి కొద్దిమందికి పట్టాలు ఇచ్చి చేతులు దులు పుకుంది. వైసిపి ప్రభుత్వంలో రిజిస్ట్రేషన్లు అ యిపోతున్నాయని ప్రజల్ని నమ్మించి మోసగిం చడంతో వైసిపిని ఓడిరచి నేడు టిడిపి కూటమి పట్టంకట్టారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని కోరారు. ధర్నాకు వచ్చిన లబ్ధిదారులతో తహశీల్ధార్ కా ర్యాలయంలోకి వెళ్ళడంతో తహశీల్ధార్ వచ్చిన వినతిపత్రాన్ని స్వీకరించారు. ఆయన మాట్లా డుతూ దరఖాస్తులు పరిశీలించి పట్టాలు మం జూరు చేస్తామన్నారు. రిజిస్ట్రేషన్ కోసం ప్రభు త్వం ఆదేశాలు వచ్చిన వెంటనే ప్రారంభిస్తామ న్నారు. తహశీల్ధార్ గారికి వినతిపత్రాన్ని అం దజేసిన వారిలో సిపిఎం మద్దిలపాలెం జోన్ కార్యదర్శి వి.కృష్ణారావు, కంచరపాలెం జోన్ కమిటీ సభ్యులు యు.ఎస్.ఎన్.రాజు, జి.అ ప్పలరాజు, మద్దిలపాలెం జోన్ కమిటీ సభ్యులు పి.వెంకటరావు, కె.కుమారి తదితరులున్నారు.

# అనుకున్న టైం కన్నా ముందే ఎయిర్పోర్ట్ నిర్మాణం







- ఎయిర్పోర్ట్ పనులు 71 శాతం పూర్తి
- జూన్ 2026 నాటికి భోగాపురం ఎయిర్పోర్ట్ పూర్తి
- దేశం రూపు రేఖలు మార్చనున్న ముంబాయి , నోయిడా, భోగాపురం ఎయిర్పోర్ట్ లు
- పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

**క్రైమ్ బ్యూరో ,పెన్ పవర్,విజయనగరం, ఏప్రిల్ 08 :** భోగాపురం ఎయిర్పోర్ట్ ను డిసెంబర్ 2026 నాటికి పూర్తి చేస్తామని ముందుగా అనుకు న్నప్పటికీ గడిచిన 6 నెలలుగా పనుల వేగాన్ని పెంచడంతో అనుకున్న కన్నా ముందే ఎయిర్పోర్ట్ పనులు పూర్తి చేసుకొని జూన్ 2026 నాటికే ప్రారంభించడం జరుగుతుందని పౌర విమాన యాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. నవంబర్ లో ఓవరాల్ గా 49 శాతంగా ఉన్న పనులు నేడు 71 శాతాని కి పెరిగిందని, ఎర్త్ వర్క్స్ పూర్తి అయిందని తెలిపారు. రన్ వే 97 శాతం, టాక్సీ వే 92 శా తం, టెర్మినల్ బిల్డింగ్ 60 శాతం, ఏటిసి టవర్ 72 శాతం, యాన్సిలరీ భవనాలు 43 శాతం , మెయిన్ అప్రోచ్ రహదారుల పనులు 37 శా తం పూర్తయ్యాయని పేర్కొన్నారు.మంగళవా రం మంత్రి రాం మోహన్ నాయుడు భోగాపు రం ఎయిర్పోర్ట్ పనులను పరిశీలించారు. అనం తరం మీడియా తో మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా 26శాతంగా ఉన్న విమానాశ్ర యం నిర్మాణం పనులు నేడు 71 శాతానికి చేరు కున్నాయని తెలిపారు. దేశంలో అతి అధునాత న ఎయిర్ పోర్టులైన ముంబాయి ,నోయిడా, భో గాపురం ఎయిర్ పోర్టు నిర్మాణంతో దేశం రూపు రేఖలు మారనున్నాయని తెలిపారు. భోగాపురం విమానాశ్రయం ఏర్పాటుపై సర్వత్రా ఆసక్తి నెలకొందని, భవిష్యత్ లో అన్ని రకాల సదుపాయాలతో ఈ విమానాశ్రయం నిర్మిస్తు న్నామని తెలిపారు. దేశంలో అతి పెద్ద రన్ వే 3.8 కిలోమీటర్ల భవిష్యత్ అవసరాలను దృష్టి లో పెట్టుకొని నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. స్థానికంగానే స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఎయిర్పోర్ట్ , ఇతర ఎకనామిక్ కార్యక్రమాలను, వ్యాపార అభివృ ద్ధికి అవసరమగు శిక్షణలను ఇవ్వడం జరుగు తుందని, తద్వారా ఉపాధి అవకాశాలను పెంచ డానికి కృషి చేస్తామని తెలిపారు. ఎయిర్పోర్ట్ ప్రారంభం అయ్యే నాటికి తాజ్ గ్రూప్ హెూటల్ కూడా ప్రారంభం అయ్యేలా చూస్తామన్నారు. అదేవిధంగా ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదా యం, కళలు ఉట్టిపడేలా విమానాశ్రయం లో పల ఇంటీరియర్ డిజైన్ చేపడుతున్నట్లు తెలి పారు. విశాఖ ట్రాఫిక్ ను ప్రధాన అంశంగా పరిగ ణలోకి తీసుకున్నమని, వైజాగ్ పోర్ట్ నుండి మూల పేట పోర్ట్ వరకు కనెక్టివిటీ కోసం కొత్త డి.పి.ఆర్ లను తయారు చేయడం జరిగిందన్నా రు. తీర ప్రాంత అభివృద్ధి, పర్యటకాభివృద్ధికి అవకాశం ఉండేలా చూస్తామన్నారు. అనకాప ల్లి, ఆనందపురం బై పాస్ రహదారిని భోగాపు రం విమానాశ్రయానికి సరైన విధంగా కనెక్ట్ చేస్తామని తెలిపారు. ఈ విష్యంపైనా సీఎం చంద్రబాబు నాయుడు సూచనలతో సంబంధిత కేంద్ర మంత్రితో చర్చిస్తున్నామని అన్నారు. నిర్వాసితుల సమస్యలను గత ప్రభుత్వం పట్టించుకోలేదని, భూములిచ్చిన రైతులు నష్టపోకుండా చూస్తామని, అలాగే సర్వీస్ రోడ్ సమస్య ను కూడా ముఖ్యమంత్రి తో మాట్లాడి పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ మెచ్చుకునేలా ఎయిర్పోర్ట్ ఉంటుందని, ఉత్త రాంధ్రా ముఖ చిత్రం ఈ ఎయిర్పోర్ట్ మార్చు తుందని , ప్రస్తుతం జరుగుతున్న పనుల పట్ల సంతృప్తిగా ఉందని అన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తో పాటు రాష్ట్ర ఎం.ఎ స్.ఎం.ఈ , ఎన్.ఆర్ .ఐ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, మా ర్కుఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, జిల్లా కలె క్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, జిల్లా ఎస్.పి వకుల్ తదితరులు వకుల్ జిందాల్ ,ఆర్.డి.ఓ కీర్తి, జి.ఎం. ఆర్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ ఐ.ప్ర భాకర్ రావు , సి.ఈ.ఓ కన్వర్ బి సింగ్ కల్ర , మేనేజర్ రామరాజు, సి.డి.ఓ ఎం.కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా విజయనగరం






- డ్రగ్స్ నిర్మూలనకు పక్కా ప్రణాళికతో నియం త్రణ చర్యలు
- డ్రగ్స్ నియంత్రణకు అందరూ సమన్వయంతో పని చేయాలి
- డ్రగ్స్ నిర్మూలనకు పక్కా ప్రణాళికతో నియం త్రణ చర్యలు చేపట్టాలన్న జిల్లా అదనపు ఎస్పీ
- విజయనగరం జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) పి.సౌమ్యలత
- గంజాయి సేవించే/వినియోగించే వారిని గుర్తిం చి, కౌన్సిలింగు నిర్వహించాలన్న అదనపు ఎస్పీ

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం ఏప్రిల్ 8 :** విజయనగరం జిల్లాలో మాదక ద్రవ్యాల నియం త్రణకు వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీ పి.సౌమ్యలత ఏప్రిల్ 8న నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ పి.సౌమ్యలత మాట్లాడుతూ - మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా విజయనగరంను తీర్చిదిద్దేందు కు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయా లన్నారు. ఇందుకు ప్రతీ శాఖ తమవంతు పా త్రను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. రాష్ట్రంలో గంజాయి, మత్తు, మాదక ద్రవ్యా లను నియంత్రించుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్ర త్యేకంగా ఈగల్ అనే ప్రత్యేక విభాగాన్ని ప్రారం భించందన్నారు. ఈ బృందానికి ప్రతీ శాఖ తమ వంతు సహాయాన్ని, సహకారాన్ని అందించాల న్నారు. గంజాయి అలవాటుపడిన వ్యక్తులను క్షేత్ర స్థాయిలో గుర్తించి, వారిని తిరిగి సన్మా ర్గంలో నడిపించేందుకు కృషి చేయాలన్నారు. గంజాయికి అలవాటు పడిన వ్యక్తులను గుర్తిం చి, డీ-అడిక్షన్ సెంటర్స్ కు పంపి, వారికి స్వస్థత చేకూర్చి, వారిని మాదక ద్రవ్యాలకు దూరం చే యాలన్నారు. ఇందుకు వైద్యాధికారులు ప్రత్యే కంగా శ్రద్ధ తీసుకొని, గంజాయి లేదా మాదక ద్రవ్యాలకు అలవాటుపడిన వ్యక్తులను తిరిగి స్వస్థత చేకూర్చేందుకు కృషి చెయ్యాలన్నారు. అదేవిధంగా విద్యాసంస్థల్లో విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా చర్యలు చేప ట్టాలని, అందుకు విద్యాశాఖాధికారులు సమ ర్ధవంతంగా పని చేయాల్సి ఉందన్నారు. గంజా యి, మాదక ద్రవ్యాల నియంత్రణ ఒక్క శాఖ పని చేయడం వలనే నిర్మూలించడం సాధ్యం కాదని, ఇందుకు సహకారాన్ని అందించి, సమ న్వయంతో పని చేయాల్సిన బాధ్యత అన్ని శాఖలపైనా వుందని అదనపు ఎస్పీ పి.సౌమ్య లత అన్నారు.జిల్లాలో గంజాయి, మాదకద్ర వ్యాల నియంత్రణకు ఎటువంటి చర్యలు చేప డితే పూర్తిగా నియంత్రించగలమన్న విష యమై ఇతర శాఖల నుండి అభిప్రాయాలను, సలహా లను స్వీకరించారు. స్వీకరించిన సలహాలతో ప్రత్యేక కార్యాచరణ చేపట్టి, గంజాయిని నిర్మూ లించేందుకు కఠిన చర్యలు చేపట్టనున్నట్లుగా అదనపు ఎస్పీ పి.సౌమ్యలత తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఈఓ యు.మాణిక్యం, డి.ఎస్.జె.ఓ. జి.మధుబాబు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సయిజ్ ఆఫీసరు బి.శ్రీనాధుడు, ఎ.ఈ.ఎస్. ఎ.శ్రీరంగం, ఎస్.శివ ప్రసాద్, డిజేబుల్ వెల్ఫేర్ ఆఫీసరు జి.అన్నపూర్ణ, డ్రగ్స్ ఇన్స్పెక్టరు ఆర్.ల లిత, జెడ్.పి. ఎ.ఓ. ఎ.త్రినాధరావు, డిస్ట్రిక్ట్ సర్విలెన్స్ అధికారి డా.కే.వి.ఎస్. సత్యన్నారా యణ, సెట్విజ్ సిఈఓ ఎ.సోమేశ్వరరావు, ఈగల్ జెట ఎం.ఆర్.కోటేశ్వరరావు మరియు ఇతర శాఖలకు చెందిన అధికారులు, సిబ్బందిపాల్గొన్నారు.

# ఆకాశానికి అంటుకుంటున్న వంటగ్యాస్ ధరలు.



**గుమ్మలక్ష్మీపురం ఏప్రిల్.08 పెన్ పవర్:** కేంద్రంలోని మోదీ నాయకత్వంలో గల ఎన్డీఏ ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ ధర ఏకంగా రూ. 50లు పెంచడం వలన పేద మధ్యతరగతి ప్రజల్లో ఆందోళన వ్యక్తమౌతుందని కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో.ఆర్డినేట్ అడ్డాకుల చిన్నారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం నాడు ఆయన గుమ్మలక్ష్మీ పురంలో విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే నిత్యవసర వస్తువులైన పప్పులు.ఉప్పులు.వంటనూనె కూరగాయలు.వగైరా ధరలు ఆకాశానికి అంటుతున్న ఈ తరుణంలో గుక్కెడు గంజి నీళ్లు కాసుకునేందుకు వినియోగించే వంట గ్యాస్ సైతం అనూహ్యంగా పెంచుకుపోతూ ఉండడం మూలంగా. సామాన్యుని బ్రతుకు చిత్రం.మరింత దారుణంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రస్తుత వంట గ్యాస్ సీలిండర్ ధర 830. ఉండగా తాజా పెంపుతో 880.రూ. చేరడంతో పాటు నిరుపేదలకు ఉజ్వాల కనెక్షన్లు సైతం వర్తింపజేయడం విడ్డూరంగా ఉందని ఆయన్న అన్నారు. అలాగే మైదాన ప్రాంతాలలో పైన పేర్కొన్న ధరలకే లభ్యం అవ్వచ్చు ఏమో కానీ. ఇదే అదునుగా భావించిన కొందరు అక్రమార్కులు అదనపు చార్జీలు పేరుతో గిరి శిఖర గ్రామాల్లో రూ. 900 నుండి 1000 వరకు వినియోగదారుల వద్ద నిలువ దోపిడి చేసే ప్రమాదం ఉందని చిన్నారవు పేరుకొన్నారు కాగ పేద. మధ్య తరగతి కుటుంబలకు పెను భారం అవుతుందన్నరు. గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన అన్నారు.

# 90 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించిన పది ,ఇంటర్ విద్యార్థులకు రూ.1.87 లక్షలను స్కాలర్షిప్లు

- కో-ఆపరేటివ్ సభ్యత్వం ఉన్న పిల్లలకు మెరిట్ స్కాలర్షిప్స్
- పోలీసు సిబ్బంది ఆర్థిక అవసరాలకు ఆసరాగా కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ
- 90 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించిన
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,

**పెన్ పవర్, విజయనగరం ఏప్రిల్ 8** విజయనగరం జిల్లా పోలీసు ఉద్యోగుల కో-ఆప రేటివ్ క్రెడిట్ సొసైటీ సర్వ సభ్య సమావేశం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏప్రిల్ 8న నిర్వ హించగా, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - పోలీసు సిబ్బంది సంక్షేమంలో భాగంగా వారి ఆర్థిక అవసరాలను తీర్చుకొనేందుకుగాను జిల్లా పోలీసు ఉద్యోగుల క్రెడిట్ సొసైటీ ఏర్పాటు చేయబడిందన్నారు. తక్కువ వడ్డీతో కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా రుణాలను పొందే పోలీసు ఉద్యోగులు తమ పిల్లల చదువులు, వివాహాలు, గృహ నిర్మాణాలు, ఇంటి రిపేర్లు, అత్యవసర వైద్య ఖర్చులు మరియు ఇతర ఆర్థిక అవసరాలను తీర్చుకోగలుగుతున్నారన్నారు. ఈకో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా 2024 - 25 సంవత్సరంకు వచ్చిన ఆదాయ, వ్యయాలను, పోలీసు సంక్షేమానికి తీసుకున్న చర్యలను సొ సైటీ సభ్యులకు జిల్లా ఎస్పీ వివరించారు. పోలీ సు ఉద్యోగులు తీసుకున్న సభ్యత్వం, సర్వీసు ఆధారంగా ఇప్పటికే రూ.3లక్షల నుండి రూ.5 లక్షలను వ్యక్తిగత రుణాలుగా అందజేస్తున్నా మన్నారు. ఈ సమావేశంలో సొసైటీని మరింత అభివృద్ధి, ప్రగతి పథం వైపు నడిపించేందుకు సభ్యుల నుండి సలహాలను, సూచనలను స్వీక రించినట్లుగా, ప్రతీ మాసం సొసైటీ సెక్రటరీ, డైరె క్టర్లుతో సమావేశం నిర్వహించి, ముఖ్యమైన విషయాలను చర్చించి, నిర్ణయాలు చేపడతు న్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. పోలీసు సంక్షేమంలో భాగంగా కో-ఆపరేటివ్ సభ్యత్వం కలిగిన ఉద్యోగుల పిల్లలు 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో 90శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించిన 40మంది విద్యార్థులకు రూ.1,87,500/-ల నగదును స్కాలర్షిప్స్ జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అందజేసారు. అనంతరం, పోలీసు ఉద్యోగుల పిల్లలతో జిల్లా ఎస్పీ మమేకమై, మంచి లక్ష్యాలను నిర్ధేశించుకొని, జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా, 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో వారు సాధించిన మార్కులు, ప్రస్తుతం వారు ఎక్కడ చదువుతున్నది వంటి విషయాలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకొని, వారికి తగిన సూచనలు,సలహాలనుఇచ్చి, విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. ఈ సర్వసభ్య సమావేశంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) పి.సౌమ్యలత, ఎస్బీసిఐ ఆర్.వి.ఆర్.కె చౌదరి, ఆర్ఐ ఎన్.గోపాలనాయుడు, ఇతర పోలీసు అధికారులు, కో-ఆపరేటివ్ సెక్రటరీ ఎం. నీలకంఠం నాయుడు, డైరెక్టర్లు ఎస్.రామకృష్ణ, పి.ఈశ్వరరావు, ఎం.విజయ చందర్, వై.చిన్నా రావు మరియు కో-ఆపరేటివ్ సభ్యులు, పోలీ సు అసోసియేషను అదహక్ అధ్యక్షులు కె.శ్రీని వాసరావు పోలీసు కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.




## ముంచంగిపుట్టులో తహసిల్దార్ లేక ప్రజల ఇక్కట్లు

- ఇంచార్జ్ తహసీల్దార్ వెంటనే నియమించాలి
- అల్లూరి జిల్లా రెవిన్యూ శాఖ అధికారులు స్పందించాలని డిమాండ్.
- సిపిఎం మండల కార్యదర్శి కొర్ర త్రినాథ్.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 08.**మండలంలో తహసిల్దార్ లేకపోవడంతో వివిధ పనుల మీద తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొర్ర త్రినాథ్ తెలిపారు. మంగళవారం సిపిఎం నాయకులతో కలిసి తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా త్రినాథ్ మాట్లాడుతూ.. తహసీల్దార్ కార్యాలయంలో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇక్కడ పని చేస్తున్న తహసీల్దార్ వారి కుమారుడు పెళ్లి కొరకు సెలవుపై వెళ్ళటంతో ప్రజలకు కొన్ని పనులు జరగటం లేదన్నారు. ఆ స్థానంలో వేరే వారిని మండల ఇన్చార్జి తహసిల్దార్ గా నియమించాల్సి ఉన్నప్పటికీ జిల్లా రెవెన్యూ శాఖ అధికారులు దృష్టి సారించకపోవడం విచారకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం పీఎం జన్ మన్ గృహాలకు ప్రభుత్వం అదనంగా ఒక లక్ష రూపాయలు పెంచిందని దాని కోసం కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు గృహలబిదారులకు అవసరం ఉన్నప్పటికీ మండల తహసిల్దార్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో సురక్ష పేరుతో గ్రామ సభలు నిర్వహించి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకొన్న లబ్ధిదారులకు చాలా మందికి జారీ చేయలేదన్నారు. ఇపుడు కొత్తగా దరఖాస్తు చేస్తే సురక్ష సమయంలో కేటాయించిన కుల ఆదాయ ధ్రువీకరణ పత్రం సైట్ నుండి తొలగించాల్సి ఉందనీ, దానికి తహసీల్దార్ చేయాల్సి ఉంటుందన్నారు. ఇక్కడ కనీసం ఇన్చార్జి తహసిల్దార్ లేకపోవడంతో కాలయాపన జరుగుతుందన్నారు. జిల్లా అధికారులు ఇంచార్జీ తహసిల్దార్ ను కేటాయించుటకు నిర్లక్ష్యం వహించడం చాల విచారకరమన్నారు. తహసిల్దార్ లేక లబ్ధిదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు స్పందించి వెంటనే ఇంచార్జీ తహసీల్దార్ ను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఎం.నర్సింగ్ పడాల్, పి.భీమరాజు, కె.శంకర్ రావుతో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సులో గంజాయి తరలిస్తు ముగ్గురు వ్యక్తులు అరెస్టు....

నర్సీపట్నం రూరల్ సిఐ ఎల్.రేవతమ్మ......



**నాతవరం పెన్ పవర్ (ఏప్రిల్ 08):** నర్సీపట్నం నుంచి తుని వైపు వెళుతున్న ఆర్టీసి బస్సులో గంజాయిని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్. రేవతమ్మ మంగళవారం తెలిపారు. నాతవరం ఎస్ఐ సీహెచ్.భీమరాజుకు వచ్చిన సమాచారం మేరకు తాండవ జంక్షన్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా ఆర్టీసి బస్సు దిగి పారిపోయేందుకు ముగ్గురు వ్యక్తులు ప్రయత్నించగా వారిని పట్టుకొని తనిఖీ చేయగా 6 కేజీల గంజాయి పట్టుబడిందన్నారు.దీంతో నాతవరంకు చెందిన సానా స్వామి,గుంటూరుకు చెందిన షేక్ తాజుద్దీన్, షేక్ కాసీమ్ లను అరెస్టు చేసి రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

## మే 9 న కలశ ప్రతిష్టకు ఘనంగా ఏర్పాట్లు

- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అవసరమైన చర్యలు
- నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే గంటా





**భీమిలి, పెన్ పవర్, ఏప్రిల్ 8 :**అనంత పద్మనాభస్వామి ఆలయ కలశ ప్రతి ష్టకు తగిన ఏర్పాట్లు చేయాలని భీమిలి ఎమ్మె ల్యే గంటా శ్రీనివాసరావు అధి కారులను ఆదే శించారు. ఆలయంలో జరుగు తున్న అభివృద్ధి పనుల ప్రగతిని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘాట్ రోడ్డు పనులు, ప్రహరీ గోడ నిర్మాణం వంటి పనులన్నీ కలశ ప్రతిష్ఠ సమయానికి పూర్తి చేయాలన్నారు. ఆ రోజు స్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. అనంతరం ఇటీవల పూర్తి చేసిన రెడ్డిపల్లి మెయిన్ రోడ్డు నాణ్యత ను, డ్రైయిన్లు పరిశీలించారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నానాజీ, కూటమి నాయకులు కోరాడ రమణ, గాడు వెంకటప్పుడు, కె.దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, సత్యనారాయణ, సందీప్ర రరావు తదితరులు పాల్గొన్నారు.

## నగర పోలీసు శాఖకు అధునాతన డ్రోన్స్





- వరుణ్ గ్రూప్ సంస్థ యాజమాన్యం సి.ఎస్.ఆర్
- డ్రోన్లు
- నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చీకు అందజేత
- నగరంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న
- డ్రోన్ నిఘాతో పూర్తిగా అరికట్టుటకు వినియోగించ వచ్చు

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విశాఖపట్నం ఏప్రిల్ 8 :**వరుణ్ గ్రూప్ సంస్థ యాజమాన్యం సి ఎస్ ఆర్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా విశాఖ నగర పోలీసు శాఖకు అధునాతన డ్రోన్స్ ను నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. సదరు అధునాతన డ్రోన్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, హెచ్చరికలు మరియు సూచ నలు జారీ కోసం లౌడ్ స్పీకర్,డే విజన్ కెమెరా 10%ఇ% ఆప్టికల్ జూమ్, 112%ఇ% డిజిటల్ జూమ్. నైట్ విజన్ కెమెరా 10%ఇ% ఆప్టికల్ జూమ్, 112%ఇ% డిజిటల్ జూమ్.45 నిమిషాల కంటే ఎక్కువ ఎగిరే సమయం.స్పేర్ బ్యాటరీలు- 3.ఎగిరే పరిధి 5 కి.మీ. బి ఆర్ ఐ- డిటెక్షన్ రికగ్నిషన్ మరియు ఐడెంటిఫికేషన్.డే %ఇ% నైట్ విజన్ సెన్సార్లతో రిటర్న్ టూ హోం,లైవ్ స్ట్రీమింగ్ కనెక్టివిటీ. సెర్చ్ లైట్ ఈ సందర్భముగా సి.పి మాట్లాడుతూ వరుణ్ గ్రూప్ సంస్థ యాజమాన్యానికి తమ కృతజ్ఞతలు తెలియజేస్తూ సదరు డ్రోన్ లను వినియోగిస్తూ ఒక ప్రక్క క్రైమ్ ప్రివెన్ష న్ మరో పక్క క్రైమ్ డిటెక్షన్ రెండూ చేయవచ్చ ని, వి.ఐ.పి బందోబస్తులకు నిఘా పెట్టుటకు వినియోగించవచ్చని, నగరంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న డ్రోన్ నిఘాతో పూర్తిగా అరికట్టుటకు వినియోగించవ చ్చని , డ్రోన్ యొక్క సైరన్ వినియోగిస్తూ వారిని హెచ్చరించవచ్చని, ఇది నగర పోలీసు శాఖకు గొప్ప ఆస్తి అవుతుందని, రాన్నున రోజులలో మరిన్ని డ్రోన్లు నగర పోలీసు శాఖ వినియోగించే లా చర్యలు తీసుకుంటామని, మా లక్ష్యం విజిలెన్స్ లో ప్రతీ అడుగు, అయితే పోలీసు ఉండాలి లేదా డ్రోన్ ఉండాలని, ఆ విధముగా ప్రతీ ప్రాంతం నిఘాలో ఉండి అసాంఘిక చర్యలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడమని తెలిపారు.

నగర పోలీసు కమిషనర్ ఇప్పటికే 55 మంది పోలీసు సిబ్బందికి డ్రోన్ సాంకేతికత పై ఇండోర్ శిక్షణ, ఎగరవేయుటకు పైలెట్ డోర్ నందు నగరం లో గల పలు ప్రాంతాలలో ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వ డం జరిగినది.

## విఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి - సిఐటియు



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 08.**ముంచంగిపుట్టు మండల తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్ఏల సమస్య పరిష్కారం చేయాలని మంగళవారం సీఐటీయూ మండల ఉపాధ్యక్షులు పి భీమరాజు, మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ దన్నుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత వీఆర్ఏలపై అదనపు పని భారం మోపారని, నిబంధనలకు విరుద్ధంగా నైట్ డ్యూటీలు, ఇసుక రేంపులు, రైస్ మిల్లులో డ్యూటీలను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నట్టు ఆంధ్ర రాష్ట్రంలో కూడ నామినీలతో సహా వీఆర్ఏలకు అందరికీ పే స్కేల్ జీతాలు చెల్లించాలన్నారు. గతంలో వైసీపీ పాలనలో రికవరీ చేసిన డిఏ నగదు తిరిగి చెల్లించాలని, వీఆర్ఏల ప్రమోషన్ ఇంటర్మీడియట్ విద్యార్హత ఆధారంగా అమలు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న అటెండర్, వాచ్మెన్, రికార్డ్ అసిస్టెంట్, డ్రైవర్ పోస్టులను అర్హులైన వీఆర్ఏలతో భర్తీ చేయాలన్నారు. ఏ విధమైన భద్రత రక్షణ సౌకర్యాలు వీఆర్ఏలకు కల్పించకపోవడం విచారకరమన్నారు. టీఏ, డీఏ లు కూడ చెల్లించకపోవటంతో కుటుంబాలు ఆర్థికంగా చిదిగి పోతున్నారన్నారు. తక్షణమే కూటమి ప్రభుత్వం చట్టపరమైన అదనపు పని భారం నుండి వీఆర్ఏలను మినయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు శ్యామ్, లోయిదాస్, పరశురాం తదితరులు పాల్గొన్నారు

## అనంత గిరి మండలంలో పలు రహదారుల సమస్యలు పరిష్కరించాలంటూ డిప్యూటీ సీఎం కి వినతి పత్రం అందించిన జడ్పిటిసి గంగరాజు.



**అనంతగిరి పెన్ పవర్ ఏప్రిల్ 8.** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ కి అరకు రైల్వే గెస్ట్ హౌస్ లో మంగళవారం కలిసిన అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు బోకూరు సర్పంచ్ కిల్లో మొస్య ఉపముఖ్యమంత్రి దృష్టికి అనంతరం స్థానిక మండల సమస్యలపై వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని అన్నారు. పలు సమస్యలు ఆయన దృష్టిలో పెట్టడం జరిగిందని ప్రధానంగా అనంతగిరి మండలం లో25 సంవత్సరాల క్రితం వేసిన బీ.టి రోడ్డు గోతుల మయంగా మారాయి యని ప్రధానమైన సమస్యలలో వినతి పత్రం సమర్పించడం జరిగిందని

1). బొర్రా గేటువలస నుండి కోనాపురం మీదుగా కరాయిగుడ నుండి లోతేరు జంక్షన్ వరకు 12 కిలోమీటర్లు బీ.టి.నిర్మించాలని

2). అనకాపల్లి జిల్లా దేవరపల్లి మండలం మీదుగా అనంతగిరి మండలం జీనబాడు పినకోట, పెదకోట, కివర్ల పంచాయితీల మీదుగా హుకుంపేట మండలం ఉప్ప వరకు బీ.టి తారు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని,

3). ఎగువశోభ పంచాయితీ మరదగుడ కాఫీ ప్లాంటేషన్ నుండి జామగుడ, కమలాపురం మీదుగా ఎగువశోభ వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని,

4).కొండిభ పంచాయితీ సింగర్ల జంక్షన్ నుండి అంబోట్ మామిడి, కొత్తవలస, రంజనివలస, కప్పలివలస, బలియగుడ వరకు ఫారేష్టన్ రోడ్డు నిర్మాణం చేయాలని

5). నడిమివలస నుండి దుంబ్రివలస పివిటిజి గ్రామానికి రోడ్డు నిర్మించాలని,

6). కివర్ల పంచాయితీ బొంగిజ గ్రామం నుండి లంగుపర్తి చీడివలస వరకు బీ.టి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని,

7). పినకోట పంచాయితీ చీడిమెట్ట బోనూరు నుండి గడ్డిబంద మీదుగా లంగుపర్తి పంచాయితీ ఒనుకొండ, మెట్టువలస వరకు రోడ్డు నిర్మాణం చేయాలని

8). కొత్తూరు పంచాయతీ కృష్ణాపురం నుండి టెంకుబుడ్డి, జూనిపాడు వరకు రోడ్డు నిర్మాణం చేయాలని

9). వేంగడ పంచాయితీ దుంబ్రివలస జంక్షన్ నుండి గోమంగిపాడు మీదుగా మంద్రువలస నుండి సూకురుపుట్టు వరకు రోడ్డు నిర్మాణం చేయాలని

10). బందవలస నుండి మెట్టపాడు వరకు రోడ్డు నిర్మాణం చేయాలని

11). పైనంపాడు పంచాయితీ దుర్గం,ఈదులపుట్టు గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు కల్పించాలని,

అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో బొడ్డవర నుండి తైడా, సిమిలిపల్లి, బొర్రా అరకు వరకు రైల్వే లైన్ లో 2018మంది 54 మంది కార్మికులు నైట్ పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్నారు. కాంట్రాక్టర్ వై.వెంకటరమణ కు పి.ఎఫ్.కట్టాలని,ఇ.ఎస్.ఐ కట్టాలని అడిగినందుకు విధులు నుండి తొలగించారు. కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని, కార్మికులకు విధుల్లో తీసుకోవాలని వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. పలు ప్రధానమైన సమస్యలు పరిష్కరించాలంటూ వినతి పత్రం సమర్పించడం జరిగిందని, ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఆయనతో పాటు బోకూరు సర్పంచ్ కిల్లో మొస్య, అనంతగిరి సూపర్ సర్పంచ్ సోమెల నాగులు గిరిజన సంఘం నాయకుడు సరాజీ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

**–వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.**



**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 8:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బోలోపేతానికి వైసిపి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ప్రతిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. మంగళవారం ప్రత్తిపాడు మండలం చింతలూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ముద్రగడ గిరిబాబును కిర్లంపూడి ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ గ్రామాల్లో క్షేత్రస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడమే కాకుండా వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బొడ్డు సూరిబాబు, దేశి రెడ్డి పాపారావు, సేనాపతి రాజబాబు, అవునుపల్లి లోవరాజు, గుర్రాల సత్తిబాబు, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ మళ్లింపు



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 8 :** ఆరు రోజులపాటు భారత్–అమెరికా దేశాల సంయుక్త సైనిక విన్యాసాలు కాకినాడ సముద్ర తీర ప్రాంతంలో జరుగుతున్న నేపథ్యంలో ఈ సైనిక విన్యాసాలు కారణంగా తిమ్మాపురం,ఉప్పాడ కొత్తపల్లి మధ్యగల బీచ్ రోడ్ ను నిషేధిత ప్రాంతంగా పరిగణించి,సోమవారం అర్ధరాత్రి నుండి బీచ్ రోడ్ గుండా ప్రయాణించే వాహనాలను దారి మళ్లించడమైనదని జిల్లా ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. ఈ కార్యక్రమం ఈనెల 13 వ తేదీ వరకు కొనసాగుతుందని, కావున వాహనదారులు ట్రాఫిక్ మళ్లింపు గుర్తించి, పోలీసులకు సహకరించవలసిందిగా జిల్లా ఎస్పీ కోరారు.

## పింఛన్ లకు ఆద్యుడు నకారా

ఏపీ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కె.పద్మనాభం



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 8 :** పింఛన్లకు ఆద్యుడు డీ.ఎస్.నకారా ధన్యజీవి అని ఏపీ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కె.పద్మనాభం అన్నారు. డీఎస్. నకారా 112వ జయంతి సందర్భంగా స్థానిక పెన్షనర్స్ భవన్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నకారా కృషితో నేడు ఫించనుదారులందరు మూల వేతనంలో 50శాతం పింఛన్ పొందుతూ సంఘంలో గౌరవ ప్రదంగా జీవించగలుగుతున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నూకరాజు,కోశాధికారి వి.శేషగిరి,వెంకటరావు, భాస్కరరావు, పలువురు పింఛను దారులు పాల్గొన్నారు.

## నన్నయ యూనివర్సిటీ క్యాంపస్ తనిఖీ



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 8:** ఆదికవి నన్నయ యూనివర్సిటీ తాడేపల్లిగూడెం క్యాంపస్ ను వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాంపస్ ప్రాంగణాలను, కార్యాలయాలను, వసతి గృహాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు తెలియజేశారు. క్యాంపస్ కార్యాలయంలో సిబ్బంది హాజరు, పనితీరుపై ఆరా తీసారు. అధ్యాపకులు నాణ్యమైన విద్యా బోధన అందించాలని విద్యార్థుల ఉన్నతిని ఆకాంక్షిస్తూ విద్యను బోధించాలని సూచించారు. సమయ పాలన పాటిస్తూ ప్రాంగణ లను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. క్యాంపస్ లోని సిబ్బంది అంతా సమిష్టిగా కృషి చేసి క్యాంపస్ ప్రగతికి పాటుపడాలన్నారు. విద్యార్థులతో ప్రత్యేకంగా మమేకమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహిళా వసతి గృహాన్ని సందర్శించి మెస్ లోనే భోజనం చేశారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వైసీపీ నేతలు



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 8 :** కాకినాడ సిటీ మాజీ శాసన సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక 10వ వార్డు దుమ్ములపేట లో అగ్ని ప్రమాదానికి గురైన కుటుంబాన్ని మాజీ కూడా వైద్ చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తికుమార్ సుంకర విద్యాసాగర్ లు పరామర్శించారు. అగ్ని ప్రమాదం జరిగిన తీరు బాధితులతో మాట్లాడి తెలుసుకుని వాళ్లకి భరోసా కల్పించి,చంద్రశేఖర్ రెడ్డి తరపున ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఇలాంటి అగ్ని ప్రమాదాలు గతం లో జరిగినప్పుడు మన నాయకుడు అధికారంలో ఉన్నప్పుడు వెంటనే స్పందించి వాళ్లకు నిత్యవసర వస్తువులు,ఉండడానికి తాత్కాలిక నివాసం ప్రభుత్వం తరఫున సదుపాయలు కల్పించడం జరిగేది అని మరి ఈ కూటమి ప్రభుత్వంలో అగ్ని ప్రమాదం జరిగి 10 రోజులు అయినా పట్టించుకునే నాయకులు ఎవ్వరు లేరనీ,ఇకనైనా ప్రభుత్వం తరఫున అగ్ని ప్రమాద బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుమ్ముల పేట కి చెందిన నాయకులు వై ఎస్ ఆర్ పార్టీ కి చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాటు సారాయి కేసులో 75,000/- చెల్లించవలసినదిగా మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వారు నోటీసు జారీ చేయడమైనది





**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్ 8:** ఏలూరు జిల్లా చింతలపూడి మండలం 2.0కార్యక్రమం లోభాగంగా చింతలపూడి స్టేషన్ పరిధి లో పలు పాత నాటు సారాయి కేసులలో నిందితులను అయిన చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామము కు చెందిన ,భూక్యా బుజ్జిని ను మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ చింతలపూడి తహసిల్దార్ వారి ముందు ఇది వరకు 129 బి ఎన్ ఎస్ ఎస్ చట్టం ప్రకారము సత్ప్రవర్తన తో మెలుగుతానని బైండ్ ఓవర్ బాండ్ జారీచేయగా , సదరు బాండ్ ను ఉల్లంఘించి నందుకు మరియు కొత్తగా నాటు సారాయి కేసు లో నిందితురాలు గా పట్టుబడినచో సదరు బైండ్ ఓవర్ బాండ్ ను ఉల్లంఘించి నందుకు గాను ఆమెకు జరిమాన రూ.75,000/– చెల్లించవలసినదిగా మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ చింతలపూడి వారు నోటీస్ జారీ చేయడమైనది,

అలాగే చింతలపూడి మండలం లో నాగిరెడ్డిగూడెం గ్రామం పోవు దారి సమీపమున వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద నాటు సారాయి ,మాదక ద్రవ్యాలు నిర్మూలన దిశగా అవగాహన కొరకు భారీ హోర్డింగ్ ను ఏర్పాటు చేయడమైనది

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**తాడేపల్లిగూడెం , పెన్ పవర్, ఏప్రిల్ 8:** ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను ముందు ఉంటానని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పెంటపాడు మండలం దర్శిపర్రు రైతు సేవా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మండల వ్యవసాయ అధికారి పార్థసారథి అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ధాన్యం విక్రయించిన తర్వాత కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన పరిస్థితి ఉండేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు సీజన్లుగా ముందుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. ధాన్యం విక్రయించిన 48 గంటల లోపు రైతుల ఖాతాకు సొమ్ములు జమ అవుతున్నాయన్నారు. రైతులకు ఏమైనా సమస్య వస్తే వెంటనే పరిష్కరిస్తామ న్నారు. దీన్ని బట్టి కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వమా, కాదా అనేది ప్రజలు బేరీజు వేసుకోవాల న్నారు. గ్రామంలోని మిగిలిన 100 మంది రైతులు సహకరిస్తే ఈనాం భూములను ఆన్ లైన్ చేస్తామన్నారు. ఇప్పటికే కలెక్టర్ తో మాట్లాడడం జరిగిందని, వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేస్తామని చెప్పారన్నారు. ఏ పని అయినా చేసి చూపించా లనేది తన లక్ష్యమన్నారు. 2019 ఎన్నికల్లో గ్రామం నుంచి తనను గెలిపించార న్నారు. ప్రజలకు తాను రుణపడి ఉంటానన్నారు. గత ప్రభుత్వం రైతులకు సబ్సిడీలు ఇవ్వలేదన్నారు. చంద్రబాబు హయాంలో వరి కోత యంత్రాలు, పవర్ టిల్లర్లు అందించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వం 3500 ట్రాక్టర్లు అందిస్తే, 2014–19 లో 25 వేల ట్రాక్టర్లు అందించినట్లు గుర్తు చేశారు. ఉపాధి హామీ పథకంలో మిడ్ లెవెల్, లో లెవెల్ కాలువలను అభివృద్ధి చేసుకోవాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు సూచించారు.

## నాసిరకం నిర్మాణంతో నిరుపయోగమైన హౌసింగ్ కాలనీ- అధికారులు, కాంట్రాక్టర్ల చేతివాటం






**వై రామవరం, పెన్ పవర్,ఏప్రిల్ 8:** ఆదివాసీల కోసం చేపట్టిన పీఎంఏవై గృహాల నిర్మాణం నాసిరకంగా ఉండటంతో నిరుపయోగంగా ఉన్నాయని, దీనంతటికీ హౌసింగ్ అధికారులు, కాంట్రాక్టే కారణమని గిరిజనుల ఆరోపిస్తున్నారు.

వివరాల్లోకి వెళ్తే మండలంలోని కే.ఎర్రగొండ పంచాయతీ రేగడి పాలెం గ్రామానికి చెందిన వెదుళ్ల రాజశేఖర్ రెడ్డి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా నిర్మితమైన గృహం నిరుపయోగంగా మారిందని తెలిపారు. 1,80,000 రూపాయలతో 2021– 22 లో నిర్మాణం పూర్తయింది అన్నారు. కానీ నేటి వరకు ఆవాస యోగ్యంగా లేకపోవడంతో నిరుపయోగంగా ఉందని గ్రామస్తులు తెలిపారు. నివాసం లేకుండానే గృహానికి బీటలు వారాయని, దీని నిర్మాణం నాసిరకంగా జరిగిందని అంటున్నారు. కాంట్రాక్టర్లు, హౌసింగ్ అధికారుల చేతివాటమే దీనంతటికీ కారణమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పై అధికారులు స్పందించి నాసిరకం హౌసింగ్ కాలనీల నిర్మాణం జరగకుండా చర్యలు తీసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకుందాం, సి.పి.ఐ




**గుమ్మలక్ష్మీపురం. ఏప్రిల్ 08 పెన్ పవర్.** బీజేపీ నుండి దేశ రాజ్యాంగాన్ని ప్రజా ఉద్యమాలద్వారా కాపాడుకుందాం అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న పిలుపు నిచ్చారు, గుమ్మ లక్ష్మి పురం లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలపై విస్తృత ప్రచారం నిర్వహించారు, మార్చి 23నుండి భగత్ సింగ్ వర్ధంతి రోజునుండి ఏప్రిల్ 14అంబేద్కర్ జయంతి వరకు దేశ వ్యాప్తంగా సిపిఐ రాజకీయ ప్రచార కార్యక్రమం లో భాగముగా సంతలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది, నరేంద్ర మోదీ మూడవ సారి అధికారం లోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగాన్ని ఫథకం ప్రకారం నిర్వీర్యం చేయడం జరుగుతుందని అలాగే నిరుద్యోగ సమస్యను పరిష్కరించకుండా, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించకుండా, రైతు పండించిన పంటకు మద్దతు ఇవ్వకుండా, దేశంలో మత ఉన్మాదం. రేగొట్టి ప్రయత్నం నిరంతరం జరుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్రాలు హక్కులను హరిస్తూ, ఎన్నికల సంఘాన్ని నిర్వీర్యం చేయడం జరుగుతుందని దేశ ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించకుండా, దేశ సంపదను, సహజ వనరులను కోర్పొరేట్లకు అప్పాజెప్పడం.కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై సిపిఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహించబోతున్నామని.ఆయన అన్నారు, ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య కుండంగి లింగరాజు, సమితి సభ్యులు మండంగి సింగన్న తదితరులు పాల్గొన్నారు,,

## హిట్ అండ్ రన్ రోడ్డు ప్రమాద బాధితులకు రు.2,50,000/-లు పరిహారం అందజేత




**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విశాఖపట్నం ఏప్రిల్ 8 :** రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా చనిపోయిన వ్యక్తికి 2 లక్షల రూపాయ లు మరియు గాయాలు పాలైన వ్యక్తికి 50 వేల రూపాయలు చొప్పున ఇద్దరూ బాధితులకు రు.2,50,000/–లు పరిహారం అందజత. విశాఖ పట్నం సిటీ పోలీస్ కమిషనర్ వారి కార్యాల యంలో ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాద బాధిత ల సహాయక కేంద్రం ద్వారా బాధితులకు పరిహారం అందేవరకు కావలిసిన సహాయం అందజేయడం జరుగుతున్నది. ఈ సహాయ కేంద్రం తీసుకున్న చర్యలు ఫలితంగా జరిగిన హిట్ %డ రన్ ప్రమాదాల్లో చనిపోయిన మురపా ల రాములు సన్నాఫ్ బంగారికి 2 లక్షల రూపా యలు మరియు తీవ్ర గాయాలు పాలైన సయ్య ద్ రెహమాన్ సయ్యద్ జమీర్ అలీ అను విశాఖ పట్నం వారికి రూ.50,000/– చొప్పున వారి యొక్క బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయడం జరిగింది. ఇప్పటివరకు జి ఐ కౌన్సిల్ ద్వారా 36 మందికి 31 లక్షల 50 వేల రూపాయ లు కాంపెన్సేషన్ విశాఖపట్నం సిటీకి వారికి ఇప్ప డం జరిగినది. మరియు హిట్ అండ్ రన్ కేసుల్లో ఎవరికైనా సహాయం కొరకు రోడ్డు ప్రమా ద బాధితుల సహాయ కేంద్రం నందు గాని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 7995095793 కి గాని సంప్రదిం చగలరు

## ఘనంగా డిఎస్ నకర జయంతి వేడుక

ముంచంగిపుట్టు మండల విశ్రాంత ఉద్యోగ సంక్షేమ సంఘం నాయకులు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 08.** మండల కేంద్రంలో పదవి విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులకు పెన్షనర్ల అందరికీ ఆరాధ్యుడు నిత్య స్మరణీయుడు డీఎస్ నకర జన్మదినాని పురస్కరించుకుని మండల విశ్రాంత ఉద్యోగ సంక్షేమ సంఘ సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంగళ వారం మండల విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు ఏ రామానుజులు అల్లూరి జిల్లా ఉపాధ్యక్షులు జి మోహన్ రావు మాట్లాడుతూ.. ఉద్యోగంలో చెరి పదవి విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పనలో విశేషంగా కృషి చేసిన డీఎస్ నకర పుట్టుక దినం జరుపుకోవడం ఎంతో ఆనందకరమన్నారు. ఆయన కృషివల్ల దేశంలో పదవి విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులకు నెలనెలా పెన్షన్లు అందుకోవడం జరుగుతుందని వారు అన్నారు. ఆయన చేసిన కృషి ఎన్నటికీ మరిచిపోలేనిదని, ప్రతి విశ్రాంతి ఉద్యోగి ఆయనను గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల గౌరవాధ్యక్షులు సిహెచ్ ప్రసాద్ రావు పాడల్ ప్రధాన కార్యదర్శి ఎస్ మోదకొండ విశ్రాంత ఉద్యోగుల సంఘ సభ్యులు కాంతరి రాజారావు, అంబిడి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు అందజేత

**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 08:**ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మంగళవారం ఉచిత పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు ఏప్రిల్ 7 నుంచి మొదలయ్యాయని,
ఇంటర్ విద్యలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణల్లో భాగంగా మధ్యాహ్నం ఉచిత భోజన పథకం, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ జరుగుతుందన్నారు. ఏప్రియల్ ఒకటి నుంచే ఇంటర్ ద్వితీయ సంవత్సరం క్లాసులు మొదలయ్యాయని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని సౌకర్యాలను వినియోగించుకుని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో విద్యార్థులను చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సూర్యపీఠం ట్రస్టు ఆధ్వర్యంలో రామాయణంపై క్విజ్ పోటీలు



**గోకవరం ,పెన్ పవర్, ఏప్రియల్ 08 :** గీతామందిరం వద్ద శ్రీరామనవమి వేడుకలలో భాగంగా రామాయణంపై క్విజ్ పోటీలు నిర్వహించారు.
నిర్వాహకుల ప్రశ్నలతోనూ భక్తుల సమాధానాలతోనూ క్విజ్ పోటీ ఆద్యాంతము ఆసక్తికరంగా కొనసాగింది.సూర్యపీఠం స్థలదాత రామాయణ గ్రంథ దాత అక్షింతల రాజా ఆర్థిక సహాయంతో విజేతలకు భాగవత గ్రంథాలు బహుమతులుగా అందించారు.
ఈ సందర్భంగా ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు తోట సాయిబాబా, పిల్లంగోరు పాపారావు మాట్లాడుతూ ప్రపంచంలో లిపి కలిగిన అన్ని భాషలలో రచించబడిన ఏకైక గ్రంథం
శ్రీ రామాయణమని రామాయణాన్ని అందరూ తెలుసుకోవడం ద్వారా శాంతిమయ సమసమాజం నిర్మితమవుతుందని అన్నారు.
ఈ పోటీలో కంచర్ల ఉమ, వరద ఝాన్సీ,చల్లపల్లి సుబ్బలక్ష్మి, మొగలి మురళి,ఏనుగు విజయకుమారి విజేతలుగా నిలిచినట్లు తోటి సాయి తెలిపారు.

## డ్రైన్ పూడిక తొలగింపు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు





**కొత్తపేట, పెన్ పవర్ ఏప్రిల్8:**కొత్తపేట మండలం అవిడి గ్రామంలో గోరింకలకాలువలో కలిసే డ్రైన్ పూడిక తొలగింపు పనులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుందని అన్నారు.గత ప్రభుత్వ పాలనలో రైతులకు అన్యాయం జరిగిందని కనీసం కాలువలు,డ్రెయిన్లను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. రైతులకు అండగా ఉంటామని అందుకే రైతులకు ఉపయోగకరమైన పనులు కూటమి ప్రభుత్వం చేపడుతుందని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెరుగైన పారిశుధ్య నిర్వహణ.చైర్ పర్సన్ రాణి.



**మండపేట. పెన్ పవర్.ఏప్రిల్8:**మండపేట పట్టణంలో మెరుగైన పారిశుధ్య నిర్వహణ అందిస్తున్నామని మండపేట పుర పాలక సంఘం చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి పేర్కొన్నారు.మండపేట పట్టణం 20వ వార్డు గొల్లపుంత కాలనీ పంట కాలువ వెంబడి ఉన్న మట్టి దిబ్బలు జెసిబి, ట్రాక్టర్ సహాయంతో తొలిగించే పనులను మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి మంగళవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం.సత్తిరాజు ఉన్నారు.

## వాడపల్లి వెంకన్న రథోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు.







**రథోత్సవంలో పాల్గొన్న కొత్తపేట ఆర్డీవో శ్రీకర్ .**

**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 8:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న చందన స్వరూపుడు వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువై ఉన్న క్షేత్రంలో, మంగళవారం వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా, స్వామివారి రథోత్సవాన్ని మధ్యాహ్నం రెండు గంటలకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, పూజా కార్యక్రమంలో పాల్గొనగా, ఆలయ పండితులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యులు, స్వామివారి రథానికి గుమ్మడికాయ కొట్టి ప్రధాని ప్రారంభించారు . రథోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట ఆర్డీవో శ్రీకర్, మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్) పాల్గొన్నారు. కన్నుల విందుగా ఆలయ మాడ వీధులలో సాగిన స్వామి వారి రథయాత్రకు భారీగా భక్తులు తరలివచ్చి , రథాన్ని లాగుతూ గోవిందా శ్రీ హరినాథ గోవిందా, అంటూ ఈ వారిపై ఉన్న భక్తిని భక్తులు సాటుకున్నారు. మాడవీధుల్లో విహరిస్తున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులకు దర్శనమిస్తూ దివ్య ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పండితులు, సిబ్బంది, ఆత్రేయపురం ఎస్సై ఎస్. రాము , గ్రామస్తులు , అత్యధిక సంఖ్యలు పాల్గొన్నారు.

# మద్యం దుకాణం తొలిగించే వరకు ఉద్యమం.

**18 వ రోజుకు చేరిన దీక్షలు.**

**కదలిక లేని యంత్రాంగం.**



**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్ 8 :** మండపేట సప్తగిరి థియేటర్ వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణం తొలించే వరకు తమ ఉద్యమం ఆపేది లేదని 28,29,30 వార్డుల్లో మహిళలు హెచ్చరించారు.
మద్యం దుకాణం కు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన శిబిరం లో మంగళవారం దీక్షలు 18 వ రోజుకు చేరాయి. ఈ సందర్భం గా మహిళలు మాట్లాడుతూ మహిళల ఉద్యమాన్ని అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎక్సైజ్ అధికారుల్లో కనీసం చలనం లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కేత దేవి,మద్దూరి దేవి ,కడియాల లక్ష్మి ,చల్లా లవేశ్వరి,శీలం గణికమ్మ ,కోరుకొండ రామలక్ష్మి,బండారు లక్ష్మి,
మోరంపూడి సరస్వతి,పిల్లి లక్ష్మి ,శిలం సంతోషి ,
మూలపర్తి విజయ రత్నం ,గుత్తుల దేవి,28,29,30 వార్డుల మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

# రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ



**జగ్గంపేట, : పెన్ పవర్. ఏప్రిల్ 8 :** జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిండెంట్ డాక్టర్ టి.ప్రణీత్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం సిహెచ్సిలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వైద్యులు, సిబ్బంది డాక్టర్ ప్రణీత్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అన్ని విభాగాల్లోని రోగుల వద్దకు డాక్టర్ ప్రణీత్ నేరుగా వెళ్లి పండ్లు, రొట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఉన్నారు.

## ప్రజాదర్బార్ లో పాల్గొననున్న ఎం.పి సానా సతీష్ బాబు

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 8 :**కాకినాడ జిల్లా టీడీపీ కార్యాలయం లో ప్రజాదర్బార్ కార్యక్రమం ఈనెల 9 బుధవారం నాడు నిర్వహించనున్నారు.ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పాల్గొననున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ స్థానిక ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు నియోజకవర్గ ఇన్చార్జులు మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు పార్టీ కార్యకర్తలు ప్రజలు విశేషంగా పాల్గొననున్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలు ప్రత్యక్షంగా విన్నవించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు తమ అభ్యర్థనలు సమస్యలను ఈ కార్యక్రమంలో తెలియజేయవచ్చునని తెలిపారు. అన్ని స్థాయి నాయకులు కార్యకర్తలు ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాల్సిందిగా కోరారు.



## ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,ఏప్రిల్ 8:**విద్యుత్ లోడును క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం కల్పించిన సదుపాయాలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీ ఈపీడీసీఎల్ తాడేపల్లిగూడెం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే. నరసింహమూర్తి కోరారు. ఇళ్లకు విద్యుత్ కనెక్షన్ తీసుకున్న వినియోగదా రులు అదనంగా విద్యుత్ ఉపయోగిస్తున్నారన్నారు . విద్యుత్ ఉపకరణాల అవసరం పెరగడం తో విద్యుత్ వినియోగం పెరిగిందన్నారు. ఇటువంటి సందర్భంలో వినియోగదారులు అధికంగా విద్యుత్తును ఉపయోగిస్తున్నారన్నారు. వినియోగానికి తగ్గట్టుగా రుసుము చెల్లించకపోవడం తో పెనాల్టీలు విధించే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇటువంటి పరిస్థితి తలెత్తకుండా ఉండేందుకు వినియోగాన్ని క్రమబద్ధీకరించే%శీ%దుకు ప్రభుత్వం 50 శాతం రాయితీ ఇస్తోందన్నారు. ఒక కిలో వాట్ కనెక్షన్ తీసుకున్న వారందరూ క్రమబద్ధీకరించు కోవాలని కోరారు. విద్యుత్ వినియోగదారులు తమ సమీప విద్యుత్ ఉప కేంద్రాలలో సంప్రదించి విద్యుత్ వినియోగానికి తగ్గట్టుగా రాయితీపై సరఫరాను పెంచుకోవాలని తెలిపారు.

## పేదలపై అదనపు భారం మోపొద్దు..

- గ్యాస్, పెట్రోల్ ధరల పెంపుపై ఎమ్మెల్సీ తోట మండిపాటు



**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్ 8:**పెరిగిన గ్యాస్ పెట్రోలు ధరల పెంపుపై ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మండిపడ్డారు.
గ్యాస్ సిలిండర్పై రూ. 50, పెట్రోల్, డీజిల్పై లీటరుకు రూ. 2 పెంచిన నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ ధరల పెంపు పేద, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువుల ధరలు అనూహ్యంగా పెరిగాయన్నారు. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ ధర రూ. 900 నుంచి రూ. 950కి పెరిగిందని సాధారణంగా ఒక కుటుంబం నెలకు ఒక సిలిండర్ వినియోగిస్తే, సంవత్సరానికి రూ. 600 అదనంగా ఖర్చవుతోందన్నారు. ఇదిలా ఉంటే పెట్రోల్ ధర లీటరుకు రూ. 2 పెరిగి రూ. 107కి చేరింది. ఒక వ్యక్తి నెలకు సగటున 50 లీటర్ల పెట్రోల్ వాడితే, నెలకు రూ. 100లని, సంవత్సరానికి రూ. 1,200 అదనపు భారం పడుతుందన్నారు. ఈ రెండింటిని కలిపితే ఒక్కో కుటుంబానికి సంవత్సరానికి రూ. 1,800 భారమవుతోందని వివరించారు. ఓ పక్క సంపద సృష్టిస్తామని బాకాలు ఊదుతున్న కూటమి ప్రభుత్వం ఈ విధంగా ప్రజల నెత్తిన గుదిబండ మోపడం సరికాదన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరల పెంపుతోను, పనులు లేక కొట్టుమిట్టాడుతున్న పేద మధ్యతరగతి ప్రజలపై
పెంచిన పెట్రోల్ గ్యాస్ ధరలు మరోసారి నడ్డి విరగొట్టాయని విమర్శించారు. ఇలా ఇష్టానుసారం ప్రతిదానిపై టాక్స్ లు వేసి ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీయడం ఎంతమాత్రం సమంజసం కాదని హితవు పలికారు. నెలసరి ఆదాయం రూ. 15,000 ఉండే కుటుంబానికి ఈ ఖర్చులు 1% కంటే ఎక్కువగా పడుతున్నాయి. ఇది వారి గడిపే జీవన విధానాన్నే మార్చేస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ధరల పెంపును వెంటనే వెనక్కి తీసుకోవాలని, ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలు చేపట్టాలని తోట త్రిమూర్తులు డిమాండ్ చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయమని చెబుతున్న కూటమి ప్రభుత్వం ఈ విధమైన ఇబ్బందులకు గురి చేస్తే ప్రజలందరూ సహించరన్న విషయాన్ని గుర్తించాలని హెచ్చరించారు.

## జిపిఎస్ ట్రాకింగ్ ద్వారా మాత్రమే రైతుల ఖాతాల్లో ధాన్యం సొమ్ములు



**గోకవరం, పెన్ పవర్, ఏప్రియల్ 08 :** జిల్లా పౌరసరఫరాల సంస్థ అధికారి ఆదేశాల మేరకు ఈ రబీ సీజన్ నుండి జిపిఎస్ అమర్చిన వాహనాల్లోనే రైతుల తమ ధాన్యాన్ని మిల్లులకు తరలించుకోవాలని జిపిఎస్ ట్రాకింగ్ ద్వారా మాత్రమే రైతుల ఖాతాల్లో సొమ్ములు పడతాయని మండల వ్యవసాయ అధికారిణి రాజరాజేశ్వరి తెలిపారు. పౌర సరఫరాల సంస్థచే నియమించబడిన టెక్నికల్ అసిస్టెంట్లు డేటా ఎంట్రీ ఆపరేటర్లు ,హెల్పర్లు ధాన్యం తేమశాతం చూసి నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉంటేనే ట్రక్ షీట్ జనరేట్ చేస్తారని అని ఏఓ చెప్పారు.
ఈ రబీ పంట కాలంలో 1999 హెక్టార్లలో రైతులు వరి సాగు చేశారని ఇప్పటివరకు 320 హెక్టార్లలో కోతలు పూర్తి అయ్యాయని ఆర్ఎన్ఆర్ 15048 రకం కోతలు పూర్తి అయ్యాయని ఆమె తెలిపారు. ముతక రకాలు గత రెండు రోజుల నుంచి కోతలు ప్రారంభమయ్యాయిని ధాన్యం కనీస మద్దతు ధర కామన్ రకానికి క్వింటాలుకు 2300, గ్రేడ్ ఏ రకానికి 2320 రూపాయలుగా ఉందని ఏఓ చెప్పారు . ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తహసిల్దార్ ఛైర్మన్ గాను,సివిల్ సప్లైస్ డీటీ,ఎంపీడీవో ,ఏవోలు మెంబర్లుగా ఉంటారని తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవాలంటే ముందుగా వాట్సాప్ ద్వారా 917337359375కు హాయ్ అని మెసేజ్ చేసి ఆధార్ నెంబర్ ఎంటర్ చేయాలని వ్యవసాయ అధికారిణి రాజరాజేశ్వరి తెలిపారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై అధికారులు అనుమానాలు నివృత్తి చేయాలి




**గోకవరం, పెన్ పవర్, ఏప్రియల్ 08 :** ప్రముఖ క్రైస్తవ మత బోధకుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై వస్తున్న అనుమానాలను అధికారులు సరియైన విచారణ చేపట్టి నివృత్తి చేయాలని మండలంలోని క్రైస్తవ బోధకులు కోరారు. మండల కేంద్రం గోకవరంలో మంగళవారం మండల క్రైస్తవ బోధకుల ఆధ్వర్యంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతిపై వస్తున్న వదంతులకు నిరసనగా శాంతియుత ర్యాలీ చేపట్టారు. స్థానిక లోధరన్ చర్చి నుండి ప్రారంభమైన శాంతియుత ర్యాలీ మెయిన్ రోడ్డు గుండా గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి తిరిగి స్థానిక తహశీల్దార్ కార్యాలయం వరకు సాగింది. ర్యాలీలో మాకు న్యాయం కావాలి, క్షమించడమే మా ధర్మం క్రీస్తు మాకు నేర్పిన పాఠం, మనిషి మనిషినిగా చూడు క్రైస్తవునిగా చూడకు ముస్లిం గా చూడకు అని వ్రాసిన ప్లకార్డులను ప్రదర్శించారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద వినతి పత్రాన్ని ఆర్ఐ వలీకు అందజేశారు. అనంతరం మత బోధకులు మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల మృతి చాలా విచారకరమని ఆయన చనిపోవడం ప్రపంచంలో అనేక ప్రాంతాల వారు తమ సొంత ఇంటి వ్యక్తి చనిపోయాడని వేదనతో ఉన్నారని అన్నారు. మతం కాదు మార్గం ముఖ్యమని, మతం మనిషిని చంపుతుందని మార్గం దేవుని రాజ్యాన్ని చేస్తుందని ప్రవీణ్ బోధించే వారిని వారు చెప్పారు. మనదేశంలో లౌకిక దేశమని దేశంలో మత స్వేచ్ఛ ఉందని అగ్నిమాతాలు జాతులు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను ప్రకటించుకుంటాయని క్రైస్తవులు భారతదేశం నా మాతృభూమిగా దేశాన్ని ప్రేమిస్తూ,అందరినీ సహోదరులుగా భావిస్తారని అన్నారు . క్రైస్తవులు దేశానికి హానికరంగా ఎన్నడూ పనిచేయరని, ఎవరిని హింసించారని సంఘానికి విరుద్ధంగా క్రైస్తవుల ఎవరైనా ప్రవర్తిస్తే మేమే ఖండిస్తామని అన్నారు. క్రైస్తవుల మీద ఎందుకు ఇన్ని దాడులు జరుగుతున్నాయో తెలియడం లేదని చర్చల ద్వారానే సత్యాన్ని తెలుసుకోగలుగుతామని క్రైస్తవ బోధకులు అన్నారు ప్రవీణ్ పగడాల కుటుంబానికి ఆదరణ ఓదార్పు కలిగి ఉండాలని అన్నారు. నినాదాలతో కాకుండా శాంతియుతంగా మా నిరసనను తెలియజేశామని వారు తెలిపారు. ఈ శాంతియుత ర్యాలీలో మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన క్రైస్తవ బోధకులు విశ్వాసకులు పాల్గొన్నారు.

# ఇసుక లారీ వేగానికి నిండు ప్రాణం బలి..

- గుర్తుతెలియని యువకుడు మృతి





**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 8:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం మెర్లపాలెం గ్రామం వద్ద ఇసుక లోడింగ్ కి వెళ్తున్న టిప్పర్ లారీ ఢీకొని గుర్తు తెలియని యువకుడు మృతి.
కొత్తపేట నియోజకవర్గంలో ఇసుక లారీలు అధిక వేగానికి ప్రజలు బలవుతున్నారని ప్రజలు వాపోతున్నారు.ఇసుక లోడింగ్ కి వెళుతున్న లారీ ఢీకొని జరిగే మరణాల సంఖ్య రోజు రోజుకి పెరుగుతుంది .మితిమీరిన వేగంతో వెళుతున్న నడుపుతున్న టిప్పర్ లారీలు వల్ల ప్రజల ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకుని రోడ్డుపై ప్రయాణాలు చేయవలసి పరిస్థితి నెలకొందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వ అధికారులు పోలీసులు ,రెవెన్యూ అధికారులు స్పందించి అక్రమ ఇసుక లారీల రవాణాను అరికట్టకపోతే ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోయే ప్రమాదం ఉందని , ప్రయాణికులు వాపోతున్నారు

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నీటి తొట్టెలను..

- పశువుల నీటి తొట్టెల నిర్మాణం భూమి పూజ.





**దేవీపట్నం,పెన్ పవర్,ఏప్రియల్8:** వేసవికాలం పశువులు నీటికి ఇబ్బంది పడకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నీటి తొట్టెలను నిర్మించేందుకు ఆదేశాల ఇవ్వడంతో దేవీపట్నం మండలం దేవీపట్నం పంచాయతీ ఇందుకూరు-1 ఏనుగులగూడెం ఆర్.అండ్.ఆర్ కాలనీలో మంగళవారం ఎంపీడీవో రత్నకుమారి,ప్రోగ్రాం అదనపు అధికారి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజమణి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారిని ఆర్.ప్రశాంతి,మండల అధ్యక్షులు మరిశేట్ల వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ మాగాపు బాబురావు,మండల తెలుగు యువత అధ్యక్షులు లంక హరిచంద్రుడు,జనసేన మండల అధ్యక్షుడు చారపు రాయుడు, అధ్యక్షులు బిజెపి మండల అధ్యక్షుడు కారం రామన్న దొర,దేవీపట్నం గ్రామ కమిటీ అధ్యక్షుడు పెద్ద సుబ్బారావు రంపచోడవరం మార్కెట్ యాడ్ డైరెక్టర్ జొన్నల రాంబాబు,కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు యూనిఫామ్ లు అందజేత



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 8:**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉన్న వైద్య సిబ్బందిలో ఒక భాగమైన ఆశా వర్కర్లు ఆరోగ్య కేంద్ర పరిధిలోని ప్రజలకు సేవలందించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో తాళ్ళపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి డాక్టర్ హరికా గుప్తా, సిహెచ్ఓ ఎం.వెంకటేశ్వరావు ప్రభుత్వం నుండి మంజూరు కాబడిన యూనిఫామ్ లను పీ.హెచ్.సీ పరిధిలోని ఆశా వర్కర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డాన్ బోస్కో ప్రిపరెటర్ స్కూల్ పేరెంట్స్ గ్రాండ్ సెలబ్రేషన్స్ డే.





**విద్యార్థులకు ఆధ్యాత్మికతతో కూడిన బంధాన్ని పెంపొందించాలి.**

**రావులపాలెం పెన్ పవర్ ఏప్రియల్ 8 :** పిల్లలకు ప్రారంభం నుండే ఉపాధ్యాయురాలు తల్లిని వారు చిన్నతనం నుంచి మంచి అలవాటులతో మంచి వాతావరణంలో పెంచి విద్యాబుద్ధులు నేర్పితే భవిష్యత్తు లో అత్యున్నత శిఖరాలకు చేరుకుంటారని డాన్ బోస్కో సంస్థ రెక్టర్ రెవరెండ్ ఫాదర్ బాలరాజ్ పేర్కొన్నారు. మంగళవారం డాన్ బోస్కో ప్రిపరెటరీ స్కూల్ ఆధ్వర్యంలో జరిగిన పేరెంట్స్ గ్రాండ్ సెలబ్రేషన్స్ డే అత్యంత ఘనంగా నిర్వహించారు ముందుగా విద్యార్థుల తల్లిదండ్రులకు సరదా సన్నివేశాలతో కూడిన ఆటపాటలను నిర్వహించారు. విద్యార్థుల తల్లిలకు మ్యూజిక్ చైర్స్,, రిప్మ్ డాన్స్ సర్కిల్స్, టగ్ ఆఫ్ వార్ గేములు ఫాదర్ యోహాన్ సిస్టర్స్ ఉపాధ్యాయినీయుల తో నిర్వహించారు. నిరంతరం బిజీగా ఉండే తల్లిదండ్రులకు ,ఈ గేములు సంతోషంతో పాటు సంతృప్తినిచ్చి, సమాజంలో బంధాలను పెంపొందుతాయని అన్నారు. ఇటువంటి ఆటపాటలు సంతోష నింపుతాయని తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిపరేట్ స్కూల్ హెడ్ మిస్ట్రెస్ సిస్టర్ జెస్సీ జోసెఫ్ మాట్లాడుతూ సాధారణంగా స్కూల్లో పేరెంట్స్ మీటింగ్ మాత్రమే నిర్వహిస్తారని అన్నారు. మా స్కూల్లో విద్యార్థులకు తల్లిదండ్రులతో పాటు కుటుంబ సభ్యులు , పెద్దలతో ఎలా బంధాన్ని నిలుపుకోవాలో పెంపొందించుకోవాలో చిన్నతనం నుండే నేర్పిస్తామని అన్నారు.అందులో భాగంగానే విద్యార్థులు తల్లిదండ్రులకు గ్రాండ్ సెలబ్రేషన్స్ డే నిర్వహించి విద్యార్థులను ఎలా తీర్చిదిద్దాలని దానిపై ఆధ్యాత్మికతతో కూడిన బంధాన్ని పెంపొందించి సమాజంలో ఉన్నత స్థానానికి విద్యార్థులు చేరుకోవాలని లక్ష్యంతో మీకు తెలియజేయడానికి, ఈ గ్రాండ్ సెలబ్రేషన్స్ మీటింగ్ ఏర్పరచామని ఆమె పేర్కొన్నారు. అలాగే ఈ స్కూల్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్యాం బాబు మాట్లాడుతూ విద్యార్థులకు నేడు తల్లిదండ్రులు విద్య కన్న ముందు సెల్ ఫోన్ తో సహవాసం చేసే అలవాట్లు నేర్పిస్తున్నారని సెల్ ఫోన్ తుపాకీ కన్నా ప్రమాదకరమని వాటి ప్రభావం పిల్లలపై చాలా చూపుతుందని భవిష్యత్తులో ప్రమాదకరంగా తయారయ్యే అవకాశం ఉందని అన్నారు. కాబట్టి వారిని సెల ఫోన్ దూరంగా ఉంచి కుటుంబ సభ్యులతో పెద్దలతో బాంధవ్యాలను పెంపొందించే ఏర్పాట్లు చేయాలని వారు కోరారు.అనంతరం ఆటపాటల్లో గెలుపొందిన విద్యార్థులు తల్లిదండ్రులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ యోహాను సిస్టర్ శాంతి, జెస్సి జోసెఫ్ ఉపాధ్యాయులు యార్లగడ్డ జ్యోతి కౌరు రేవతి పోలుమాటి శ్రీ సుధా వడ్లమూడి రేష్మి నక్క శిరీష గౌతం ఆశ కత్తులు రామజ్యోతి సిస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# రేచర్ల గ్రామం లో ఉన్న ప్రధాన రహదారిపై గుంతలు పుడ్చండి మహాప్రభో

**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:8:**ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం
చింతలపూడి మండలం రేచర్ల గ్రామంలో ప్రధాన రహదారి ఎన్నో సంవత్సరాలుగా గుంతల మయం, కాగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ రహదారికి మోక్షం కలిగిందని ప్రయాణికులు రేచర్లవాసులు హర్షం వ్యక్తం చేశారు.
కానీ అంతలోనే ఏమైందో అర్థం కాని ప్రజలు సతమతమవుతున్నారు, పనులు సగంలో ఆపేయడంతో మరల ట్రాఫిక్ సమస్యలు ఏర్పడి ప్రయాణికులకు అంతరాయం కలుగుతుంది.
మిగతా పని కూడా ఆర్ అండ్ బి అధికారులు యుద్ధ ప్రాతిపదికన



పనులు పూర్తి చేయవలసిందిగా వాహన యజమానులు డ్రైవర్లు ప్రయాణికులు రేచర్లవాసులు కోరుచున్నారు.

# కమిషనర్ పావని ఆధ్వర్యంలో యమ్ యల్ ఏ సొంగా రోషన్ కుమార్ పుష్ కార్ట్స్ ప్రారంభించడం జరిగింది



**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:8:**ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం
చింతలపూడి ని స్వచ్ఛ చింతలపూడి గా తీర్చి దిద్దాలి అని శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ అన్నారు,చింతలపూడి నగర పంచాయతీ కమిషనర్ పావని ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీ సొంగా రోషన్ కుమార్ చేతులమీదుగా పుష్ కార్ట్స్ ప్రారంభించడం జరిగింది, చింతలపూడి లో పరిసర ప్రాంతాలను ఎల్లపుడు పరిశుభ్రం గా ఉంచాలని,చెత్త వేయడానికి చెత్త బుట్టలను మరియు పుష్ కార్ట్స్ లను ఉపయోగించాలని శాసన సభ్యులు తెలియజేసారు.
ఈ కార్యక్రమం లో చింతలపూడి మాజీ సర్పంచ్ చీట్లూరి ధర్మరాజు, నాయకులు శ్రీను మరియు జనసేన, బి జె పి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు

# రాఘువాపురంలో రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభించిన యమ్ యల్ ఏ సొంగా రోషన్ కుమార్





**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:8:**ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం
చింతలపూడి మండలంరాఘవాపురం రైతు సేవా కేంద్రం లో రబి సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్, ఆయనతో చింతలపూడి మాజీ ఏ యమ్ సి చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాటూరి వెంకటరామయ్య, ఏలూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు గుత్త వెంకటేశ్వరావు, జనసేన పార్టీ చింతలపూడి మండల అధ్యక్షులు చిదరాల మధుబాబు, కూటమి నాయకులు,వ్యవసాయ అధికారులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా ఎన్నుకున్న తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ పదవులు



**భీమడోలు, పెన్ పవర్, ఏప్రిల్:8:**ఏలూరు జిల్లా
భీమడోలులో తెలుగుదేశంపార్టీ నాయకులు కరుటూరి ప్రసాద్ ఇంటివద్ద జరిగిన భీమడోలు గ్రామ తెలుగుదేశంపార్టీ సమావేశంలో పాల్గొన్న ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ఈ సంధర్భంగా తెలుగుదేశంపార్టీ గ్రామ కమిటీ అధ్యక్షునిగా ఆదిరెడ్డి సత్యన్నారయణను, ఉపాధ్యక్షులుగా తుమ్మల శాంత భూషణం, ప్రధాన కార్యదర్శిగా పోనేటి లక్షణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గన్ని విరాంజనేయులు మాట్లాడుతూ నూతన కమిటీ ఆద్వర్యంలో త్వరితగతిన బూత్ ఇంచార్జులు మరియు కుటుంబ సాధికార సారథులను నియమించుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వంలో సంక్షేమం మరియు అభివృద్ధి సమపాళ్ళలో జరుగుతుందని అన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలయిందన్నారు. ఈ కార్యక్రమంలో నిడమర్రు మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ముత్యాల వెంకటేశ్వరరావు, సిద్దాపురం సర్పంచ్ ఆదిరెడ్డి చంద్రరావు, కరణం పెద్దిరాజు, దూసనపూడి పుల్లయ్య నాయుడు, కరుటూరి ప్రసాద్, శేషాపు శేషగిరి, శనపతి అంబిక, పైడిమాల యుగంధర్, వణుకూరి మురళీకృష్ణ, తలగళ్ళ వెంకటేశ్వరరావు, ఈతకోట బాబి, బూత్ ఇంచార్జులు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొనారు.

# పెంచిన గ్యాస్ పెట్రోల్ ధరలు తగ్గించాలి సిపిఎం పార్టీ డిమాండ్




**అల్లవరం,పెన్ పవర్ ఏప్రిల్ 08:** కేంద్ర ప్రభుత్వం అక్రమంగా పెంచినటువంటి గృహవినియోగదారులపై భారం మోపే విధంగా ఉన్నటువంటి గ్యాస్ ధర 50రూ ను తక్షణం తగ్గించాలని పెట్రోల్ ధరపై పెంచిన రెండు రూపాయల దరను తక్షణమే తగ్గించాలని సిపిఎం డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక గొల్లగూడెం బైపాస్ రోడ్ లో సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారం అవుతూ గృహవినోగదారులపై గ్యాస్ ధరపెంచడాన్ని తక్షణమే విరమించు కోవాలని ఆయన డిమాండ్ చేశారు ఒకపక్క నిత్యవసర వస్తువులు ధరలు పెరుగుతున్నాయని దీంతో ప్రజలు తీవ్రఇబ్బందులకు గురవుతున్నారని ప్రజల యొక్క కొనుగోలు శక్తి పెరగడం లేదని ప్రభుత్వాలు భారాలు మోపడం తగదని ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు.అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురుకు ధర తగ్గుతున్నప్పటికీ గ్యాస్ పెట్రోలియం ఉత్పత్తులపై భారాల మోపడాన్ని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తక్షణం పెంచిన గ్యాస్ 50 రూపాయలు పెట్రోల్ ?2 తక్షణమే తగ్గించాలని లేనిపక్షంలో దేశవ్యాప్త ఉద్యమానికి సిపిఎం సిద్ధమవుతుందని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ సమావేశంలో సిపిఎం నాయకులు శివ శంకర్ ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు

# మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో పోలవరం యమ్ యల్ ఏ ప్రత్యేక పూజలు

**జంగారెడ్డిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్:8:**ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం జంగారెడ్డిగూడెం మండలం
సింగపూర్ లోని స్కూల్లో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో అక్కడ చదువుకుంటున్న ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ కు గాయాలైన విషయం చాలా బాధాకరం . సింగపూర్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న శంకర్ త్వరగా కోలుకోవాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు శ్రీశ్రీశ్రీ మద్ది ఆంజనేయస్వామి వారికి ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు.



# వైసీపీలో రెడ్డి . . . నాన్ రెడ్డి వార్



**విజయవాడ, ఏప్రిల్ 8, పెన్ పవర్:** జగన్ ఎక్కడ మాట్లాడినా అతను నోట్లోంచి వచ్చే మాట నా ఎస్సీలు నా బీసీలు. ఈ నా ఎస్సీలు నా బీసీలు డైలాగే మొన్నటి ఎన్నికల్లో జగన్ కొంపముంచింది. వైసీపీలో పేరుకి ఎస్సీలు, బీసీలు నామస్మరణ చేస్తారే తప్ప . నడిపించేదంతా రెడ్లే. ఎవరు అవునన్నా కాదన్నా వైసీపీ రెడ్ల పార్టీయే. ఈ మాట బయట జనం మాట్లాడుకునేదే కాదు పార్టీలో కూడా అందరూ ఇదే మాట్లాడుకుంటూ ఉంటారు. ఇప్పుడు వైసీపీలో రెడ్డి నాన్ రెడ్డి వార్ రోజు రోజుకి ముదురుతోంది. పార్టీలో రెడ్లకు ప్రాధాన్యం తగ్గించకపోతే భవిష్యత్తు కష్టమవుతుందని ఓపెన్ గానే మిగిలిన కులాల వాళ్లు మాట్లాడేసుకుంటున్నారు.2019 .24 మధ్య జగన్ పాలన అంతా రెడ్డి రాజ్యమే నడిచింది. ఓటమి తర్వాత పార్టీలో మిగిలిన కులాలు ఓపెన్ గానే రెడ్డి వ్యతిరేక స్వరం వినిపిస్తున్నాయి.ఏపీ రాజకీయాలను రెండు అగ్రకులాలు శాసిస్తున్నాఅనేది జగమెరిగిన సత్యం. వైసీపీ అంటే రెడ్ల పార్టీ. టిడిపి అంటే కమ్మ వాళ్ల పార్టీ. దీనిలో మరో వాదనే లేదు. 2009లో పి అర్ పి ..2014లో జనసేన వచ్చినప్పుడు మాత్రమే కాపులకు కూడా ఒక పార్టీ ఉంది అని జనం మాట్లాడుకున్నారూ. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాపులు పవన్ కళ్యాణ్ కోసం పూర్తిగా జనసేనతో నిలబడ్డారు. పవన్ కళ్యాణ్ కోసమే మూకుముడిగా టిడిపికి కూడా ఓటు వేశారు. మనం ఎన్ని కబుర్లు చెప్పుకున్న ఏపీ రాజకీయాల్ని కమ్మ, రెడ్డి కులాలే ఈరోజుకి శాసిస్తున్నాయి. తెలుగుదేశం వ్యవహార శైలి వైసీపీకి భిన్నంగా ఉంటుంది. టిడిపి అధినాయకత్వం ఎప్పటికీ కమ్మ కులం చేతిలోనే ఉంటుంది. టిడిపి అధ్యక్షుడిగా ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ,చంద్రబాబు కుటుంబీకులే అవుతారు. అంతేకాక కమ్మ సామాజిక వర్గం ఒక ఓజోన్ లేయర్ లాగా టిడిపిని కాపాడుకుంటూ వస్తుంది. అయితే ఈ భావన ఎక్కడా కనిపించకుండా టిడిపి మొదటినుంచి బీసీలకు, ఇతర కులాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లుగా కలరింగ్ చూపిస్తుంది. అందుకే బీసీ కులస్తుడైన అచ్చం నాయుడిని రాష్ట్ర అధ్యక్షుడిగా తెర పై పెడతారు. బీసీలకు ఎస్సీలకు పార్టీలో, ప్రభుత్వంలో ప్రాధాన్యం ఇస్తున్నట్లే చూపిస్తారు. అంతేకాదు వాళ్ళకి సముచిత గౌరవం కూడా ఉంటుంది. అందువల్ల టిడిపిలో కుల పరమైన అసంతృప్తి సాధ్యమైనంత వరకు రాదు.వైసీపీ విషయానికొస్తే అలా ఉండదు. అది 100% రెడ్ల పార్టీ. ఎవరు ఎలా అనుకున్నా కూడా రెడ్ల కి అన్ని స్థాయిల్లోనూ ప్రాధాన్యం ఇస్తారు.పైకి మాత్రం జగన్మోహన్ రెడ్డి నా ఎస్సీలు, నా బీసీలు అని గట్టిగా అరుస్తుంటాడు. ఆ పార్టీలో ఎస్సీలు, బీసీలు నిర్ణయాత్మక శక్తి కానే కాదు. జగన్ సీఎం గా ఉన్నప్పుడు ఐదుగురు డమ్మీ డిప్యూటీ సీఎం లను పెట్టాడు. ఎస్సీలు ,బీసీలు, ఎస్సీలకు ప్రాధాన్యమిస్తూ డిప్యూటీ సీఎం పదవులు వాళ్ల కేటాయించాడు. కానీ వాళ్లు పూర్తిగా డమ్మీలనే విషయంబయట అందరికీ తెలుసు. అసలు రాజ్యాంగంలోనే లేని డిప్యూటీ సీఎం ఏ కులం వాడికి ఇచ్చినా ఒకటే. ఆ పోస్టుకి ప్రత్యేకంగా పవర్స్ ఉండవు. అది అందరిలాంటి మంత్రి పదమే.ఇక వైసీపీలో రెడ్ల ఆధిపత్యం ఎలా ఉంటుంది అనడానికి ఆ పార్టీలో రీజనల్ ఇన్చార్జిల నియామకమే ఒక ఉదాహరణ. పార్టీకి జగన్ మోహన్ రెడ్డి సెంటర్ పోల్ అయితే నాలుగు స్తంభాలాగా విజయ సాయి రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యవహరించేవారు. ఉత్తరాంధ్రాకి ఇన్చార్జిగా జగన్%ో%. విజయ్ సాయి రెడ్డిని నియమించాడు. అలాగే రాయలసీమకి ఇంచార్జిగా సజ్జల ఉండేవాడు. కోస్తా జిల్లాలకు మిధున్ రెడ్డి ఇన్చార్జిగా ఉండేవాడు. అసలు విజయసాయిరెడ్డి అనే వ్యక్తికి ఉత్తరాంధ్రకి సంబంధం ఏమిటో ఎవరికి తెలియదు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నన్నాళ్ళు విజయ్ సాయి రెడ్డి ఉత్తరాంధ్ర జిల్లాలకు ముఖ్యమంత్రి లా వ్యవహరించాడు.ప్రతి వ్యాపారంలో, రియల్ ఎస్టేట్లో ఆయన వేలు పెట్టాడు. ఉత్తరాంధ్రని అల్లకల్లోలం చేసి వదిలిపెట్టాడు. అక్కడ వైసీపీ దారుణ ఓటమికి విజయ్ సాయి రెడ్డి ప్రధాన కారణం. ఇక మిధున్ రెడ్డికి కోస్తా జిల్లాలకి ఏ సంబంధము ఎవరికీ అర్థం కాదు. సాయిరెడ్డి అంతా అల్లకల్లోలం చేయకపోయినా మిధున్ రెడ్డికి కోస్తా జిల్లాల పాలిటిక్స్ అసలు అర్థం కాలేదు. కోస్తా జిల్లాల్లో మిధున్ పూర్తిగా వైఫల్యం చెందాడు. ఇక సజ్జల రాయలసీమ వ్యవహారాలను పట్టించుకున్నదే లేదు. ఆయన నెంబర్ 2 లా వ్యవహరించి మొత్తం పార్టీని ముంచాడు. జగన్ మోహన్ రెడ్డి హయాంలో మిగిలిన రెడ్లు అంతా సామంత రాజుల్లా వ్యవహరించారు. చివరికి ఓటమి తర్వాత కూడా మళ్లీ సాయిరెడ్డి నేను తీసుకెళ్లి ఉత్తరాంధ్రకి ఇంచార్జిగా పెట్టాడు జగన్. ఆ ప్రాంతం నాశనం అయిన%ో%.. తన పార్టీ నాశనం అయిన కూడా సాయిరెడ్డి పై మమకారం పోలేదు జగన్ రెడ్డికి. సాయి రెడ్డి నిష్క్రమణ తర్వాత జ్ఞానోదయం అయ్యింది.చివరికి కాపు కులస్తుడైన కురసాల కన్నబాబుని ఇప్పుడు ఉత్తరాంధ్రకి ఇంచార్జిగా పెట్టారు. ఇది కేవలం ఉత్తరాంధ్రకి సంబంధించిన వ్యవహారమే కాదు పార్టీలో ఇప్పటికీ రెడ్ల హవాయే నడుస్తుందని మిగిలిన కులాల నాయకులు అంతర్గతంగా ఆవేదన వ్యక్తం చేస్తూ ఉంటారు. పేరుకి ఎస్సీలు, బీసీలు అని నినాదాలు చేసినప్పటికీ పెద్ద పోస్టులన్నిటిలోనూ రెడ్లే ఇప్పటికీ వైసీపీలో చక్రం తిప్పుతున్నారు. ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా జగన్ చుట్టూ రెడ్లే ఉండేవారు. ధనంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, వైయస్ అనిల్ రెడ్డి వీళ్లు జగన్ చుట్టూ దడి కట్టేవారు. బొత్స సత్యనారాయణ, ధర్మాన, కారుమూరి నాగేశ్వరరావు, దాడిశెట్టి రాజా, పేర్ని నాని, గుడివాడ నాని లాంటి వాళ్లకు సెకండ్ ప్రయారిటీ మాత్రమే దక్కేది. జగన్ ఆర్థిక వ్యవహారాలని పూర్తిగా రెడ్లు మాత్రమే హ్యాండిల్ చేసేవాళ్లు. చివరికి లిక్కర్ స్కామ్ లో కూడా రాజ్ కసిరెడ్డి కీలక పాత్ర పోషించాడు.వైసీపీలో రెడ్ల ఆధిపత్యం%ో% ప్రభావం ఎంతగా ఉంటుందంటే మొన్నటి ఎన్నికల్లో రాయలసీమలో 54 అసెంబ్లీ సీట్లు ఎక్కడ ఒక్క బలిజ కి కూడా సీట్ ఇవ్వకుండా ధైర్యంగా, మొండిగా బరిలోకి దిగాడు జగన్. అదేమని అడిగితే బలిజలు ఈసారి మనకు ఎలాగూ ఓటు వేయరు. కనుక వాళ్లకి టికెట్ ఇచ్చి వృధా అని నిర్మొమాటంగా చెప్పేసాడు జగన్. ఇక జగన్ హయాంలో పార్టీలో రెడ్లే ఎక్కువగా సంపాదించారు. వ్యాపారాలు కూడా భారీగానే చేశారు. విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, మిధున్ రెడ్డి, సుబ్బారెడ్డి ఐదేళ్లలో ఒక్కరోజు కూడా వృధా చేయకుండా కుమ్మి పడేశారు. సాయి రెడ్డి విశాఖలో వ్యాపారాలు విస్తరించాడు. సజ్జల%ో%. ఆయన కుమారుడు భార్గవ్ రెడ్డి తెలివిగా పైకి కనబడకుండా మైన్స్, ఎడ్యుకేషన్, స్కూల్స్, టాబ్స్ ఇలాంటి వాటిలో కోట్లు కొట్టేశారు. ఇక లిక్కర్ స్కామ్ మొత్తం మిథున్ రెడ్డి కనుసన్న లోనే జరిగింది. సుబ్బారెడ్డి ఆయన కుమారుడు కాకినాడ సీ పోర్టు, ఎస్సీ జడ్ లో వాటాలు కొట్టేశారు. మిగిలిన కులాల నాయకులకు అవినీతిలో కూడా ఎక్కడ జోక్యం చేసుకోకుండా అడ్డుకున్నారు.ఇప్పుడు అధికారం పోయాక దీనిపై బాగా చర్చ జరుగుతుంది. పార్టీలో రెడ్ల ఆధిపత్యం ఏమాత్రం తగ్గలేదు. మిగిలిన కులాల వాళ్లందర్నీ ప్రెస్ మీట్ లకి, ధర్నాలకి, ఆందోళనలకు మాత్రమే ఉపయోగిస్తున్నారు. ఇప్పటికీ జగన్ తో క్లోజ్ డోర్ మీటింగ్స్ లో మాట్లాడుకునేది రెడ్లే అని పార్టీలోనే బహిరంగంగా చెప్పుకుంటూ ఉంటారు.ఇలాంటి పరిస్థితుల్లో మిగిలిన కులాల వాళ్ళు పార్టీలో ఉండాలా వెళ్లిపోవాలా అని చర్చించే నాయకులు లేకపోలేదు. టిడిపిలోకి వెళ్తే అక్కడైనా కమ్మ ఆదిపత్యమే కదా%ో%. లోకి వెళ్దాం అంటే అది భవిష్యత్తు లేని పార్టీ%ో%. తిట్టుకుంటూనో తుమ్ముకుంటునో వైసీపీలోనే ఉండాలా? లేక నిత్యం నిరసన గళం వినిపిస్తూ ఉండాలా అనే మీ మాంసలో కొట్టుమిట్టాడుతున్నారు వైసీపీలో మిగిలిన కులాల నేతలు.

# రాజధానికి మరో .4285 కోట్లు

**విజయవాడ, ఏప్రిల్ 8, పెన్ పవర్:** ఏపీ రాజధాని అమరావతికి కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. రాజధాని నిర్మాణానికి రూ.4285 కోట్ల నిధులు విడుదల చేసింది. రాజధాని నిర్మాణ పనుల కోసం ప్రపంచ బ్యాంకు, ఏడీబీ నిధులు 25 శాతం విడుదల చేసింది. ఈ నిధులకు కేంద్రం వాటా రూ.750 కోట్లు కలిపి మొత్తం రూ.4285 కోట్లు ఇచ్చింది. అమరావతిలో పనులు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో 25 శాతం నిధులు అడ్వాన్స్‌గా ఇవ్వాలని సీఆర్డీఏ కేంద్రాన్ని కోరింది. ఈ నేపథ్యంలో కేంద్రం తాజాగా నిధులను విడుదల చేసింది.ప్రధాని మోదీ ఏపీ రాజధాని అమరావతిలో పర్యటనకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభానికి ప్రధాని మోదీ ఏప్రిల్ మూడో వారంలో ఏపీకి రానున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని పర్యటన కోసం అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తుంది. ఈ కార్యక్రమానికి లక్షల్లో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉండటంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాట్లు చేస్తుంది. వెలగపూడి సచివాలయం సమీపంలో 250 ఎకరాల్లో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు పనులు ప్రారంభించారు. సామాన్య ప్రజలతో పాటు వీవీఐపీలు, వీఐపీల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సభాస్థలికి చేరుకునేందుకు మొత్తం 8 మార్గాలను గుర్తించారు.రాజధాని అమరావతి నిర్మాణ పనులు ప్రారంభం అవుతున్నాయి. అమరావతి నగరాన్ని రోడ్డు, రైలు, వాయు మార్గాల ద్వారా నేరుగా అనుసంధానించేలా, అత్యధునిక పరిజ్ఞానంతో మౌలిక వసతులు కల్పించేలా చర్యలు చేపడుతున్నారు. అమరావతిలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రైల్వేస్టేషన్‌ను నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. నెక్కల్లు-పెదపరిమి సమీపంలో దేశంలోకెల్లా అతిపెద్ద రైల్వేస్టేషన్‌ను నిర్మించనున్నట్లు తెలుస్తోంది. ఇందులో కోసం ఏపీ ప్రభుత్వం రైల్వేశాఖకు సుమారు 1500 ఎకరాలు అప్పగించేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం.అమరావతి రైల్వేలైన్‌ను రెండు దశలుగా చేపట్టాలని కేంద్ర రైల్వేశాఖ ఇటీవల నిర్ణయించింది. మొత్తం 56.53 కి.మీ. రైల్వేలైన్‌లో ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం నుంచి 27 కి.మీ. లైన్‌ను మొదటి దశగా చేపట్టనున్నారు. ఈ రైల్వే లైన్ కోసం రెండు నెలల్లో టెండర్లను ఆహ్వానించనున్నారు. తొలి దశలోనే దాములూరు-వైకుంఠపురం మధ్య కృష్ణానదిపై 3.2 కి.మీ. మేర రైల్వే బ్రిడ్జి నిర్మాణం చేపడతారు. వచ్చే రెండు నెలల్లోగా భూసేకరణ పూర్తి చేయగలమని రైల్వే శాఖ ధీమా వ్యక్తం చేసింది. తొలిదశ పనుల కోసం సుమారు రూ.800 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు. తాడికొండ మండలంలో రైల్వే లైన్ కోసం భూములిచ్చేందుకు కొందరు రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండటంతో అక్కడ భూసేకరణ ఆలస్యం అవుతున్నట్లు తెలుస్తోంది.అమరావతి రైల్వేస్టేషన్‌ను ఎయిర్ పోర్టు తరహాలో నగర శివారులో ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. దేశంలోకెల్లా అతిపెద్ద మోడల్ రైల్వేస్టేషన్‌గా అత్యాధునిక సౌకర్యాలతో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా దీనిని నిర్మించాలని సీఎం చంద్రబాబు కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు.



# నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఆరోగ్య శ్రీ సేవలు బంద్

**విజయవాడ, ఏప్రిల్ 8, పెన్ పవర్:** ఏపీలో ఆరోగ్య శ్రీ సేవలు పూర్తిగా పడకేశాయి. ఆస్పత్రులకు చెల్లించాల్సిన బకాయిలు రూ.3500కోట్లకు చేరడంతో సేవల్ని నిలిపివేస్తున్నట్టు ఆరోగ్య శ్రీ ఆస్పత్రుల సంఘం ఆశా ప్రకటించింది. ఆరోగ్య శ్రీ బకాయిల విడుదల కోసం కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత 26సార్లు లేఖలు రాసినట్టు ఆస్పత్రుల సంఘం చెబుతోంది.ఏపీలో ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు ప్రభుత్వం భారీగా బకాయిలు చెల్లించాల్సి ఉండటంతో సేవల్ని నిలిపి వేస్తున్నట్టు ఆస్పత్రుల సంఘం ప్రకటించింది. ఈ మేరకు ఏపీ స్పెషాలిటీ ఆస్పత్రుల సంఘం - ఆశా గతనెలలోనే సమ్మె నోటీస్ ఇచ్చింది.కనీసం రూ.1500కోట్లు విడుదల చేస్తే కానీ సేవలు అందించలేమని తేల్చి చెప్పింది. వైసీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి ఉన్న బకాయిలతో పాటు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అందించిన సేవలకు రూ. 3500 కోట్ల బకాయిలు పేరుకున్నాయి. ఇప్పటి వరకు 26 సార్లు ప్రభుత్వానికి నిధుల విడుదల కోసం లేఖలు రాసినట్టు ఆస్పత్రుల సంఘం చెబుతోంది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్య శ్రీ స్థానంలో బీమా పథకాన్ని ప్రవేశపెడుతున్నట్టు ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వ పథకంలో భాగంగా అమలు చేస్తామని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో అందించే చికిత్సలకు ధరలు తక్కువగా ఉన్నాయని ఆస్పత్రులు అభ్యంతరం చెబుతున్నాయి. ఈ క్రమంలో ఈ ఏడాది జనవరి 6 నుంచి దశల వారీగా చికిత్సలు నిలిపివేస్తున్నారు.ప్రైవేట్ ఆస్పత్రల్లో ఆరోగ్య శ్రీ ఓపీలు, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్, క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ సేవల్ని నిలిపివేశారు. దాదాపు మూడు నెలలుగా ప్రైవేట్ ఆస్పత్రుల్లో అరకొరగా సేవలు అందిస్తున్నారు. ఆరోగ్య శ్రీ సేవల్ని ట్రస్టు ద్వారా కాకుండా బీమా కంపెనీల భాగస్వామ్యంలో అందించాలని ప్రభుత్వం భావిస్తోంది.బిల్లుల చెల్లింపులో జాప్యాన్ని నిరసిస్తూ సోమవారం నుంచి ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు కింద అన్ని రకాల చికి త్సలు నిలిపివేస్తామని ఆస్పత్రుల సంఘం ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు సీఈవో రవి, అడిషనల్ సీఈవో న్ ప్రసాద్‌బాబు, ఇతర అధికారులు.. ఆషా అధ్యక్షుడు డా. విజయ్ కుమార్, కార్యదర్శి అవినాశ్ ఇతర ప్రతినిధులతో చర్చలు జరుపుతూనే ఉన్నారు.బిల్లులను త్వరితగతిన చెల్లించేందుకు ప్రయత్నిస్తున్నట్టు ట్రస్టు ప్రతినిధులు ఆస్పత్రుల యాజమాన్యాలకు వివరించారు. తాము ప్రభుత్వానికి ఎన్నో మార్లు విజ్ఞప్తి చేసినా బిల్లుల చెల్లింపుల్లో పురోగతి లేకపోవడంతో విధిలేక సేవలను నిలిపి వేస్తున్నట్టు ఆషా కార్యదర్శి అవినాశ్ వివరించారు. తాము గత్యంతరం లేని పరిస్థితుల్లోనే ఈ నిర్ణయం తీసుకున్నామని ఆశా తెలిపింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తర్వాత విడుదల చేసిన బకాయిలు కంటే నెట్వర్క్ ఆస్పత్రులు అందిం చిన వైద్య సేవల విలువ ఎక్కువగా ఉందని తెలిపింది.

# ఆక్వా రైతులకు గట్టి ఎదురుదెబ్బ

**ఏలూరు, ఏప్రిల్ 8, పెన్ పవర్:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న కీలక నిర్ణయం వల్ల ఆంధ్రప్రదేశ్ ఆక్వా రైతులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అమెరికా దిగుమతులపై సుంకాలను 3% నుండి 26% వరకు పెంచడంతో, ఏపీ నుంచి ఎగుమతి అయ్యే వనామీ రొయ్యల ధర ఒక్కసారిగా పడిపోయింది. దీని ప్రభావంతో రూ. లక్ష విలువైన రొయ్యలు ఇప్పుడు లక్షా 26 వేలు ఖర్చవుతుండగా, రవాణా, ప్యాకింగ్ తో కలిపి మొత్తం ఖర్చు 50% పెరిగిపోయింది.ఇక ఎగుమతి దారులు ధరలు కేజీకి రూ. 30 నుంచి 50 వరకు తగ్గించడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గతంలో 100 కౌంట్ రొయ్య ధర రూ. 250 ఉండగా, ఇప్పుడు అది రూ. 210కి పడిపోయింది. ఈ నెల 9వ తేదీ నుంచి అమెరికా సుంకం అమల్లోకి రానుంది. ఏటా ఏపీ నుంచి 17.2 లక్షల టన్నుల వనామీ రొయ్యలు అమెరికాకు ఎగుమతి అవుతుండగా, ఒక్క పశ్చిమగోదావరి జిల్లాలోనే రోజుకు 2 వేల టన్నులు వెళ్తున్నాయి.రైతుల ఆందోళనల నేపథ్యంలో, సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు లేఖ రాశారు. రొయ్యలపై సుంకాల నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. మత్స్యరంగం ఏపీ జీడీపీలో 11% వాటాతో కీలకంగా ఉందని, ఈ సంక్షోభ సమయంలో రైతులకు అండగా ఉండాలని ఆయన లేఖలో వివరించారు. అధిక సుంకాల వల్ల విదేశీ ఆర్డర్లు రద్దవుతుండటంతో పాటు, గిడ్డంగుల్లో నిల్వ స్థలాలు కూడా లేవని ఆయన వెల్లడించారు.ఇక కేంద్రం ఆక్వా రైతులకు మేలు చేసే విధంగా చర్యలు తీసుకుంటుందని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ భరోసా ఇచ్చారు. అయితే, రైతులు ఇబ్బందుల్లో ఉన్నా కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వైసీపీ నేతలు విమర్శిస్తున్నారు. ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న వ్యాపారవర్గాలే ధరలు కుదించే సిండికేట్‌గా మారారని ఆరోపిస్తూ, రైతులకు అండగా పోరాడతామని స్పష్టం చేశారు.

**ప్రభుత్వమే దోచుకుంటుంది...**

ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వారంగం తీవ్ర సంక్షోభంలో ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎందుకు పట్టించుకోవడం లేదని మాజీ సీఎం జగన్ ప్రశ్నించారు. 100 కౌంట్ రొయ్యల ధర అకస్మాత్తుగా రూ.280 నుంచి దాదాపు రూ.200- రూ.210కి పడిపోయిందని చెప్పారు.చంద్రబాబు నాయుడు ఆక్వారంగం తీవ్ర సంక్షోభంలో ఉంటే నిద్రపోతున్నారా? అమెరికా టారిఫ్‌ల దెబ్బ ఒకటైతే, ఆపేరు చెప్పి మీ పార్టీకి చెందిన వ్యాపారులంతా సిండికేట్ అయి రైతులను దోచుకుతింటుంటే ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారు? రోజు రోజుకూ ధరలు పతనం అవుతున్నా ప్రభుత్వం ఎందుకు జోక్యం చేసుకోవడం లేదు?ప్రభుత్వ స్థాయిలో ఒక రివ్యూ చేసి, గట్టి చర్యలు ఎందుకు తీసుకోవడంలేదు? రైతులంతా గగ్గోలు పెడితే, మీడియా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలదీస్తే కేంద్రానికి ఒక లేఖ రాసి చేతులు దులుపుకోవడం ఎంతవరకు సమంజసం? ఇక ప్రభుత్వం ఉండీ ఏం లాభం? 100 కౌంట్ రొయ్యల ధర అకస్మాత్తుగా రూ.280 నుంచి దాదాపు రూ.200- 210కి పడిపోయింది. ఈ ధరలు ఇంకా తగ్గుతున్నా, క్రాప్ హాలిడే తప్ప వేరే మార్గం లేదని రైతులు కన్నీళ్లు పెడుతున్నా ఈ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు?కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలు ధాన్యం, పత్తి, పొగాకు, మిర్చి, కంది, పెసలు, మినుము, అరటి, టమోటా ఇలా ప్రతి పంటకూ గిట్టుబాటు ధర లేకుండా పోయింది. దళారులు రైతుల కష్టాన్ని దోచుకుతింటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. సమస్యలను ప్రస్తావిస్తే మీ ప్రభుత్వం ఎదురుదాడి చేసి తప్పించుకుంటోంది తప్ప ఎక్కడా బాధ్యత తీసుకోవడంలేదు. ఇప్పుడు ఆక్వా విషయంలోనూ అంతే.ఎగుమతుల్లోనూ, అలాగే విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించడంలోనూ రాష్ట్ర ఆక్వారంగం దేశంలోనే నంబర్ వన్. అలాంటి రంగాన్ని మరింతగా ఆదుకోవడానికి ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీని మా హయాంలో ఏర్పాటు చేశాం. ఆక్వా సీడ్, ఫీడ్ ధరలను నియంత్రించడంతోపాటు నాణ్యత పాటించేలా ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చాం. సిండికేట్‌గా మారి దోపిడీచేసే విధానాలకు చెక్ పెడుతూ రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా రొయ్యలకు ధరలు నిర్ణయించాం.కొవిడ్ సమయంలో దాదాపు ఐదేళ్ల క్రితం 100 కౌంట్‌కు, ఆ రోజుల్లో కనీస ధరగా రూ.210లు నిర్ణయించి రైతులకు బాసటగా నిలిచాం. మూడుసార్లు ఫీడ్ ధరలు తగ్గించాం. ఇప్పుడు ఫిష్ ఆయిల్, సోయాబీన్ సహా ముడిసరుకుల దిగుమతులపై సుంకం దాదాపు 15% నుంచి 5% తగ్గినా ఈ కూటమి ప్రభుత్వంలో ఫీడ్ ధరలు ఒక్కపైసా కూడా తగ్గలేదు. మేం ఏర్పాటు చేసిన నియంత్రణ బోర్డు అందుబాటులో ఉన్నాసరే రేట్లు తగ్గడంలేదు.గతంలో చంద్రబాబు హయాంలో ఆక్వాజోన్ పరిధిలో కేవలం 80-90వేల ఎకరాలు ఉంటే, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ జోన్ పరిధిలోకి 4.22 లక్షల ఎకరాలు తీసుకువచ్చాం. ఆక్వా రంగంలో మొత్తం 64వేల విద్యుత్ కనెక్షన్లు ఉంటే అందులో జోన్ పరిధిలో ఉన్న 54వేల కనెక్షన్లకు రూ.1.50కే యూనిట్ కరెంటు అందించాం. దీనికోసం రూ.3,640 కోట్లు సబ్సిడీ కింద ఖర్చుచేశాం. ఆక్వాజోన్స్‌లో ఉన్న ఆర్బీకేల్లో ఫిషరీస్ గ్రాడ్యుయేట్లను ఆక్వా అసిస్టెంట్లుగా నియమించి రైతుకు చేదోడుగా నిలిచి, ఎప్పుడు సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కారం చూపించాం. ఇప్పుడు ఆర్బీకే వ్యవస్థను నాశనం చేసి, అత్యధికంగా ఆర్జిస్తున్న రంగాన్ని దెబ్బతీస్తున్నారు.చంద్రబాబు.. ఇప్పటికైనా కళ్లు తెరవండి. వెంటనే రొయ్యలకు ధరలు ప్రకటించి, ధరల పతనాన్ని అడ్డుకోండి. అమెరికా టారిఫ్‌ల పేరుతో రైతుల్ని దోచుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోండి. ఈ టారిఫ్‌లు అన్నవి కేవలం మన దేశానికి మాత్రమే పరిమితమైనవి కావు, ఇక ముందుకూడా ఇవి కొనసాగుతాయి. ఊరికే ఒక లేఖ రాసి చేతులు దులుపుకోవడం కాదు" అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

# ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణోత్సవం పండుగ

**కడప ఏప్రిల్ 8, పెన్ పవర్:** ఒంటిమిట్ట కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 11న జరగనున్న సీతారాముల కల్యాణోత్సవం పండుగ వాతావరణంలో భక్తులందరూ వీక్షించేలా ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఒంటిమిట్టలో జరిగిన సమీక్షాలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర విభజన అయ్యాక దేవాదాయ శాఖ నుంచి ఒంటిమిట్ట ఏకశిలానగరాన్ని 2015లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో టీటీడీలో విలీనం చేశారని, అప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో టీటీడీ ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని గుర్తు చేశారు.2019లో కూటమి ప్రభుత్వం వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు సూచనలతో సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. ఆగమ శాస్త్రం ప్రకారం ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా ఆలయాల్లో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణం వైభవంగా జరిపించాలని, అన్నమయ్య నివసించిన ప్రాంతం కనుక ఇక్కడే టీటీడీ ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించాలని సీఎం భావించారని గుర్తు చేశారు.ఒంటిమిట్ట కోదండరామ స్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని నిర్ణయించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పండుగకు ముత్యాల తలంబ్రాలు సమర్పించడానికి సీఎం చంద్రబాబు వస్తున్నారని వెల్లడించారు.ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు విశేషంగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అందుకు తగ్గట్టుగా టీటీడీ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను కోరారు. సీఎం వచ్చి వెళ్లేంత వరకు పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కోరారు. హైవే సెక్టార్ లలో తిరుపతి, నెల్లూరు, అన్నమయ్య జిల్లాల నుండి అంబులెన్స్ లను అదనంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సీసీ కెమెరాలు , డ్రోన్ కెమెరాలు పెంచాలని, వేసవి నేపథ్యంలో ఫైర్ సర్వీస్ మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భక్తులు వెలుపలికి సులువుగా వచ్చేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని, పార్కింగ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఒంటిమిట్ట ఆలయాన్ని ఒక గొప్ప పుణ్య క్షేత్రంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు.కడప జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ, అందరూ కలిసికట్టుగా సమిష్టిగా పనిచేసి సీతారాముల కల్యాణోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. కల్యాణ వేదిక ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో జరిగిన సమీక్షలో కల్యాణ వేదిక వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని భక్తులకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని మంత్రులు సూచించారు. గ్యాలరీల్లో భక్తులకు కల్పించాల్సిన వసతులు ఇతర ఏర్పాట్లపై జిల్లా అధికారులతో చర్చించారు. కడప జిల్లా ఎస్పీతో సమన్వయం చేసుకుని పోలీసులు, టీటీడీ విజిలెన్స్ సిబ్బంది పటిష్ట బందోబస్తు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా, వాహనాల పార్కింగ్, భక్తుల అవసరాలకు తగినన్ని ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కల్యాణ వేదిక వద్ద బారికేడ్లు, అన్న ప్రసాదం కౌంటర్లు, లైటింగ్, వైద్యశిబిరాలు, మరుగుదొడ్లు, అదనపు పారిశుద్ధ్య సిబ్బంది తదితర అంశాలపై చర్చించారు. సమీక్షకు ముందు కల్యాణోత్సవానికి జరుగుతున్న ఏర్పాట్లపై మంత్రులకు జిల్లా కలెక్టర్, టీటీడీ జేఈవో, జిల్లా ఎస్పీ, టీటీడీ సీవీఎస్వోలు నివేదించారు.

## రహానె రాణించినా కోల్‌కతా గెలవలేదు..

# లఖ్‌నవూదే విజయం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025లో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్ తో జరిగిన మ్యాచ్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ నాలుగు పరుగుల తేడాతో విజయం సాధించింది. లఖ్‌నవూ నిర్దేశించిన 239 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన కోల్‌కతా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 234 పరుగులు చేసి, విజయానికి నాలుగు అడుగుల దూరంలో ఆగిపోయింది. కోల్‌కతా ఓపెనర్లు డికాక్ 15(9), సునీల్ నరైన్ 30 (13) ధాటిగా ఆరంభించినా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపో యారు. ఆ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ రహానె 61 (35 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సులు), వెంకటేశ్ అయ్యర్ 45 (29 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) అద్భుతంగా ఆడారు. ఫోర్లు, సిక్సులు కొడుతూ, వికెట్ల మధ్య పరుగులు తీస్తూ మ్యాచ్‌ను నెమ్మదిగా కోల్‌కతా వైపు తిప్పారు.ఒకానొక దశలో కోల్‌కతా విజయావకాశాలు మెరుగ్గా కనిపించాయి. అయితే, శార్దూల్ ఠాకూర్ వేసిన 13 ఓవర్ మొత్తం మ్యాచ్ స్వరూపాన్ని మార్చేసింది. మొదటి ఐదు బంతులు ఐదు వైడ్‌లు వేసి చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్న శార్దూల్ చివరి బంతికి రహానె వికెట్ తీయడంతో మ్యాచ్ మలుపు తిరిగింది. అప్పటి నుంచి నెమ్మదిగా కోల్‌కతా చేతుల్లో నుంచి లఖ్‌నవూ మ్యాచ్‌ను లాగేసుకుంది. రమణదీప్ సింగ్ (1), రఘువంశీ (5), రస్సెల్ (7) తక్కువ పరుగులకే పెవిలియన్‌కు చేరారు. రింకూ సింగ్ 38 (15 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సులు), హర్షిత్ రాణా 10 (9 బంతుల్లో 2 ఫోర్లు) చివరిలో మెరుపులు మెరిపించిన ఫలితం లేకుండా పోయింది. లఖ్‌నవూ బౌలర్లలో ఆకాశ్‌దీప్, శార్దూల్ ఠాకూర్ చెరో రెండు వికెట్లు తీయగా, అవేశ్‌ఖాన్, దిగ్వేష్ సింగ్, రవి బిష్ణోయ్ తలో వికెట్ తీశారు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూ భారీ స్కోరు సాధించింది. నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 238 పరుగులు చేసింది. సూపర్ ఫామ్‌లో ఉన్న మిచెల్ మార్ష్ (81బీ 48 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్సులు) ఈ సీజన్‌లో నాలుగో అర్ధ శతకం నమోదు చేశాడు. వన్‌డౌన్ బ్యాటర్ నికోలస్ పూరన్ (87లిబీ 36 బంతుల్లో 7 ఫోర్లు, 8 సిక్సులు) ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ఐదెన్ మార్‌క్రమ్ (47బీ 28 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సులు) దూకుడుగా ఆడి త్రుటిలో హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నాడు. కోల్‌కతా బౌలర్లలో హర్షిత్ రాణా 2, ఆండ్రీ రస్సెల్ ఒక వికెట్ పడగొట్టారు.వైభవ్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో మూడే పరుగులు రాగా.. ఆ తర్వాత మార్‌క్రమ్, మార్ష్ దూకుడు మొదలెట్టారు. స్పెన్సర్ జాన్సన్‌ను లక్ష్యంగా చేసుకుని బౌండరీలు బాదారు. జాన్సన్ వేసిన మొదటి రెండు ఓవర్లలో 30 పరుగులు రాబట్టారు. హర్షిత్ రాణా బౌలింగ్‌లో లఖ్‌నవూ ఓపెనర్లు చెరో సిక్స్ బాదారు. నరైన్ బౌలింగ్‌లో మార్ష్ వరుసగా సిక్స్, ఫోర్ కొట్టాడు. ఈ క్రమంలో 10 ఓవర్లకు స్కోరు 95/0గా నమోదైంది. హాఫ్ సెంచరీకి చేరువైన మార్‌క్రమ్‌ను హర్షిత్ రాణా ఔట్ చేసి కోల్‌కతాకు ఉపశమనాన్ని అందించాడు. అదే ఓవర్‌లో ఫోర్ బాది మార్ష్ అర్ధ శతకం అందుకున్నాడు. తర్వాత వచ్చిన పూరన్ సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. మార్ష్ కూడా దంచికొట్టడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. ఈ జోడీ 11-15 ఓవర్ల మధ్య ఏకంగా 64 పరుగులు రాబట్టింది. దూకుడుగా ఆడుతున్న మార్ష్‌ను రస్సెల్ వెనక్కి పంపాడు. తర్వాత హర్షిత్ బౌలింగ్‌లో పూరన్ వరుసగా రెండు సిక్సర్లు కొట్టి 21 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. రస్సెల్ వేసిన 18 ఓవర్‌లో పూరన్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఈ ఓవర్‌లో అతను వరుసగా 4, 0, 4, 6, 4, 6 బాదేశాడు. చివరి రెండు ఓవర్లలో 21 పరుగులు వచ్చాయి.

# బ్యాటర్ల ఊచకోత... లక్నో భారీ స్కోర్

**ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఎల్ఎస్‌జీ, కేకేఆర్ మ్యాచ్**

**లక్నో నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 238 పరుగుల భారీ స్కోర్**

**విధ్వంసం సృష్టించిన మార్ష్ (81), పూరన్ (87 నాటౌట్)**



**హైదరాబాద్ పెన్ పవర్:** కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరుగుతున్న ఐపీఎల్ 21వ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ) బ్యాటర్లు కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) బౌలర్లను ఊచకోత కోశారు. దీంతో లక్నో నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 238 పరుగుల భారీ స్కోర్ నమోదు చేసింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ ప్రారంభించిన లక్నోకు ఓపెనర్లు మార్క్‌క్రమ్, మిచెల్ మార్ష్ ఏకంగా 99 పరుగుల భాగస్వామ్యం అందించడం విశేషం. వేగంగా ఆడే క్రమంలో మార్క్‌క్రమ్ 28 బంతుల్లో 47 పరుగుల చేసి, తృటిలో హాఫ్ సెంచరీ చేజార్చుకున్నాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన నికోలస్ పూరన్... మార్ష్ విధ్వంసం సృష్టించారు. వరుస బౌండరీలతో కేకేఆర్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. మార్ష్ 48 బంతుల్లోనే 81 రన్స్ చేసి ఔటయ్యాడు. అతని తుపాన్ ఇన్నింగ్స్ లో 5 సిక్సర్లు, 6 ఫోర్లు ఉన్నాయి. ఈ ద్వయం 5 ఓవర్లలోనే రెండో వికెట్‌కు 71 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడం గమనార్హం. చివర్లో పూరన్ ఊచకోత మరో స్థాయికి చేరింది. అతడు అజేయంగా 36 బంతుల్లో 8 సిక్సులు, 7 ఫోర్లతో 87 పరుగులు చేశాడు. కోల్‌కతా బౌలర్లలో హర్షిత్ రాణా 2 వికెట్లు తీస్తే... ఆండ్రీ రస్సెల్ ఒక వికెట్ పడగొట్టాడు. ఈ మ్యాచ్ లో కేకేఆర్ జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది.

# పంజాబ్ కింగ్స్ ఘన విజయం.. చెన్నైకు వరుసగా నాలుగో ఓటమి!



ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్ జోరు కొనసాగుతుంది. చండీఘర్ వేదికగా మంగళవారం (ఏప్రిల్ 8) చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో 18 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ టోర్నీలో నాలుగు మ్యాచ్ ల్లో పంజాబ్ కు ఇది మూడో గెలుపు కాగా.. ఐదు మ్యాచ్ ల్లో చెన్నైకి ఇది నాలుగో ఓటమి. భారీ ఛేజింగ్ లో కాన్వే (49 బంతుల్లో 69: 6 ఫోర్లు, 2 సిక్సర్లు), దూబే (42) పోరాడినప్పటికీ.. లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 219 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో చెన్నై సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 201 పరుగులు మాత్రమే చేయగలిగింది.

220 పరుగుల లక్ష్య ఛేదనలో చెన్నై సూపర్ కింగ్స్ ఇన్నింగ్స్ ను ధాటిగా ప్రారంభించింది. ఓపెనర్లు రచీన్ రవీంద్ర (36), డెవాన్ కాన్వే తొలి వికెట్ కు 39 బంతుల్లో 61 పరుగులు జోడించి శుభారంభం అందించారు. పవర్ ప్లే తర్వాత 36 పరుగులు చేసిన రచీన్ రవీంద్ర మ్యాక్స్ వెల్ బౌలింగ్ లో స్టంపౌటయ్యాడు. ఈ టోర్నీలో పేలవ ఫామ్ లో ఉన్న గైక్వాడ్ ఒక పరుగే చేసి పెవిలియన్ కు చేరాడు. దీంతో చెన్నై స్వల్ప వ్యవధిలో 2 వికెట్లు కోల్పోవడంతో కష్టాల్లో పడింది. ఈ దశలో చెన్నై సూపర్ కింగ్స్ ను కాన్వే,

శివమ్ దూబే ఆదుకున్నారు. మూడో వికెట్ కు 89 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి పరిస్థితిని చక్కదిద్దారు. అయితే కొట్టాల్సిన రన్ రేట్ ఎక్కువగా ఉండడంతో వేగంగా ఆడడంలో ఈ జోడీ విఫలమైంది. దీంతో దూబే భారీ షాట్ కు ప్రయత్నించి బౌల్డయ్యాడు. మరో ఎండ్ లో కాన్వే 37 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నా వేగంగా ఆడలేకపోయాడు. దీంతో చెన్నై లక్ష్యానికి చాలా దూరంలో ఆగిపోయింది. ఇక ఎప్పటిలాగే ధోనీ (12 బంతుల్లో 2 సిక్సర్లతో 27) చివర్లో మెరుపు ఇన్నింగ్స్ ఆడినా ఫలితం లేకుండా పోయింది. పంజాబ్ బౌలర్లలో లాకీ ఫెర్గుసన్ రెండు వికెట్లు తీసుకున్నాడు. యష్ ఠాకూర్, మ్యాక్స్ వెల్ కు తలో వికెట్ లభించింది. అంతక ముందు మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ ప్రియాంష్ ఆర్య(42 బంతుల్లో 103:7 ఫోర్లు, 9 సిక్సర్లు) సెంచరీతో దుమ్మురేపడంతో పాటు శశాంక్ సింగ్(36 బంతుల్లో 52: 2 ఫోర్లు, 3 సిక్సర్లు) మెరుపు హాఫ్ సెంచరీ తోడవడంతో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 219 పరుగులు చేసింది. ఓపెనర్ ప్రియాంష్ ఆర్య టాప్ స్కోరర్ గా నిలిచాడు. చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లలో ఖలీద్ అహ్మద్, రవి చంద్రన్ అశ్విన్ తలో రెండు వికెట్లు తీసుకున్నారు. ముకేశ్ చౌదరి, నూర్ అహ్మద్ తలో వికెట్ పడగొట్టారు.

## చిత్రాలలో సమంత జీవితం: 'వెనక్కి వెళ్లలేను, రిస్క్ తీసుకోవాలి'



# 'ఉప్పెన' బ్యూటీకి టాలీవుడ్ సెకెండ్ ఛాన్స్!



నేచురల్ స్టార్ నాని ప్యారడైజ్ ఆన్ సెట్స్ కి వెళ్లకుండా గ్లింప్స్ తో ఏ రేంజ్ లో షేక్ చేస్తోందో తెలిసిందే. నాని మాస్ లుక్....గ్లింప్స్ తో అంచనాలు తారా స్థాయికి చేరిపోయాయి. శ్రీకాంత్ ఓదెల నాని ని ఎలా చూపిం చబోతున్నాడు? అన్న ఆసక్తి అంతకంతకు పెరిగిపోతుంది. అయితే ఇందులో హీరోయిన్ ఎవరు? అన్నది ఇంతవరకూ క్లారిటీ లేదు. ఫోకస్ అంతా నాని రోల్ వైపు ఉండటంతో ఇప్పటి వరకూ ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకోలేదు. చిత్రీకరణ మొదలవుతోన్న నేపథ్యంలో హీరోయిన్ పై ఆసక్తి మొదలైంది. ఈ నేపథ్యంలో నానికి జోడీగా చాక్లెట్ బ్యూటీ కృతిశెట్టిని ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. శ్రీకాంత్ రాసిన పాత్రకు కృతిశెట్టి పర్ఫెక్ట్ గా సెట్ అవుతుందట. దీంతో ఆమె ఎంట్రీ దాదాపు ఖాయమైనట్లే తెలుస్తోంది. కృతిశెట్టికిది గొప్ప అవకాశమనే చెప్పాలి.%-% ఉప్పెన%-% తర్వాత అమ్మడు కొన్ని సినిమాలు చేసినా కలిసి రాలేదు.

దీంతో కోలీవుడ్ కి వెళ్లిపోయింది. అక్కడా పరిస్థితి నత్త నడకనే సాగుతోంది. టాలీవుడ్ లో ప్రయత్నాలు చేస్తున్నా రావడం లేదు. సరిగ్గా ఇలాంటి టైమ్ లో ప్యారడైజ్ లో శ్రీకాంత్ ఛాన్స్ ఇవ్వడం ఇంట్రెస్టింగ్ గా మారింది. కృతి శెట్టి మంచి పెర్ఫార్మర్ అని తొలి సినిమా 'ఉప్పెన'తోనే ప్రూవ్ చేసింది. కానీ కాలం కలిసి రాకపోవడంతో స్టార్ లీగ్ లో చేరలేకపోయింది. కానీ ఇప్పుడా సెకెండ్ ఛాన్స్ మళ్లీ వచ్చింది. భారీ హైప్ ఉన్న చిత్రంలో ఛాన్స్ అందుకున్న నేపథ్యంలో కృతి పేరు టాలీవుడ్ లో మళ్లీ మారు మ్రోగుతోంది. ఈ సినిమా లైన్ లో ఉండగా కొత్త అవకాశాలు వచ్చే అవకాశం లేకపోలేదు. ప్రస్తుతం కోలీవుడ్ లో మూడు సినిమాలు చేస్తోంది. మూడు ఆన్ సెట్స్ లో ఉన్నాయి. ఇంతలోనే టాలీవుడ్ ఛాన్స్ తలుపు తట్టింది.



స్టైలిష్ గ్రీన్ డ్రెస్‌లో సంయుక్తా మీనన్ ఆకట్టుకుంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com